PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 45 సంచిక : 5 | విజయవాడ, మంగళవారం 5 ఆగస్టు 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Tuesday 5 August 2025 | Rs

ఆహారం కోసం వెళ్తే కంట్లో కాల్చారు!

- గాజాలో ఇజ్రాయిల్ దళాల ఘాతుకాలు
- తాజా దాడుల్లో 57మంది మృతి

7

పడగొట్టి.. సిరీస్ సమం చేసి..

- ఐదో టెస్టులో భారత్ అద్భుత విజయం
- ఐదు వికెట్లతో చెలరేగిన మహ్మద్ సిరాజ్
- 'టెండూల్కర్-అండర్సన్' ట్రోఫీ 2-2తో సమం

35 పరుగులు, 4 వికెట్లు.. ది ఓవల్ టెస్టు ఆఖరు ఆద్యంతం ఉత్కంఠ రేపింది. ఇంగ్లాండ్ బౌండరీలతో తొలి పంచ్ సంధించినా.. భారత్ గొప్పగా పుంజుకుంది. అభిమానులతో కిక్కిరిసిన ది ఓవల్‌లో ఆఖరు రోజు ఆటలో 53 బంతుల్లో ఇంగ్లాండ్ 28 పరుగులే చేయగా.. భారత్ చివరి నాలుగు వికెట్లు పడగొట్టింది. 374 పరుగుల ఛేదనలో ఇంగ్లాండ్ 367 పరుగులకు కుప్పకూలింది. 6 పరుగుల తేడాతో భారత్ ఐదో టెస్టులో అద్భుత విజయం అందుకుంది. టెండూల్కర్-అండర్సన్ ట్రోఫీని 2-2తో సమం చేసింది. హైదరాబాద్ మియాభాయ్ మహ్మద్ సిరాజ్ (5/104) ఐదు వికెట్ల ప్రదర్శనతో విరుచుకుపడ్డాడు. ఇంగ్లాండ్ ఆఖరు నాలుగు వికెట్లలో మూడు పడగొట్టిన సిరాజ్ టీమ్ ఇండియాను గెలుపు పథాన నడిపించాడు.

విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ వీడ్కోలు పలికారు. టెస్టు జట్టుకు కొత్త సారథిగా యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్. ఇంగ్లాండ్ పరిస్థితుల్లో అనుభవం కలిగిన ఆటగాళ్లు కొందరే. బెన్ స్టోక్స్ సారథ్యంలోని ఇంగ్లాండ్ బజ్‌బాల్ ధాటికి ఎదురొడ్డి నిలువటం భారత్‌కు కఠిన సవాల్ అనుకున్నారు. కానీ యువసేన అదరగొట్టింది. ఇంగ్లాండ్ గడ్డపై కఠిన సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంది. ఆతిథ్య జట్టు కంటే మెరుగైన ప్రదర్శనే చేసింది. కెప్టెన్‌గా తొలి సిరీస్‌ను డ్రా చేసుకున్న శుభ్‌మన్ గిల్.. భారత టెస్టు క్రికెట్‌ను సరికొత్త శిఖరాలకు చేర్చగల నమ్మకాన్ని కల్పించాడు.

లండన్ : ఐదో టెస్టులో విజయం ఇరు జట్లను ఊరించగా భారత బౌలర్లు అద్భుతం చేశారు. 374 పరుగుల రికార్డు ఛేదనలో ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 85.1 ఓవర్లలో 367 పరుగులే చేసింది. ఆఖరు రోజు ఆటలో ఇంగ్లాండ్‌కు మరో 35 పరుగులు అవసరం కాగా.. ఆ జట్టు 28 పరుగులు చేసింది. భారత పేసర్లు మహ్మద్ సిరాజ్ (5/104), ప్రసిద్ కృష్ణ (4/126) పదునైన పేస్‌తో ఇంగ్లాండ్ టెయిలెండర్ల కథ ముగించారు. మహ్మద్ సిరాజ్ ఐదు వికెట్ల ప్రదర్శనతో భారత్ ఐదో టెస్టులో 6 పరుగుల తేడాతో గెలుపొందింది. ఐదు మ్యాచుల టెస్టు సిరీస్‌ను 2-2తో సమం చేసింది. ఐదో టెస్టులో ఓవరాల్‌గా 9 వికెట్లు ఖాతాలో వేసుకున్న సిరాజ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. సిరీస్‌లో పరుగుల వరద పారించిన శుభ్‌మన్ గిల్, హ్యారీ బ్రూక్‌లు సంయుక్తంగా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచారు. భారత్, ఇంగ్లాండ్ కెప్టెన్లు శుభ్‌మన్ గిల్, బెన్ స్టోక్స్ సిరీస్ విజేతగా నిలిచే కెప్టెన్‌కు అందించే దిగ్గజ క్రికెటర్ 'పటౌడీ' మెడల్ పంచుకున్నారు. వివరాలు 8లో

కుటుంబం యూనిట్‌గా పథకాలు

అన్ని శాఖల్లో ముందస్తు ప్రణాళికలు

ఈ ఏడాది రూ.3,47,871 తలసరి ఆదాయం లక్ష్యం

జిఎస్‌డిపిపై ముఖ్యమంత్రి సమీక్ష

అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

అన్ని రంగాల్లో అభివృద్ధి సాధనే లక్ష్యంగా కుటుంబాన్ని ఒక యూనిట్‌గా చేసుకుని పథకాలను రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆర్థిక, ప్రణాళిక, ఇతర కీలక శాఖల అధికారులతో ఆయన అభివృద్ధి, జిఎస్‌డిపి వంటి అంశాలపై సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ప్రణాళికలు సిద్ధంచేసే సమయంలో నాణ్యమైన ప్రజల జీవన ప్రమాణాల సాధనను లక్ష్యంగా తీసుకోవాలన్నారు కేంద్రంలో నీతి అయోగ్ తరహాలోనే రాష్ట్రంలోనూ ప్రణాళిక శాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. రాష్ట్రంలో తలసరి ఆదాయం పెంచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని, ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 3,47,871 రూపాయల తలసరి సాధించేలా చూడాలని నిర్దేశించారు. అలాగే 2029 నాటికి 5.42 లక్షల రూపాయల తలసరి సాధించాలని సూచించారు. ప్రభుత్వ శాఖలన్నీ తమ పరిధిలోని రంగాల్లో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. అలాగే ప్రజలు, సమాజం, కుటుంబాలు, వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలను, పథకాలను అమలు చేయాలన్నారు.

సర్క్యులర్ ఎకానమీపై దృష్టి

పర్యావరణంపైనా అధికారులు దృష్టి సారించాలని చెప్పారు. ఒక పరిశ్రమలోని వ్యర్థాలను ఇంకో పరిశ్రమకు ముడిసరుకులా ఉపయోగపడేలా సర్క్యులర్ ఎకానమీని అమలు చేయాలని, సహజ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. వస్తువుల విలువ పెంపుపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. తద్వారా రాష్ట్ర జిఎస్‌డిపి కూడా పెరుగుతుందన్నారు. గనులు, వ్యవసాయం జివిఎకు కీలకమని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉద్యానవన పంటల ద్వారా 1,26,098 కోట్ల వరకు జివిఎ వచ్చిందని, ఆక్వా, అనుబంధ పరిశ్రమల ద్వారా 1.12 లక్షల కోట్ల జివిఎ నమోదైనట్లు ప్రణాళిక శాఖ అధికారులు వెల్లడించారు.

ప్రజారోగ్యం వివరాలు నమోదుకావాలి

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆరోగ్య వివరాలను నమోదు చేయాలని చెప్పారు. అలాగే అటవీ పచ్చదనం, ఎయిర్ క్వాలిటీ, తలసరి విద్యుత్ వినియోగం వంటి అన్ని అంశాలపైనా ఆయా శాఖల వివరాలు సేకరించి నమోదు చేయాలని స్పష్టం చేశారు. కేవలం ఆదాయం సముపార్జన, సంపద సృష్టికి మాత్రమే పరిమితం కాకుండా అభివృద్ధి, సంక్షేమంపైనా దృష్టి పెట్టాలన్నారు. వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని గణించేందుకు అన్ని రంగాల్లో ఇండికేటర్లు అమలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం 42 అంశాల్లో ఇండికేటర్లను అమలు చేస్తుండగా, ఇకపై అన్ని ప్రభుత్వ శాఖలు నిర్దిష్ట ప్రమాణాలతో ఇండికేటర్లను ఏర్పాటుచేసుకోవాలన్నారు. కీలక శాఖలలైన విద్యుత్, ఇరిగేషన్, రవాణా, పరిశ్రమల వంటి శాఖల్లో కూడా ఇది అమలు కావాలన్నారు. . ఈ సమీక్షలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఆర్థిక, ప్రణాళిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

సెప్టెంబరు1 నుంచి కొత్త బార్ పాలసీ

- గీత కులాలకు పది శాతం బార్లు
- సమీక్షలో చంద్రబాబు

2

శిబూ సోరెన్ ఇకలేరు

- రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు సంతాపం

న్యూఢిల్లీ, రాంచి : ఆదివాసీ నేత, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) వ్యవస్థాపకుల్లో ఒకరైన శిబూ సోరెన్ (81) సోమవారం కన్నుమూశారు. ఆయన కుమారుడు, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సోషల్ మీడియా పోస్టు ద్వారా ఈ విషయాన్ని ప్రకటించారు. కిడ్నీ సంబంధిత సమస్యతో శిబూ సోరెన్ నెల రోజులకు పైగా దేశ రాజధానిలోని సర్ గంగారాం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గత 38ఏళ్లుగా జార్ఖండ్ ముక్తి మోర్చా నేతగా కొనసాగుతున్న శిబూను పార్టీ ఫౌండింగ్ పాట్రన్‌గా గుర్తించారు. ఆయన మృతికి సంతాపసూచకంగా జార్ఖండ్ ప్రభుత్వం మూడు రోజులు సంతాపదినాలు ప్రకటించింది. మంగళవారం ప్రభుత్వ పాఠశాలలు మూతపడనున్నాయి. జెఎంఎం ప్రధాన కార్యాలయంలో పార్టీ పతాకాన్ని అవనతం చేశారు. ఆయన మరణ వార్త తెలియగానే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేరళ, తెలంగాణా సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, స్పీకర్ ఓం బిర్లా సహా పలువురు ప్రముఖులు, రాజకీయ పార్టీల నేతలు సంతాపం ప్రకటించారు. ప్రధాని, రాష్ట్రపతి, ప్రతిపక్ష నేతలు ఆస్పత్రికి వెళ్ళి భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులర్పించారు. ఆదివాసీల హక్కుల కోసం, సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన నేత అని కొనియాడారు. జార్ఖండ్ ప్రజల మనసులో ఆయన ఎప్పటికీ నిలిచిపోతారని పేర్కొన్నారు. శిబూ భౌతికకాయం ప్రత్యేక విమానంలో సోమవారం సాయంత్రానికి రాంచి చేరుకుంది. వెంట ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ దంపతులు వున్నారు. విమానాశ్రయం వెలుపల, రహదారుల పొడవునా వేలాదిమంది ప్రజలు, పార్టీ నేతలు, కార్యకర్తలు ఆయనకు నివాళులర్పించేందుకు వేచివున్నారు.

పరవాడ ఫార్మా సిటీలో ప్రమాదం

- ఘాటైన వాయువు లీకుతో ఆరుగురికి అస్వస్థత

7

చికిత్స పొందుతున్న కార్మికుడు

వరికుంటపాడు పోలీసు స్టేషన్‌ను ముట్టడించిన ప్రజలు

మైనింగ్‌ను వ్యతిరేకించాడని టిడిపి నేతపై పోలీసుల దౌర్జన్యం

- కుప్పకూలిపోవడంతో విజయవాడకు తరలింపు
- పై నుండి అందిన ఆదేశాల మేరకే...?
- స్టేషన్‌ను ముట్టడించిన గ్రామస్తులు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

'కార్యకర్తలకే పెద్దపీట' పాలకవర్గ పార్టీలు తరచు చెప్పే మాట ఇది! కానీ, నేతల వ్యాపార ప్రయోజనాలకు ఆ కార్యకర్తే అడ్డుగా నిలిస్తే ఏమవుతుందో చెప్పడానికి నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు నియోజకవర్గంలో జరిగిన తాజా సంఘటనే నిదర్శనం. ఈ మండలానికి చెందిన జంగంరెడ్డి పల్లి గ్రామ పరిధిలో ఒక కంపెనీకి మైనింగ్ తవ్వకాలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వైసిపి ప్రభుత్వంలో అనుమతి ఇచ్చినా, టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాతే మిగతా 7లో

అగాథంలోకి రూపాయి విలువ..

- డాలర్‌తో 52 పైసల క్షీణత



న్యూఢిల్లీ : అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువ రోజు రోజుకు అగాథంలోకి పడిపోతోంది. అమెరికాతో వాణిజ్య ఒప్పందం అనిశ్చితికి తోడు దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ పెరగడంతో రూపాయి విలువ మరింత ఒత్తిడికి గురి అవుతోంది. మరోవైపు స్టాక్ మార్కెట్ల వరుస పతనం.. ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలతో సోమవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 52 పైసలు క్షీణించి 87.70కు దిగజారింది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజీలో డాలర్‌తో రూపాయి విలువ 87.21 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 87.70 కనిష్టాన్ని తాకింది. ముడి చమురు బ్యారెల్ ధర 1.06 శాతం శాతం తగ్గి 68.48 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్ల నుంచి ఇటీవల నిరంతరం విదేశీ సంస్థాగత పెట్టుబడుల నిధుల ఉపసంహరణ, వాణిజ్య సుంకాలపై అనిశ్చితి పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బ తీసినట్లు విదేశీ మారక ద్రవ్య ట్రేడర్లు తెలిపారు.

స్తంభించిన పార్లమెంటు

- ఎస్‌ఐఆర్‌పై చర్చకు ప్రతిపక్షం పట్టు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బీహార్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్)పై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. దీంతో పార్లమెంటు స్తంభించింది. లోక్‌సభ ప్రారంభం కాగానే ఎస్‌ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష ఎంపిలు సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు. ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. వెంటనే సభను స్పీకరు ఓం బిర్లా మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేశారు. సభ వాయిదా అనంతరం పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ మాట్లాడుతూ, దేశంలో రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును ప్రభుత్వం ఖూనీ చేస్తోందని, స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికల ప్రక్రియను దెబ్బతీస్తోందని విమర్శించారు. బీహార్‌లో ఎస్‌ఐఆర్‌తో పెద్ద సంఖ్యలో ఓటర్లను తొలగించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్‌ఐఆర్‌పై పార్లమెంట్లో సమగ్రమైన, పారదర్శకమైన చర్చ జరపాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకరించాలని కోరారు. ఎస్ఐఆర్ అణగారిన వర్గాలను తీవ్రంగా ప్రభావితం చేసిందని, త్వరలో అస్సాం, పశ్చిమ బెంగాల్ వంటి ఇతర రాష్ట్రాలకూ విస్తరించే అవకాశం ఉందని అన్నారు. తిరిగి మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమైన సభలోనూ ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించాయి. దీంతో సభను మంగళవారానికి వాయిదా వేశారు. నిమిషాల్లోనే సభ వాయిదా పడింది. మధ్యాహ్నం 2గంటలకు సభ తిరిగి సమావేశమైనపుడు సభాధ్యక్ష స్థానంలో వున్న జగదాంబికా పాల్ మాట్లాడుతూ, రెండు కీలకమైన క్రీడా బిల్లులు సోమవారం సభలో చర్చకు వున్నాయని, వాటిపై చర్చించి, ఆమోదించకపోతే, క్రీడాకారులకు న్యాయం జరగదని అన్నారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, క్రీడా మంత్రి మన్‌సుఖ్ మాండవీయ కూడా ఇదే రీతిలో అభిప్రాయాలు వ్యక్తం చేశారు. గందరగోళం కొనసాగుతుండగానే ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి కస్టమ్స్ సుంకాలపై తీర్మానాన్ని ప్రతిపాదించారు. దాన్ని మూజువాణీ ఓటుతో ఆమోదించారు.

పార్లమెంట్ మకరద్వారం వద్ద ఆందోళన చేస్తున్న ప్రతిపక్ష పార్టీల ఎంపీలు

మాజీ సిఎం శిబూ సోరెన్‌కు పార్లమెంటు ఉభయ సభల ఘన నివాళి

అంతకుముందు సోమవారం కన్నుమూసిన జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, జెఎంఎం వ్యవస్థాపకులు శిబూ సోరెన్‌కు పార్లమెంటు ఉభయ సభలు ఘనంగా నివాళులర్పించాయి. సభ్యులంతా మౌనం పాటించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం రాజ్యసభ ఆయన గౌరవార్థం సభను మంగళవారానికి వాయిదా వేసింది. గిరిజన ప్రజల హక్కులు, అభివృద్ధి కోసం జరిగిన పోరాటంలో శిబూ సోరెన్‌ది ప్రముఖ స్వరమని రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ అన్నారు. దిషోం గురుగా, ప్రజల్లో గురూజీగా ముద్రను వేసుకున్న ప్రత్యేకమైన ఆదివాసీ నాయకుడని వ్యాఖ్యానించారు. లోక్‌సభ స్పీకరు ఓం బిర్లా మాట్లాడుతూ గిరిజన వర్గాల అభ్యున్నతికి, తన సొంత రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు.

బెంగాలీ విదేశీ భాషనా?

- ఢిల్లీ పోలీసుల లేఖపై పలు పార్టీల ఆగ్రహం
- హోం శాఖ క్షమాపణలు చెప్పాలని సిపిఎం డిమాండ్
- జాతీయ గీతాన్ని రచించిన భాషను అవమానించడమే : స్టాలిన్
- నిరసనలకు మమత పిలుపు

న్యూఢిల్లీ, చెన్నై, కొల్‌కతా : బెంగాలీ భాషను 'బంగ్లాదేశీ భాష'గా తప్పుగా పేర్కొంటూ ఢిల్లీ పోలీసులు లేఖను జారీ చేయడాన్ని పలు పార్టీలు తీవ్రంగా ఖండించాయి. ఆ లేఖ ఢిల్లీ పోలీసుల ఆందోళనకరమైన వైఖరిని ప్రతిబింబిస్తోందని సిపిఎం పొలిట్‌బ్యూరో సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. అక్రమ బంగ్లాదేశీ ఇమ్మిగ్రెంట్లుగా అనుమానిస్తూ బెంగాలీ మాట్లాడే వ్యక్తులు అనేకమందిని వారు అరెస్టు చేస్తున్నారని, ప్రత్యేకమైన శైలితో బెంగాలీ భాష ఒక్కటే వుందనే వాస్తవాన్ని పూర్తిగా విస్మరించారని దీన్ని బట్టి తెలుస్తోందని పొలిట్‌బ్యూరో తెలిపింది. 'భారతదేశంలోని జాతీయ భాషల్లో బెంగాలీ ఒకటి. దీన్ని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో గుర్తించారు. అటువంటి ఈ భాషను విదేశీ భాషగా ముద్ర వేస్తూ కేంద్ర హోం శాఖ పరిధిలో పనిచేసే ఢిల్లీ పోలీసులే రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తు న్నారు. బెంగాలీ భాష మాట్లాడే వ్యక్తుల పట్ల పదే పదే తన వ్యతిరేకతను చూపించే అమిత్ షా నేతృత్వంలోని హోం మంత్రిత్వ శాఖ వైఖరి ఏమిటనేది దీంతో తెలుస్తోంది. పొరుగునున్న దేశంతో భాషను పంచుకుంటున్నారనే కారణంతో బెంగాలీలను చొరబాటుదారులుగా చూపించేందుకు బిజెపి ప్రభుత్వం పాల్పడుతున్న నీచమైన ఎత్తుగడను ఈ మొత్తం ప్రహసనం వెల్లడిస్తోంది. వివిధ రాష్ట్రాల్లో, పోలీసులు బెంగాలీలను ముఖ్యంగా నిరుపేదలైన వలస కార్మికులను వేధిస్తున్నారు. వారిని అక్రమంగా నిర్బంధిస్తున్నారు. చాలామందిని వేధింపులకు గురి చేస్తూ, వారి పట్ల అసభ్యంగా వ్యవహరిస్తూ, కనీసం న్యాయబద్ధమైన ప్రక్రియను కూడా అనుసరించకుండానే వారిని తరలించేస్తున్నారు. బెంగాలీ మాట్లాడే పౌరులను వేధించడానికి కేంద్రప్రభుత్వం తక్షణమే స్వస్తి పలకాలని' సిపిఎం పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది. బెంగాలీని విదేశీ భాషగా గుర్తించినందుకు హోం మంత్రిత్వ శాఖ క్షమాపణలు చెప్పాలని, అందుకు బాధ్యులైన అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరింది.

బెంగాలీ భాషను అవమానించడమే ! : స్టాలిన్

కేంద్ర హోం శాఖ పరిధిలోని ఢిల్లీ పోలీసులు బెంగాలీని "బంగ్లాదేశీ భాష"గా అభివర్ణించడాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తీవ్రంగా ఖండించారు. ఇది మన జాతీయ గీతాన్ని రచించిన భాషని ప్రత్యక్షంగా అవమానించడమేనని పేర్కొన్నారు. ఈ ప్రకటన అనుకోకుండా లేదా అజాగ్రత్తతో చేసిన తప్పు కాదని తెలిపారు. వైవిధ్యతను నిరంతరం అణగదొక్కే పాలకుల చీకటి మనస్తత్వాన్ని బయటపెడుతోందని స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిరసనలు తెలపండి : మమతా బెనర్జీ

ఢిల్లీ పోలీసులు బెంగాలీని బంగ్లాదేశీ భాషగా పేర్కొనడం అవమానకరమైనది, కుట్రపూరితమైనది, జాతి వ్యతిరేకమైనది, రాజ్యాంగ విరుద్ధమైనది అని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విమర్శించారు. భారతదేశంలోని బెంగాలీ మాట్లాడే ప్రజలందరినీ అవమానించారని పేర్కొన్నారు. "బెంగాలీ, మా మాతృభాష, రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానందల భాష, మన జాతీయ గీతం, జాతీయ గీతం (బంకించంద్ర చటోపాధ్యాయ రాసినది) రచించబడిన భాష, కోట్లాది మంది భారతీయులు మాట్లాడే, రాసే భాష, భారత రాజ్యాంగం గుర్తించిన భాష, ఇప్పుడు బంగ్లాదేశీ భాషగా వర్ణించబడింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బెంగాలీ వ్యతిరేక ప్రభుత్వానికి ప్రజలంతా ఏకమై తీవ్ర స్థాయిలో నిరసనలు వ్యక్తం చేయాలని కోరారు.

పిజి వైద్యవిద్యలో రిజర్వేషన్ ఖరారు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పిజి వైద్య విద్య కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరం ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యుల రిజర్వేషన్ కోటాను రాష్ట్రప్రభుత్వం నిర్ధారించినట్లు వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. వైద్య, ఆరోగ్యశాఖ చేసిన ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. 2025-26లో జరిగే పిజి వైద్యవిద్య కోర్సుల ప్రవేశాల్లో 7 క్లినికల్ సబ్జెక్టుల్లో ప్రభుత్వ పిహెచ్‌సి వైద్యులకు 15శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించినట్లు చెప్పారు. తొమ్మిది నాన్ క్లినికల్ కోర్సుల్లో 30శాతం రిజర్వేషన్ కల్పించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా కింద లభించే పిజి కోర్సుల్లో ప్రభుత్వం నిర్ణయించిన రిజర్వేషన్ ప్రకారం ప్రభుత్వ వైద్యులకు ప్రవేశాలు లభిస్తాయి. 15శాతం రిజర్వేషన్ ప్రకారం 7 క్లినికల్ విభాగాల్లో 154 సీట్లు, 9 నాన్ క్లినికల్ విభాగాల్లో 30శాతం ప్రకారం 118 సీట్లు లభిస్తాయి. 2028-29 సంవత్సరంలో ప్రభుత్వాస్పత్రుల్లో క్లినికల్, నాన్ క్లినికల్ స్పెషలిస్టుల అవసరాలను మదింపు చేసి ప్రభుత్వం రిజర్వేషన్ కోటాపై నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.

ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం సిడిపిఒకు అప్పగించేందుకు తీసుకొచ్చిన సెల్ ఫోన్లను చూపుతున్న అంగన్‌వాడీలు

సిడిపిఒలకు సెల్‌ఫోన్ల అప్పగింత

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీల వినూత్న నిరసన

ప్రజాశక్తి- యంత్రాంగం

తమకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన సెల్‌ఫోన్లను ఐసిడిఎస్ కార్యాలయాల్లో సిడిపిఒలకు అంగన్‌వాడీలు మూకుమ్మడిగా అప్పగించి వినూత్న రీతిలో తమ నిరసన తెలిపారు. 5జి ఫోన్లు ఇవ్వాలని, సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అన్ని యాప్‌లను కలిపి ఒక యాప్‌గా మార్పు చేయాలని, ఎఫ్‌ఆర్‌ఎస్ ఇన్, అవుట్ విధానాన్ని రద్దు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లగా మార్పు చేయాలని, అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలు, కనీస వేతనం చేయాలని, ఫోన్ వర్క్ వద్దని, రికార్డ్ వర్క్ ముద్దని నినాదాలు చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యాన రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ తమకు రాష్ట్ర ప్రభుత్వం సెల్‌ఫోన్లు ఇచ్చి ఇప్పటికే ఐదేళ్లయిందన్నారు. ఇవి 2 జిబి రామ్ ఫోన్లు కావడంతో ఆన్‌లైన్ వర్క్‌కు సహకరించడంలేదని తెలిపారు. దీంతో, తాము మానసిక వేదనకు గురవుతున్నామని, అనారోగ్యం పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు ఫొటో క్యాప్చర్, ఒటిపి, ఎఫ్‌ఆర్‌ఎస్ ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన మిగతా 7లో

సెప్టెంబరు 1 నుంచి కొత్త బార్ పాలసీ

- గీత కులాలకు పది శాతం బార్లు
- సమీక్షలో చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మంత్రి వర్గ ఉపసంఘం నివేదిక ఆధారంగా సెప్టెంబరు ఒకటవ తేదీ నుండి కొత్త బార్‌పాలసీ తీసుకురానున్నట్లు సిఎం చంద్రబాబునాయుడు వెల్లడించారు. మద్యం పాలసీ అనగానే దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని, మద్యం పాలసీ అంటే ఆదాయం ఒకటే కాదని, ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. సచివాలయంలో అబ్కారీ శాఖపై సోమవారం సిఎం రివ్యూ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న బార్‌పాలసీ గడువు ముగియడంతో సెప్టెంబరు 1 నుంచి కొత్తపాలసీ రావాల్సి ఉందన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను అధికారులు సిఎంకు వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 840 బార్లు ఉన్నాయని, కొత్త పాలసీలో లాటరీ పద్ధతి ద్వారా బార్లకు



అనుమతులిస్తామన్నారు. 50వేల లోపు జనాభా ఉండే చోట ఏడాదికి లైసెన్స్ ఫీజు రూ.35లక్షలు, 5లక్షల లోపు జనాభా ఉంటే రూ.55లక్షలు, 5లక్షలపైన జనాభా ఉంటే రూ.75లక్షలు వంతున లైసెన్స్ ఫీజు పెట్టాలనే సూచనను మంత్రి వర్గ ఉపసంఘం నుంచి ప్రభుత్వానికి సూచన వచ్చిందని తెలిపారు.బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10శాతంబార్లు దక్కేలా చూడాలని సిఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10శాతం ఇచ్చామో అదే విధంగా బార్లలో కూడా వారికి బార్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రతి బార్‌కు 4 అప్లికేషన్స్ రావాలనే నిబంధనను పెట్టనున్నార కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజు, లైసెన్స్‌ఫీజు ద్వారా రూ.700కోట్లు ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు.. పొరుగు రాష్ట్రాల సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలను అధికారులు సిఎంకు వివరించారు. రాష్ట్రంలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని అధికారులు తెలిపారు. ప్రస్తుతం 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడి లిక్కర్ ఫ్రీ జిల్లాలు గా ప్రకటించామని, ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్ (ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని తెలిపారు. సెప్టెంబరు నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడి లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సిఎంకు వివరించారు. ఈ సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్రతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే అవసరమైతే కార్యాచరణ

- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్య వేదిక

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను సకాలంలో ప్రభుత్వం పరిష్కరించకుంటే అవసరాన్ని బట్టి కార్యాచరణ ప్రకటించాల్సి ఉంటుందని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్య వేదిక ప్రకటించింది. విజయవాడ సూర్యారావుపేటలోని ఎపిటిఎఫ్ కార్యాలయంలో ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ సమావేశం సోమవారం జరిగింది. సమావేశం వివరాలను ఐక్య వేదిక ఛైర్మన్ ఎమ్‌డి జానిపాషా, సెక్రటరీ జనరల్ విప్పర్తి, నిఖిల్‌కృష్ణ, కన్వీనరు షేక్ అబ్దుల్ రజాక్ మీడియాకు వివరించారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలన్నారు. ఆరేళ్ల నుంచి ఒకే కేడర్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు స్పెషల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని పేర్కొన్నారు. సర్వీస్ రెగ్యులరైజేషన్‌ను డేట్ ఆఫ్ జాయినింగ్ నుంచి తీసుకోవడంతో పాటు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలన్నారు. రికార్డు అసిస్టెంట్ కేడర్‌ను జూనియర్ అసిస్టెంట్ కేడర్‌కు అప్‌గ్రేడ్ చేయాలని, రెండేళ్ల కాలపరిమితి ముగిసిన వెంటనే చేయాల్సిన ప్రొబేషన్ డిక్లరేషన్ ఆలస్యంగా చేయడంతో చెల్లించాల్సిన ఎరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. సచివాలయ ఉద్యోగులను అవకాశం ఉన్నంత వరకు అర్హత ప్రకారం ఇతర ప్రభుత్వ శాఖల్లో విలీనం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పలువురు యూనియన్ నేతలు పాల్గొన్నారు.

ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఎ కొనసాగింపు

- సచివాలయం, హెచ్‌ఒడిల్లో వారికి మాత్రమే

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పిస్తున్న ఇంటి అద్దె అలవెన్సును మరో ఏడాది పొడిగిస్తూ ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే ఏడాది జూన్ వరకు ఈ పొడిగింపు ఉంటుంది. రాష్ట్ర విభజన సమయంలో ఇక్కడకు వచ్చిన రాష్ట్ర స్థాయి కార్యాలయాల ఉద్యోగులు, సచివాలయం ఉద్యోగులకు ప్రత్యేక హెచ్‌ఆర్‌ఎను ప్రకటించిన సంగతి తెలిసిందే. 11వ వేతన సవరణలో అంగీకరించిన విధంగా 24 శాతం లేదా రూ.25 వేలు గరిష్ట అద్దె సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పాత కేసుల్లో అరెస్టులకు ఆరాటం ఎందుకు?

- పోలీసులను నిలదీసిన హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

రెండు, మూడేళ్ల నాటి కేసులపై ఇప్పుడు ఫిర్యాదు చేస్తే హడావుడిగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవసరం ఏముందని పోలీసులను హైకోర్టు ప్రశ్నించింది. వైసిపి నేత తురకా కిషోర్‌పై ఇప్పుడు ఫిర్యాదులు అందుకొని అత్యవసరంగా అరెస్టు చేయాల్సిన అవసరం ఎందుకొచ్చిందని నిలదీసింది. పోలీసులు చట్ట నిబంధనలను అనుసరించకపోయినప్పటికీ మెజిస్ట్రేట్ రిమాండ్ విధించడాన్ని తప్పుపట్టింది. మెజిస్ట్రేట్ కళ్లకు గంతలు కట్టుకుని రిమాండ్ ఉత్తర్వులు ఇస్తున్నారని ఘాటు వ్యాఖ్య చేసింది. ఇలాంటి వాళ్ల విషయంలో చర్యలు తీసుకోకపోవడం తమ తప్పిదమేనని అభిప్రాయపడింది. రిమాండ్ విధిస్తూ మెజిస్ట్రేట్ జారీ చేసిన ఉత్తర్వులకు చెందిన పత్రాలను పిటిషనర్ న్యాయవాది హైకోర్టుకు సమర్పించారు. ఆ పత్రాలను తమకు ఇవ్వలేదని ప్రభుత్వ సహాయ న్యాయవాది చెప్పారు. పిటిషనర్ లాయర్ ఇవ్వడానికి ప్రయత్నిస్తే.. రిజిస్ట్రీ ముందు దాఖలు చేసేలా ఆదేశించాలని ప్రభుత్వ సహాయ న్యాయవాది పదేపదే చెప్పడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. పత్రాలను ఎందుకు తీసుకోరని ప్రశ్నించింది. కోర్టులో ఈ విధంగా వ్యవహరించడంపై అసంతృప్తిని వ్యక్తం చేయడమే కాకుండా ఈ విషయాన్ని రికార్డుల్లో నమోదు చేసింది. రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌ను పిలిపించి పిటిషనర్ అందజేసే పత్రాలను సీల్డ్ కవర్లో ఉంచి తదుపరి విచారణ సమయంలో అందజేయాలని ఆదేశించింది. విచారణను మంగళవారానికి వాయిదా వేస్తూ జస్టిస్ ఆర్ రఘునందన్‌రావు, జస్టిస్ టిసిడి శేఖర్‌తో కూడిన ధర్మాసనం ఆదేశించింది.

గుంటూరు జిల్లా జైలు నుండి విడుదలైన తన భర్త తురకా కిషోర్‌ను పల్నాడు జిల్లా, రెంటచింతల పోలీసులు అక్రమంగా నిర్బంధించారంటూ ఆయన భార్య తురకా సురేఖ హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. తన భర్తపై 12 కేసులు పెట్టారన్నారని, ఒక కేసులో బెయిల్ వస్తే మరో కేసులో అరెస్టు చేస్తున్నారని చెప్పారు. దీనిపై గత విచారణ సమయంలో హైకోర్టు, కిషోర్‌పై ఎన్ని కేసులున్నాయో, ఏ కేసులో ఎప్పుడు అరెస్టు చేశారో, ఎప్పుడు బెయిల్ వచ్చిందో, మళ్లీ ఎప్పుడు అరెస్టు చేశారో.. తదితర వివరాలను పట్టిక రూపంలో నివేదించాలని పల్నాడు జిల్లా ఎస్‌పికి ఆదేశించింది. సోమవారం జరిగిన విచారణలో ఆ వివరాలను పరిశీలించిన హైకోర్టు పైవిధంగా ప్రశ్నించింది.

తిరుమల క్యూలైన్లలో కేటుగాళ్లు

- మహారాష్ట్రకు చెందిన ఆరుగురు దొంగలు అరెస్టు

ప్రజాశక్తి -తిరుమల

శ్రీవారి దర్శనార్థం క్యూలైన్లలో వేచి ఉండే మహిళా యాత్రికుల మెడలో ఉన్న మంగళ సూత్రాలు కాజేస్తున్న అంతర్రాష్ట్ర దొంగలను తిరుపతి వన్‌టౌన్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. రద్దీ, తోపులాటల సమయంలో యాత్రికుల దృష్టి మరల్చి చాకచక్యంగా ఈ ముఠా దొంగతనాలు చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. శ్రీవారి ఆలయ వెండివాకిలి, పిఎసి-3 దగ్గర కొందరు మహిళా యాత్రికుల మంగళ సూత్రాలను ఈ దొంగలు కాజేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మహారాష్ట్రకు చెందిన ఆరుగురు దొంగలను అరెస్టు చేశారు. వారి నుంచి 87 గ్రాముల బంగారు ఆభరణాలు, స్కార్పియో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

జీపుజాతాలో భాగంగా పెదబయలులో మానవహారం నిర్వహిస్తున్న ఆదివాసీ నాయకులు, యువకులు

ఉత్సాహంగా 'ఆదివాసీ యువగళం' ప్రతి గ్రామంలోనూ స్పందన

ప్రజాశక్తి - పెదబయలు, అరకులోయ (అల్లూరి జిల్లా)

ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల ఒకటి నుంచి ఎనిమిది వరకూ తలపెట్టిన 'ఆదివాసీ యువగళం' జీపుజాతా పాడేరు ఏజెన్సీలో కొనసాగుతోంది. దీనికి ప్రతిగ్రామంలోనూ స్పందన లభిస్తోంది.అల్లూరు జిల్లాలో సోమవారానికి నాలుగో రోజుకు చేరుకున్న ఈ యాత్ర పెదబయలు మండల పరిధిలోని అడుగుల పుట్టు, వడ్డేపుట్టు, కొత్తపుట్టు, సీతగుంట, పెదబయలు, సీకరి, పన్నేడ, అరకులోయ మండలంలోని పద్మాపురం గ్రామాల్లో సాగింది. పెదబయలు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కూడలి వద్ద మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మన్న పడాల్, ఆదివాసీ గిరిజన సంఘం పూర్వ జిల్లా అధ్యక్షులు బొండా సన్నిబాబు మాట్లాడారు. ఏజెన్సీలో ఆదివాసీలకు శతశాత ఉద్యోగ రిజర్వేషన్‌పై ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఈ నెల తొమ్మిదిన ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ఆదివాసీలకు షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల్లో వంద శాతం రిజర్వేషన్ కల్పించాలని, మెగా డిఎస్‌సి నుంచి ఏజెన్సీ టీచర్ పోస్టులను మినహాయించాలని డిమాండ్ చేశారు. మెగా డిఎస్‌సిలో ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసీ నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సాగిన సత్యనారాయణ, ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ నాయకులు భాను, సిహెచ్ రావు, మాధవరావు, వంతల రాజ్యం నాయుడు, కె నానిబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కార్తీక్, జీవన్‌కృష్ణ, కిముడుపల్లి ఎంపిటిసి రామారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- మహిళల ఉచిత ప్రయాణానికి బస్సుల కేటాయింపుపై ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఈ నెల 15 నుంచి రాష్ట్రంలో మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు వీలుగా మొత్తం సర్వీసుల్లో 74 శాతం బస్సులు కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నట్లు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) పేర్కొంది. ఈ మేరకు ఫెడరేషన్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ పథకం స్త్రీల స్వయం నిర్ణయాధికారానికి, ఉపాధి పెంపు, కళాశాల, పాఠశాలల్లో ఆడపిల్లల డ్రాపౌట్స్ తగ్గడంతోపాటు రాష్ట్రాభివృద్ధికి ఈ స్కీము దోహదపడుతుందని ఎస్‌డబ్ల్యుఎఫ్ అభిప్రాయపడింది.

ఈ పథకం అమలుకు ప్రభుత్వం ఒక ప్రత్యేక చట్టం చేయాలని, నిధులు కేటాయింపు జిఓల ద్వారా తక్షణమే ఉత్తర్వులివ్వాలని కోరింది. ఈ పథకం సక్రమ అమలుకు బస్సుల కొనుగోలు, కండక్టర్, డ్రైవర్లు, మెకానిక్ సిబ్బంది నియామకం, కొత్త డీజిల్ బస్సుల కొనుగోలు, రద్దీని తట్టుకునేందుకు అదనపు బస్సుల కోసం నిధులు వంటి విషయాలపై ప్రభుత్వం స్పష్టమైన హామీనివ్వాలని డిమాండ్ చేసింది. విజయవాడ గవర్నర్‌పేట 1, 2 డిపోలతో పాటు విజయవాడ పాత బస్టాండు స్థలాలను లూలూ ఇంటర్నేషనల్ సంస్థకు లీజుకిస్తూ ఇచ్చిన జిఓను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఫెడరేషన్ డిమాండ్ చేసింది. లీజును రద్దు చేయాలంటూ ఆర్‌టిసి స్థలాల పరిరక్షణ కమిటీ, వివిధ కమిటీలు ఈ నెల 6న విజయవాడలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాలకు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ మద్దతునిస్తోందన్నారు.

ధర్నాలో నినదిస్తున్న గిరిజన యువతీ, యువకులు

ఏజెన్సీ కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

- ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు ఏజెన్సీ కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఎపి ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన సోమవారం ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ మాట్లాడారు. ఏలూరు గిరిజనులకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని చెప్పారు. కట్‌ఆఫ్ మార్కులా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అన్నది చెప్పాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో కొన్ని ప్రత్యేకమైన చట్టాలు ఉన్నాయని, ఆ చట్టాల ప్రకారం గిరిజనులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు రాజేష్, మహేష్, వంశీ, కృష్ణవేణి, నాగలక్ష్మి, హేమ పాల్గొన్నారు.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

- మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంలో అక్రమంగా తొలగించిన కార్మికులను హైకోర్టు ఉత్తర్వుల మేరకు తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ కోరింది. ఈ మేరకు ఆ పథకం డైరెక్టర్‌ను యూనియన్ ప్రధాన కార్యదర్శి డి రమాదేవి సోమవారం కలిసి వినతిపత్రం అందించారు.

మన్యం జిల్లా, బలిజపేట మండలం, అరసాడ గ్రామంలోని మండల ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గోడబ పార్వతి, చినపార్వతి, అరసాడ ఈశ్వరమ్మ, కుట్టిష కళావతి, అప్పిశెట్టి కార్మికులను రాజకీయ కక్షసాధింపులతో స్థానిక ఎమ్మెల్యే బోనేల విజయచంద్ర ఎంఇఒపై ఒత్తిడి తెచ్చి తొలగించారని తెలిపారు. వీరిని తొలగించకూడదని హైకోర్టుతోపాటు రాజ్‌భవన్ కూడా ఉత్తర్వులు ఇచ్చాయని వివరించారు. కార్మికుల్ని తొలగించినందుకు ఎంఇఒ వయసు కూడా చూడకుండా ప్రజల సమక్షంలోనే దూర్భాషలాడుతూ దౌర్జన్యానికి దిగారని, అతనిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులపై అధికార పార్టీ నాయకుల వేధింపులు ఆపాలని, తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నైట్‌వాచ్‌మెన్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న నైట్ వాచ్‌మెన్లకు పెండింగ్‌లో ఉన్న 6 నెలల వేతనాలను వెంటనే చెల్లించి వారి భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరుతూ గవర్నమెంట్ స్కూల్స్ నైట్‌వాచ్‌మెన్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి రమాదేవి వినతిపత్రం అందించారు. అతి తక్కువ వేతనంతో పాఠశాలలకు కాపలా ఉంటున్నారని తెలిపారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రతినెలా 5వ తేదీలోపు వీటిని చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలల్లో విలువైన వస్తువులకు రక్షణ ఉంటున్న వాచ్‌మెన్లకు రక్షణ లేదని పేర్కొన్నారు. పాఠశాలల ప్రాంగణంలో లైట్లు, సిసిటివి కెమెరాలు లేకపోవడంతో వీరి భద్రతకు ముప్పు ఏర్పడిందని తెలిపారు.

ప్రభుత్వ విద్యలో టీచర్ల పాత్ర కీలకం

- మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ విద్యలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను మోడల్ స్టేట్‌గా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమని విద్య, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు లోకేష్‌ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో సోమవారం కలిశారు. ఎంఇఒ పోస్టుల్లో జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు కూడా అవకాశం కల్పించాలని, 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని మంత్రి లోకేష్‌ను అసోసియేషన్ నాయకులు కోరారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యనూ చర్చల ద్వారా పరిష్కారం చూపుతామని, ఎవరూ ఆందోళన పడాల్సిన పనిలేదని వారితో లోకేష్ చెప్పారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఇకపై ఆయా జిల్లాల్లో జరిగే క్లస్టర్ సమావేశాలకు తప్పనిసరిగా హాజరవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె శ్రీనివాసరావు, బి హైమారావు, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నో అడ్మిషన్ల బోర్డు చూసి ఆనందించా..

ఆదోని మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ హైస్కూల్‌లో నో అడ్మిషన్ల బోర్డు చూసి చాలా ఆనందించానని మంత్రి లోకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1,725 మంది విద్యార్థులున్న ఈ స్కూల్‌లో ఈ ఏడాది అన్ని తరగతుల్లో 400 మందికి పైగా కొత్త విద్యార్థులు చేరడం ప్రభుత్వ విద్య పట్ల ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫయాజుద్దీన్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి పాఠశాలలో ఇలాగే నో అడ్మిషన్ బోర్డులు కనిపించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కల్పించిన ఉపాధ్యాయులే ఎపి మోడల్ ఎడ్యుకేషన్‌ను తీర్చిదిద్దే రథ సారథులు అని తెలిపారు.

మృతురాలి ఫోన్‌తో చిక్కిన నిందితుడు

- పోలీసుల అదుపులో 'సామర్లకోట' హంతకుడు !

ప్రజాశక్తి - సామర్లకోట

కాకినాడ జిల్లా సామర్లకోటలో తల్లీపిల్లల హత్య కేసులో నిందితుడిని పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. మృతురాలి సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా నిందితుని పట్టుకున్నట్లు సమాచారం. సంఘటనా స్థలంలో హతురాలు ములపర్తి మాధురి ఫోన్ కనిపించకుండా పోవడంతో ఆ ఫోన్ సిగ్నల్‌ను పోలీసులు ట్రాక్ చేశారు. సామర్లకోట సీతారామ కాలనీకి చెందిన ఒక లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. కొందరు అనుమానితులను విచారిస్తున్నామని ఎస్ఐ కృష్ణ భగవాన్ తెలిపారు. సరైన ఆధారాలతో నిందితుని గుర్తించాల్సి ఉందని చెప్పారు.

మినుములూరు డిఆర్ డిపో వద్ద లబ్ధిదారులతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల

కమెండో జీపుల్లో ఇంటి వద్దకే రేషన్

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - పాడేరు (అల్లూరి జిల్లా)

ఒకటి రెండు కిలోమీటర్ల దూరం ఉన్న లబ్ధిదారులకు కమెండో జీపుల్లో 5వ తేదీలోగా ఇంటివద్దకే నిత్యావసర సరుకులు అందజేయనున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పర్యటనలో భాగంగా ఆయన సోమవారం మినుములూరులోని డిఆర్ డిపోను, సుండ్రుపుట్టులోని మండల స్థాయి గోదాములను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో రేషన్ పంపిణీ క్షేత్ర స్థాయిలో ఎలా జరుగుతుందో తెలుసుకునేందుకు తాను వచ్చానన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఎండియు వాహనాల ద్వారా పూర్తి స్థాయిలో రేషన్ పంపిణీ జరగలేదన్నారు. వాహనాన్ని ఎక్కడో ఒక్క చోట కొంత సమయం అందుబాటులో ఉంచేసేవారని తెలిపారు. రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ వల్ల 1వ తేదీ నుంచి 15వ తేదీలోగా సరుకులు తెచ్చుకునే అవకాశముందన్నారు. ఈ ప్రక్రియలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం ఉన్నా పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎంజె అభిషేక్ గౌడ, జిల్లా పౌర సరఫరాల అధికారి బి మోహన్ బాబు, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి, సిఎస్‌డిటి ప్రశాంత్ పాల్గొన్నారు.

బేవరేజస్ కార్పొరేషన్లో టెక్కలి ప్రైవేటు డిపో ఏర్పాటును రద్దు చేయాలి

- ముఖ్యమంత్రికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బేవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎచ్చెర్ల) ఐఎంఎల్ డిపోను విడదీసి టెక్కలిలో కొత్తగా ప్రైవేటు డిపో ఏర్పాటుకు ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సోమవారం ఆయన లేఖ రాశారు. గత నెల 30వ తేదీన శ్రీకాకుళం జిల్లాకు వెళ్లిన సందర్భంగా బేవరేజస్ కార్పొరేషన్ కార్మికులు కలిసి వారి సమస్యను తన దృష్టికి తెచ్చారని పేర్కొన్నారు. వాటిని పరిశీలించి న్యాయం చేయాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. ఎచ్చెర్ల గ్రామంలో 1986లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వ యారిక్ బాట్లింగ్ యూనిట్ ఏర్పాటు సందర్భంగా 100 మంది దళిత కుటుంబాలకు చెందిన వారి నుండి జాతీయ రహదారి పక్కన కోట్లాది రూపాయలు విలువ చేసే భూమిని ఎటువంటి నష్టపరిహారమూ ఇవ్వకుండా తీసుకున్నారని తెలిపారు. అందులో దళిత కుటుంబాల వారికి కార్మికులుగా, హమాలీలుగా ఉపాధి కల్పించారని పేర్కొన్నారు. అప్పటి నుండి ఇప్పటి బేవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్, ఐఎంఎల్ డిపోగా నడుస్తున్న దీనిలో 80 మంది హమాలీలుగా లోడింగ్, అన్‌లోడింగ్ పనులు చేస్తూ రోజువారీ వచ్చే ఆదాయంపై 350 కుటుంబాలు బతుకుతున్నాయని వివరించారు. ఎచ్చెర్లలో ప్రభుత్వం సొంత గోడౌన్ ద్వారా మద్యం సరఫరా చేస్తుంటే అదనంగా టెక్కలిలో మరో ప్రైవేటు గోడౌన్ అద్దెకు తీసుకుని ప్రారంభించేందుకు జులై 8న మెమో ఆర్ఒసి/జూ/1/వీఎ/2025-26/3692 జారీ చేసిందని పేర్కొన్నారు. దీనివల్ల గోడౌన్‌కు ప్రభుత్వం ప్రతినెలా అద్దె చెల్లించాలని, అదనపు సిబ్బందిని నియమించాలని లక్షలాది రూపాయల భారం పడుతుందని పేర్కొన్నారు. ఎచ్చెర్ల డిపోపైనే ఆధారపడిన 80 దళిత పేద కుటుంబాలకు చెందిన హమాలీలకు తగినంత ఆదాయం లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటాయని తెలిపారు. ఈ విషయంపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు, ఇతర అధికారులకు యూనియన్ తరపున వినతిపత్రాలు ఇచ్చినట్లు వివరించారు. ఐఎంఎల్ డిపోను విడదీయొద్దని, కార్మికుల ఉపాధిని కాపాడాలని కోరుతూ వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నారని తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకుని ఎచ్చెర్ల ఐఎంఎల్ డిపోను విడదీసి టెక్కలి మండలంలో అదనంగా మరో మద్యం డిపో ఏర్పాటుకు ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలని, ఎచ్చెర్ల డిపోను యథావిధిగా కొనసాగించి దళితులు, పేదలుగా ఉన్న హమాలీల ఉపాధిని కాపాడాలని, రాష్ట్ర ప్రభుత్వం భూములు కోల్పోయిన వారి కుటుంబాలకు న్యాయం చేయాలని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

విజయవాడలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్.స్వర్ణలతకు వినతిపత్రం అందజేస్తున్న ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, నాయకులు కె.కలిమిశ్రీ, షేక్ ఖాజావలి, షేక్ సల్మాన్, వీసం సురేష్‌బాబు తదితరులు

జర్నలిస్ట్ డిమాండ్స్ డే విజయవంతం

- ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యాన మంత్రులు, ఎంఎల్ఎలు, ఐఅండ్‌పిఆర్ అధికారులు, కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేత

ప్రజాశక్తి- విజయవాడ

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమాన్ని సోమవారం అన్ని జిల్లాల్లో విజయవంతంగా నిర్వహించారు. తమ సమస్యలపై పలువురు మంత్రులకు, శాసనసభ్యులకు, ఐఅండ్‌పిఆర్ అధికారులకు, ఆయా జిల్లాల కలెక్టర్లకు, అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రులు, ఎమ్మెల్యే లు, అధికారులు హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఈ కార్యక్రమం జయప్రదంగా సాగింది. వర్కింగ్ జర్నలిస్టులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఆ వినతిపత్రాల్లో ప్రస్తావించారు. డిమాండ్స్ డే కార్యక్రమంలో భాగంగా విజయవాడలోని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ (ఐఅండ్‌పిఆర్) కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ ఎల్.స్వర్ణలతకు, జాయింట్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్‌కు వినతిపత్రాలు అందజేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అక్రిడిటేషన్ల జారీకి వీలుగా కొత్త జిఒ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మీడియాలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిని అధ్యయనం చేసేందుకు వీలుగా మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల అవార్డులను పునరుద్ధరించాలని, రాష్ట్ర కేంద్రంలో వృద్ధ జర్నలిస్టుల కోసం ఓల్డ్ ఏజ్ హోం నిర్మించాలని తదితర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ ఐఅండ్‌పిఆర్ అడిషనల్ డైరెక్టర్‌కు, జాయింట్ డైరెక్టర్‌కు, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు కె.కలిమిశ్రీ, రాష్ట్ర నాయకులు షేక్ ఖాజావలి, మైలవరం నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ సల్మాన్, వీసం సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్ట్ డే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం చేసిన ఆయా జిల్లాల శాఖలకు ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకట్రావు, ఆంజనేయులు అభినందనలు తెలియజేశారు.

పంటల సాగుపై రైతులకు సూచనలు

- ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పంటల సాగుపై ప్రభుత్వం, వ్యవసాయశాఖ రైతులకు స్పష్టమైన, నిర్దిష్టమైన సూచనలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులు ఏ పంటలు సాగు చేయాలి, వాటికి ఏ రకమైన ధరలు గ్యారెంటీ ఇస్తారో దిశా నిర్దేశం చేయాలన్నారు. మరోసారి మార్కెట్లో రైతులు నష్టపోకుండా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. గతేడాది మొక్క జొన్నకు మెరుగైన ధర రావడంతో రైతులు ఆ పంట సాగు వైపు మొగ్గుచూపుతున్నారని, అదే సమయంలో సుబాబుల్, యూకలిప్టస్, శనగ పంటల సాగు వైపు కూడా రైతులు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. బర్లీ పొగాకు సాగుపై ప్రభుత్వం నిషేధం ప్రకటించినట్లు వ్యవసాయశాఖ అధికారులు రైతులకు మౌఖికంగా తెలుపుతున్నట్లు నేతలు తెలిపారు.

పోలీసుల విచారణకు అనిల్‌కుమార్

- డిఎస్‌పి కార్యాలయం వద్ద ఉద్రిక్తత

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సమయంలో సభలో నవ్వారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను పోలీసులు విచారించారు. ఈ కేసులో సోమవారం ఉదయం నెల్లూరు రూరల్ డిఎస్‌పి కార్యాలయానికి అనిల్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఆ సమయంలో ఆయన అనుచరులు, వైసిపి శ్రేణులు పెద్ద ఎత్తున స్టేషన్‌కు తరలివచ్చారు. పోలీసులు వారిని చెదరగొట్టారు. అనిల్‌కుమార్ యాదవ్‌ను కోవూరు సిఐ సుధాకర్‌రెడ్డి సుమారు ఆరు గంటలపాటు విచారించారు. విచారణ అనంతరం అనిల్‌కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. నవ్వినందుకు ఆరు గంటలు విచారించారని, పోలీసులు అడిగిన ప్రశ్నలకు లిఖితపూర్వంగా సమాధానాలు రాసి ఇచ్చానని తెలిపారు. తనను ఆరు గంటలు ఎందుకు విచారించారో అర్థం కావడం లేదని, టిడిపి కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ పాలన సాగిస్తోందని విమర్శించారు.

86 డిగ్రీ కళాశాలలకు ఫీజుల ఖరారు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం 86 డిగ్రీ కళాశాలలకు ఫీజులను ఖరారు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన జిఒ 60ను ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ సోమవారం విడుదల చేశారు. బిఎస్‌సి కోర్సుకు కనీస ఫీజు రూ.15 వేలుగా, బికామ్‌కు రూ.12 వేలుగా, బిసిఎకు రూ.18 వేలుగా నిర్ణయించింది.

అదనపు న్యాయమూర్తిగా తుహిన్ కుమార్ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్ర హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. మొదటి కోర్టు హాల్లో జరిగిన కార్యక్రమంలో ఆయనతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణస్వీకారం చేయించారు. ఆయనను నియమిస్తూ రాష్ట్రపతి జారీ చేసిన నియామక ఉత్తర్వుల గురించి రిజిస్ట్రార్ జనరల్ చదివి వినిపించారు. ఈ నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కు పెరిగింది. తుహిన్ కుమార్ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా, కత్తుల కవిటి గ్రామస్తులు. న్యాయవాదిగా 1994 మార్చి 9న ఉమ్మడి ఎపి బార్ కౌన్సిల్‌లో ఎన్‌రోల్ అయ్యారు. ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంలో 2000–04 మధ్యకాలంలో సహాయ న్యాయవాదిగా చేశారు. 2010–14 మధ్యకాలంలోనూ పనిచేశారు. 2016–17లో రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్‌కు ప్రధాన కార్యదర్శిగా చేశారు.

అనాథ విద్యార్థులకు పవన్ ఆర్థికసాయం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పిఠాపురం నియోజకవర్గంలోని 42 మంది అనాథ విద్యార్థులకు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆర్థికసాయం ప్రకటించారు. ఈ మేరకు ఆయన కార్యాలయం సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఒక్కో విద్యార్థికి రూ.5 వేల వంతున చెక్కులను జనసేన క్రియాశీల కార్యకర్తలు ఈ నెల 6న పిఠాపురంలో పంపిణీ చేయాలని డిప్యూటీ సిఎం ఆదేశించినట్లు కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి.

మోడీకి చంద్రబాబు దాసోహం

- కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

టిడిపి మద్దతుపైనే ఎన్‌డిఎ ప్రభుత్వం మనుగడ సాగించాల్సిన పరిస్థితి ఉన్నా మోడీకి చంద్రబాబు దాసోహమైపోయారని కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి విమర్శించారు. శ్రీకాకుళంలోని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్ పరం చేయకుండా ఆపే దమ్ముందా? అని చంద్రబాబును ప్రశ్నించారు. బిజెపికి జనం ఓట్లు వేయకపోయినా రాష్ట్రంలోని ఎంపిలందరూ బిజెపి వారేనని ఎద్దేవా చేశారు. ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలో ఆర్థిక, రక్షణ వ్యవస్థలతో పాటు విదేశాంగ విధానం నిర్వీర్యమైందని విమర్శించారు. ఎన్‌డిఎ ప్రభుత్వ వైఖరితో ప్రపంచ దేశాల ముందు తలదించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ట్రంప్ తన ఫ్రెండ్ అని చెప్పిన మోడీ.. 25 శాతం సుంకాలు విధించారని, దీనికి ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు.

పంటలు పండే భూములను ఎలా సేకరిస్తారు?

- వ్యకాసం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు

చర్చావేదికలో మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

ప్రజాశక్తి-గుత్తి

భూ సేకరణ చట్టం ప్రకారం రెండు లేక మూడు పంటలు పండే భూములను ఎలా సేకరిస్తారని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు ప్రశ్నించారు. వర్షాధార భూములను మాత్రమే సేకరించాలని డిమాండ్ చేశారు. 'సోలార్ విద్యుత్ – భూసేకరణ– రైతు–కూలీల పరిస్థితులపై' అనంతపురం జిల్లా గుత్తి పట్టణం నిజామీ షాదీఖానాలో సోమవారం రాష్ట్రస్థాయి చర్చా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 44 వేల ఎకరాల భూములు సేకరించేందుకు క్యాబినెట్ ఆమోదించిందని, అభివృద్ధి, పరిశ్రమల పేరుతో వేలాది ఎకరాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేకరించి అదాని, అంబానిలకు ధారాదత్తం చేస్తున్నాయని విమర్శించారు. రైతు, కార్మికులతో కార్పొరేట్ సంస్థ యజమాని సమావేశం నిర్వహించిన తర్వాతనే భూములను సేకరించాలన్నారు. గతంలో జగన్ అవలంభించిన విధానాలనే ప్రస్తుతం చంద్రబాబు అవలంభిస్తున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండి అని ప్రతిపక్షంలో ఉన్న సయమంలో చంద్రబాబు, నారా లోకేష్ చెప్పారని, అధికారంలోకి వచ్చాక వారే స్మార్ట్ మీటర్లను బిగించేందుకు అనుమతులిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజల నుంచి అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారని, ఇలాంటి చర్యలన్నింటినీ ప్రజలు తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, నంద్యాల జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, వ్యకాస, సిఐటియు, ఐద్వా, రైతు సంఘం, కెవిపిఎస్, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

షడ్రక్ వర్ధంతి సభలో మాట్లాడుతున్న ఎంఎ గఫూర్

కష్టజీవుల రాజ్యస్థాపనే షడ్రక్‌కు నివాళి

- వర్ధంతి సభలో గఫూర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కష్టజీవుల రాజ్య స్థాపనకు కృషి చేయడమే టి.షడ్రక్‌కు నిజమైన నివాళి అని కేంద్ర కమిటీ మాజీ సభ్యులు ఎంఎ. గఫూర్ అన్నారు. సిపిఎం నేత టి.షడ్రక్ ఐదవ వర్ధంతి సభను కర్నూలులోని కార్మిక, కర్షక భవన్‌లో సిపిఎం నగర కార్యదర్శి టి. రాముడు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన గఫూర్ మాట్లాడుతూ...కార్మికుడిగా జీవితాన్ని ప్రారంభించి కార్మిక నేతగా, సిపిఎం జిల్లా కార్యదర్శిగా షడ్రక్ ఎదిగారని గుర్తు చేశారు. ఆయన చివరి వరకూ కార్మిక వర్గ ప్రయోజనం కోసం, సమ సమాజ నిర్మాణం కోసం పరితపించిన వ్యక్తి అని కొనియాడారు. షడ్రక్ వదిలి వెళ్లిన ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. అందుకోసం పాలక వర్గాలు అవలంభిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూ ప్రజలలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు. మత, కుల, ప్రాంతీయతత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు పిఎస్.రాధాకృష్ణ, ఎండి.అంజిబాబు మాట్లాడుతూ... లేబర్‌కోడ్లకు వ్యతిరేకంగా ఆందోళనలు చేయకుండా ఉండేందుకు మతోన్మాదాన్ని, కులతత్వాన్ని బిజెపి రెచ్చగొడుతోందన్నారు. అందువలన కార్మిక వర్గాన్ని సంఘటితం చేయడానికి మనమంతా కృషి చేయాలని కోరారు. కర్నూలు ఓల్డ్‌సిటీ, న్యూసిటీతోపాటు నంద్యాల, కర్నూలు జిల్లాలో షడ్రక్ వర్ధంతి సభలు నిర్వహించారు. సిపిఎం, ఐద్వా, మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

18 పట్టణాభివృద్ధి సంస్థల్లో 92,323 చదరపు కిలోమీటర్లకు మాస్టర్‌ప్లాను

- ప్రభుత్వం ఉత్తర్వులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 18 పట్టణాభివృద్ధి సంస్థల్లో మాస్టర్‌ప్లాను రూపకల్పనకు ప్రభుత్వం నిర్ణయించింది. ఎపిసిఆర్‌డిఎ, విఎంఆర్‌డిఎ, వికెపిసిఐఆర్ ప్రాంతాలను దీన్నుండి మినహాయించారు. దీనిపై పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్‌ను దీనికి నోడల్ అధికారిగా నియమించారు. ప్రస్తుతం పట్టణాభివృద్ధి సంస్థలు ఉన్నప్పటికీ వాటి పరిధిలో జోన్ ప్లానింగ్, రెగ్యులేటరీ విధి విధానాలకు సంబంధించిన మాస్టర్‌ప్లాను లేదు. దీంతో 18 అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిలోని 92,323 (2,30,80,750 ఎకరాలు) చదరపు కిలోమీటర్లకు ప్రతిపాదిత, మాస్టర్‌ప్లాను రూపొందించనున్నారు. రాష్ట్రంలో పట్టణాభివృద్ధి పేరుతో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు ఏర్పాటు చేశారు.

వాటిల్లోకి పట్టణాల చుట్టుపక్కల గ్రామాలను విలీనం చేశారు. అయితే పట్టణాలకు మినహా మిగిలిన ప్రాంతాలకు మాస్టర్‌ప్లాను లేదు. ప్రతిపాదిత ప్లాను కూడా రూపొందించలేదు. దీంతో పన్నుల రూపంలో వచ్చే ఆదాయం తక్కువగా ఉంటోంది. మాస్టర్‌ప్లాను రూపకల్పనతో పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో ఉన్న గ్రామాల్లోనూ ఇక ప్లాను ఆధారంగా నిర్మాణాలు జరగాల్సి ఉంటుంది. దీని ఆస్తి, ఇతర పన్నుల రూపంలోనూ, నిర్మాణ ఛార్జీల రూపంలోనూ ఆయా సంస్థలకు ఆదాయం పెరుగుతుంది. భూముల విలువల్లోనూ మార్పులు జరుగుతాయి. ఈ నేపథ్యంలో వీలైనంత త్వరగా మాస్టర్‌ప్లాను రూపకల్పన చేయాలని నిర్ణయించారు.

అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకానికి నోటిఫికేషన్

- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రాసిక్యూషన్స్ డిపార్టుమెంట్‌లో 42 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పోస్టులకు రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆన్‌లైన్ దరఖాస్తులు ఆగస్టు 11 నుంచి సెప్టెంబరు 7వ తేదీ సాయంత్రం వరకు అందుబాటులో ఉండనున్నాయి.

అభ్యర్థులు వెబ్‌సైట్ (slprb.ap.gov.in) నుంచి (submit application) ఎంపిక చేసుకుని దరఖాస్తులు పూర్తి చేసి సబ్‌మిట్ చేసుకునే సౌకర్యం ఉందని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు పేర్కొంది. రాష్ట్రానికి చెందిన ఒసి, బిసి తరగతులకు చెందిన అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు ప్రాసెసింగ్, రాత పరీక్షల కోసం రూ.600 చెల్లించాల్సి ఉంటుందని, ఈ మొత్తాన్ని క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి ఆన్‌లైన్ చెల్లింపు పద్ధతుల ద్వారా జమ చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రానికి సంబంధం లేని స్థానికేతరులైన ఏ వ్యక్తి అయినా వారి కమ్యూనిటీని ఒసిగా పరిగణించబడుతుందని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొంది.

అక్టోబరు 5న పరీక్షలు

అక్టోబరు 5న (ఆదివారం) రెండు పేపర్లతో రాత పరీక్ష ఉంటుందని, పేపర్–1 (ఆబ్జెక్టివ్) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, పేపర్–2 (డిస్క్రిప్టివ్) మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు అదే రోజున ఉంటుందని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది. ఒకసారి చెల్లించిన ఫీజు తిరిగి ఇచ్చేది లేదని, అభ్యర్థులు తమ అర్హతలను తనిఖీ చేసుకుని ఫీజు మొత్తాన్ని జమ చేయాలని కోరింది.

డ్రైవర్లు, మెకానిక్‌లను నియమిస్తాం

- మహిళల ఉచిత ప్రయాణానికి 6,700 బస్సులు
- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆర్‌టిసిలో డిమాండ్‌కు తగ్గట్టుగా డ్రైవర్లు, మెకానిక్‌ల నియామకాలు చేపట్టనున్నట్లు రవాణా శాఖ మంత్రి మండపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. సచివాలయం పబ్లిసిటీ సెల్‌లో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్‌లో ఇచ్చిన హామీ మేరకు ఈనెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతినిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉచిత ప్రయాణానికి వీలుగా 6,700 (74శాతం) బస్సులను ఈ పథకానికి కేటాయించనున్నట్లు చెప్పారు. ఈ పథకం అమలుకు ఏడాదికి రూ.1950 కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. ఈ ఏడాది 3వేల విద్యుత్తు బస్సులు కొనుగోలు చేస్తున్నట్లు , రానున్న రెండేళ్లలో మరో 1400 ఎలక్ట్రికల్ బస్సులు కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఆర్‌టిసి బస్‌ల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించేందుకు వీలుగా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రోఎక్స్‌ప్రెస్ బస్సులు కేటాయించినట్లు తెలిపారు.

నూతన మద్యం పాలసీతో పెరిగిన ఆదాయం

- బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ విజయ్‌కుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నూతన మద్యం పాలసీతో ఆదాయం పెరిగిందని, పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణలో తగ్గిందని బయోడైవర్సిటీ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ తెలిపారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎపి నూతన పాలసీ వల్ల తమ రాష్ట్రంలో మద్యం ఆదాయం తగ్గిందని కర్ణాటక ఎక్సైజ్‌శాఖ కమిషనర్ పేర్కొన్నారని తెలిపారు. వైసిపి హయాంలో మద్యం అమ్మకాల వల్ల రాష్ట్ర ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందన్నారు. మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకొని రూ.కోట్లు కొల్లగొట్టిందని విమర్శించారు. గత ఐదేళ్లలో మత్తు పదార్థాలకు బానిసలై 1,745 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు.

విమానం సిఎం రమేష్‌ది

- ముఖ్యమంత్రితోనూ ఫొటోలు దిగిన వెంకటేష్‌నాయుడు
- వైసిపి మాజీ ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రూ.11 కోట్లకు లెక్కలు చెప్పలేక సిట్ డైవర్షన్ వ్యవహారాలు నడుపుతోందని, వెంకటేష్‌నాయుడు జల్సాలు చేశారని ప్రచారం చేస్తోందని వైసిపి మాజీ ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పట్టుబడిన రూ.11 కోట్లపై రాజ్ కేసిరెడ్డి పిటిషన్‌తో సిట్ ఇరకాటంలో పడిందని పేర్కొన్నారు. దాన్ని డైవర్ట్ చేసేందుకు వెంకటేష్‌నాయుడు వీడియోతో హడావుడి చేశారని పేర్కొన్నారు.

ఆ వీడియోలో రద్దయిన రూ.2 వేలనోట్లు కనిపిస్తున్నాయని, వాటిని 2024 ఎన్నికల్లో పంచడానికి తెచ్చారని ప్రచారం చేయడంలోనే కుట్ర బయటపడుతోందని అన్నారు. ఆయన ప్రయాణించిన విమానం అనకాపల్లి బిజెపి ఎంపి సిఎం రమేష్‌దని, ఆయన చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడని పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 13న మధు క్రియేషన్స్ రూ.17 లక్షలతో ఈ టికెట్‌ను బుక్ చేసిందని, హైదరాబాద్ నుండి కోయంబత్తూరుకు, అక్కడ నుండి హైదరాబాద్‌కు స్పెషల్ ఫ్లైట్‌లో ప్రయాణం చేశారని పేర్కొన్నారు. అందులోనే తమన్నాతో కలిసి వెంకటేష్‌నాయుడు ప్రయాణించారని వివరించారు. ఆయన ముఖ్యమంత్రితోపాటు లోకేష్, ఆయన తోడల్లుడు భరత్‌తోనూ ఫొటోలు దిగారని తెలిపారు. రామ్మోహన్‌నాయుడు, బాలకృష్ణతోనూ ఫొటోలు దిగారని, వారందరినీ సిట్ విచారించాలని ఆయన కోరారు.

ఎరువు కొరత పరిష్కారంలో వైఫల్యం : కైలే

ఎరువుల కొరత పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని వైసిపి అధికార ప్రతినిధి కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కే పరిస్థితి తెచ్చారని వివరించారు. సీజన్ ప్రారంభమైనా ఎక్కడా ఎరువులు దొరకడం లేదని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని దండగ చేయాలన్నదే సిఎం చంద్రబాబు ఆలోచ అని విమర్శించారు.

లోకేష్‌ను సిఎం చేయాలని ప్రయత్నం

లోకేష్‌ను భవిష్యత్తులో సిఎం చేయాలని సిఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకుని అబద్ధాలు, మోసాల్లో తర్ఫీదు ఇస్తున్నారని వైసిపి నేత నందమూరి లక్ష్మీపార్వతి తెలిపారు. ఇప్పటికే లోకేష్ అవినీతిలో తండ్రిని మించిపోయారని ఆరోపించారు.

కార్తీక్

ఉదయ్ కిరణ్

దువ్వాన జగన్ (ఫైల్ ఫోటోలు)

స్కూటీని లారీ ఢీకొని ముగ్గురు విద్యార్థులు దుర్మరణం

ప్రజాశక్తి-కొమరాడ

స్కూటీని లారీ ఢీకొట్టడంతో ముగ్గురు విద్యార్థులు అక్కడికక్కడే దుర్మరణం చెందిన ఘటన పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ సమీపాన సోమవారం చోటు చేసుకుంది. పార్వతీపురం రూరల్ సిఐ గోవిందరావు తెలిపిన వివరాలు ప్రకారం.. కొమరాడ మండలం నాగావళి నది అవతల ఉన్న కెమిశీల పంచాయతీ కోరిశిల గ్రామానికి చెందిన సిగురు కార్తీక్ (21), సిగురు ఉదయ్ కిరణ్ (19) అన్నదమ్ములిద్దరూ వారి స్నేహితుడు దువ్వాన జగన్ (17)తో కలిసి ఒకే స్కూటీపై కోనేరు నుంచి కొమరాడ వైపు వెళుతున్నారు. అదే సమయంలో రాయగడ నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న లారీ వారి స్కూటీని ఢీకొంది. ఈ ఘటనలో స్కూటీపై ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యి అక్కడికక్కడే మృతి చెందారు.

ముగ్గురు యువకులు మతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. వారిని ఢీకొన్న లారీ ఆపకుండా వెళ్లిపోవడంతో పోలీసులు పార్వతీపురం సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. కొమరాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జగన్ ఇంటర్ మొదటి సంవత్సరం, పార్వతీపురంలో ఉదయకిరణ్ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. కార్తీక్ ఐటిఐ పూర్తి చేసి హైదరాబాద్‌లోని ప్రయివేటు ఉద్యోగం చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పార్వతీపురం జిల్లా ఆస్పత్రికి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె నీలకంఠం తెలిపారు.

శ్రీవారిసేవలో ప్రముఖులు

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీవారిని సోమవారం పలువురు ప్రముఖులు సందర్శించారు. విఐపి బ్రేక్ దర్శన సమయంలో మంత్రి పార్థసారథి ఆయన తన కుటుంబసభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. తొలుత టిటిడి అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లు జలకళను సంతరించుకున్నాయన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని.. ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. విజన్– 2047 స్వర్ణాంధ్ర, రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతున్న సిఎం చంద్రబాబు ఆలోచనలు నెరవేరాలని స్వామివారిని కోరుకున్నట్లు చెప్పారు. స్వామివారిని ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ సందర్శించారు. నటులు సూర్య, జ్యోతిక దంపతులు తమ పిల్లలు దియా, దేవ్‌లతో కలిసి శ్రీవారిని సందర్శించారు. సోమవారం ఉదయం ఆలయానికి చేరుకున్న సూర్య కుటుంబం క్యూలో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనం ముగిసిన తర్వాత సూర్య తన కుటుంబంతో కలిసి ఆలయం వెలుపల అభిమానులను పలకరించారు. ఫొటోలకు ఫోజులిచ్చారు. శ్రీవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని సూర్య చెప్పారు. ఈ రోజు కుటుంబంతో కలిసి తిరుమల రావడం గొప్ప అనుభూతి అని తెలిపారు.

తమిళనాడులో రోడ్డు ప్రమాదం

- ఇద్దరు పీలేరు వాసులు మృతి

ప్రజాశక్తి - పీలేరు (అన్నమయ్య జిల్లా)

తమిళనాడులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అన్నమయ్య జిల్లా పీలేరు మాజీ సర్పంచ్ ఎఎస్ హుమయూన్, ఆయన సోదరుడు షాజహాన్ మృతి చెందారు. హుమయూన్ కుమారుడు హబీబ్‌బాషా తీవ్రంగా గాయపడ్డారు. మృతుల బంధువులు తెలిపిన వివరాల మేరకు...అనారోగ్యంతో బాధపడుతున్న హుమయూన్‌ను వైద్యం కోసం సోమవారం తెల్లవారుజామున పీలేరు నుంచి కారులో చెన్నైకు బయలుదేరారు. తిరుపతి–చెన్నై రహదారిలోని తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి సమీపంలోని ఆర్కాడ్ కుప్పం దగ్గర రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో షాజహాన్ అక్కడికక్కడే మరణించారు. తీవ్రంగా గాయపడిన మాజీ సర్పంచ్, ఆయన కుమారుడిని తిరుత్తణి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ హుమయూన్ మతి చెందారు. మెరుగైన వైద్యం కోసం హబీబ్‌ను చెన్నై తరలించారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించి తమిళనాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనిల్ అంబానీకి బిగుస్తోన్న ఉచ్చు

- నేడు విచారణకు హాజరు..!
- బ్యాంక్‌లకూ ఈడి నోటీసులు

న్యూఢిల్లీ : మనీలాండరింగ్, ఫ్రాడ్ కేసులో రిలయన్స్ గ్రూప్ అధిపతి అనిల్ అంబానీకి మరింత ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే మనీలాండరింగ్ కేసులో ఆయన పాత్రపై విచారణ చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) తాజాగా పలు బ్యాంకులకు నోటీసులు జారీ చేసి సంబంధిత రుణ ఖాతాలకు సంబంధించిన వివరాలను కోరింది. దాదాపు 13 బ్యాంక్‌లకు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. వీటిల్లో ప్రభుత్వ, ప్రయివేటు రంగం బ్యాంకులు ఉన్నాయి. రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ వంటి సంస్థలకు బ్యాంక్‌లు భారీగా రుణాలు ఇచ్చాయి. రిలయన్స్ ఇన్‌ఫ్రా సహా అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు రూ.17,000 కోట్లకు పైగా నిధులను అక్రమంగా తరలించినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఇడి ఈ చర్యలు చేపట్టింది. ఈ అప్పులను అక్రమంగా మళ్లించాయని, మనీలాండరింగ్‌కు పాల్పడ్డాయని ప్రధాన అరోపణ. తాజాగా ఈడి నోటీసులు అందుకొన్న జాబితాలో ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, యూకో బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లున్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. అనిల్ అంబానీ సంస్థలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బకాయిలుగా మారిన కేసుల్లో కొందరు అధికారులకు ఈడి అధికారులు నోటీసులు జారీ చేశారు. రిలయన్స్ గ్రూప్ కంపెనీలకు చెందిన కొంతమంది ఎగ్జిక్యూటివ్‌లకు కూడా నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది.

రూ.3,000 కోట్ల రుణ మోసం కేసులో అనిల్ అంబానీ గ్రూప్‌తో సంబంధం ఉన్న పార్థసారధి బిస్వాల్‌ను ఇటీవలే ఇడి అధికారులు అరెస్టు చేశారు. రిలయన్స్ పవర్ కోసం దాదాపు రూ.68.2 కోట్లకు తప్పుడు హామీ పత్రాలను అతడు సమర్పించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఈ నెల 5న తమ ఎదుట హాజరుకావాల్సిందిగా అనిల్‌కు ఇడి నోటీసులు జారీ చేసింది. ఆయన విదేశాలకు పారిపోకుండా లుకౌట్ సర్క్యులర్‌ను కూడా ఇచ్చింది. ఢిల్లీలోని ఈడి ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరుకావాల్సి ఉంది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (ఫెమా) కింద అంబానీ వాంగ్మూలాన్ని నమోదు చేయనుంది. అనిల్ అంబానీ హాజరవుతారా లేదా వేచి చూడాలి. ఇటీవలే రిలయన్స్ గ్రూప్‌లోని 50 కంపెనీలకు చెందిన 35 ప్రాంతాల్లో, 25 మంది వ్యక్తులపై ఈడి సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే.

పెచ్చులూడిన పాఠశాల పైకప్పు

ప్రజాశక్తి-రొద్దం

స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ల్యాబ్‌లో పైకప్పు పెచ్చులూడి పడ్డాయి. అయితే ఆ సమయంలో ఆ గదిలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. వివరాలు.. రొద్దం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో 15 ఏళ్ల క్రితం నిర్మించిన ల్యాబ్ గది ఉంది. గత ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ఆ గది పైకప్పు పెచ్చులు ఊడి పడ్డాయి. దీంతో కొద్దిపాటి పరికరాలు దెబ్బతిన్నాయని ప్రధానోపాధ్యాయులు తెలపారు. అయితే ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదన్నారు. అప్పట్లో కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేపట్టడం వల్లే పైకప్పు పెచ్చులు ఊడి పడుతుందని పలువురు పేర్కొంటున్నారు.

సంతూర్ నుంచి ట్రిపుల్ శాండల్ కేర్ ప్యాక్

బెంగళూరు : విప్రో కన్స్యూమర్ కేర్ కొత్తగా సంతూర్ రాయల్ శాండల్ తమ ట్రిపుల్ శాండల్ కేర్ ప్యాక్‌ను పరిచయం చేసినట్లు తెలిపింది. ఈ నూతన శ్రేణీ ఉత్పత్తికి నటీ మీనాక్షి చౌదరితో ప్రచార క్యాంపెయిన్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. ఈ ప్యాక్‌లో సబ్బు, శాండల్ వుడ్ ఫేస్ ప్యాక్, ఫేస్ క్రీం ఉంటాయని.. ఇవి చర్మ సంరక్షణతో చర్మ సౌందర్యాన్ని పెంచుతాయని విప్రో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ ప్రసన్న రాయ్ పేర్కొన్నారు.

ఎల్ఐసికి రూ.66,000 కోట్ల నష్టం

- బ్లూచిప్ కంపెనీ షేర్లలో ఒత్తిడి
- మార్కెట్ల వరుస పతనం ఎఫెక్ట్

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద బీమా, పెట్టుబడుల సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఒక్క నెలలోనే వేల కోట్ల రూపాయల నష్టాన్ని చవి చూసింది. దేశీయ స్టాక్ మార్కెట్లలో ప్రముఖ బ్లూచిప్ స్టాక్స్‌లో జరిగిన తీవ్రమైన అమ్మకాల ఒత్తిడి కారణంగా ఆ సంస్థకు గడిచిన జులై నెలలో రూ.66,000 కోట్ల నష్టం వాటిల్లింది. ఎల్ఐసి ఈక్విటీ పోర్ట్‌ఫోలియోలోని రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్), యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి దిగ్గజ సంస్థల షేర్లు రెండంకెల శాతం వరకు క్షీణించాయి. ట్రంప్ టారిఫ్‌లు, వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితికి తోడు దేశ ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల సంకేతాలు కానరాకపోవడంతో మార్కెట్లు భారీ కుదుపునకు గురైయ్యాయి. ఈ ప్రభావం ఎల్ఐసిపైనా పడింది.

2025 జూన్ చివరిలో రూ.15.94 లక్షల కోట్లుగా ఉన్న ఎల్ఐసి ఈక్విటీ పోర్ట్‌ఫోలియో విలువ.. జులై ముగింపు నాటికి 4.15 శాతం తగ్గి రూ.15.28 లక్షల కోట్లకు పడిపోయింది. జూన్ నాటికి ఎల్ఐసి ప్రకటించిన షేర్‌హోల్డింగ్ ఆధారంగా ఈ గణంకాలు వెలుపడ్డాయి. ఎల్ఐసి పోర్టుపోలియోలోని టాప్ 10 నష్టపోయిన స్టాక్స్ విలువనే ఏకంగా రూ.38,000 కోట్లకు పైగా ఉంది.

రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో ఎల్ఐసి అతిపెద్ద హోల్డింగ్ సంస్థగా ఉంది. జులైలో రిలయన్స్ షేరు ధర 7.35 శాతం తగ్గడంతో ఎల్ఐసికి రూ.10,146 కోట్ల నష్టాన్ని కలిగించింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) షేరు ధర 12.24 శాతం పతనంతో ఎల్ఐసి వాటా విలువ రూ.7,457 కోట్లు కోల్పోయింది. ఇతర కంపెనీలైనా హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ రూ.3,751 కోట్లు, ఇన్ఫోసిస్ రూ. 3,744 కోట్లు, టెక్ మహీంద్రా రూ.2,253 కోట్ల చొప్పున ఎల్ఐసి కోల్పోయింది. ఈ పరిణామాల నేపథ్యంలో రాబోయే నెలల్లో మార్కెట్ ఒడిదొడుకులను ఎదుర్కోవడానికి మరింత కీలక వ్యూహం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

సంపాదకీయం

బాధితులకు భరోసా

ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారం జరిపిన కేసులో అభియోగాలు రుజువు కావడంతో కర్ణాటకకు చెందిన జనతాదళ్(సెక్యులర్) పార్టీ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు ప్రజాప్రతినిధుల న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ప్రజ్వల్‌ను శుక్రవారం దోషిగా నిర్ధారించిన కోర్టు, మర్నాడు శనివారం శిక్ష ఖరారు చేసింది. ముద్దాయికి యావజ్జీవంతోపాటు 11.35 లక్షల రూపాయలు జరిమానా విధించి, దానిలో 11 లక్షలు బాధితురాలికి చెల్లించాలని కోర్టు ఆదేశించింది. మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణించే, వారిని మనుషులుగా కూడా చూడకుండా కనీస హక్కులు నిరాకరించే మనుస్మృతి, సనాతన ధర్మ వేత్తలు స్వైర విహారం చేస్తున్న ప్రస్తుత సమయంలో న్యాయస్థానం వెలువరించిన ఈ తీర్పు మహిళలకు ఆశాకిరణం. రోజురోజుకు స్త్రీలపై అఘాయిత్యాల పరంపర కొనసాగుతున్న వేళ మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపుతుంది. కాగా ప్రజ్వల్‌పై మూడు లైంగిక దాడి కేసులు, ఒక లైంగిక వేధింపుల కేసు నమోదుకాగా మొదటి కేసులోనే శిక్ష పడింది. తతిమ్మా కేసులు విచారణలో ఉన్నాయి. మైసూర్ ఆర్‌కె నగర్‌కు చెందిన ఒక మహిళ తనపై ఫాంహౌస్‌లో ప్రజ్వల్ పలుమార్లు అత్యాచారం చేశాడని ఫిర్యాదు చేయడంతో తొలి కేసు నమోదైంది. నిరుడు సార్వత్రిక ఎన్నికల్లో రెండవ తడవ హాసన్ నియోజకవర్గం నుంచి ప్రజ్వల్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేశారు. పోలింగ్ ముగిశాక కేసు నమోదు కావడంతో జర్మనీకి పారిపోయాడు. ప్రత్యేక దర్యాప్తు బృందం అతన్ని స్వదేశానికి రప్పించి గతేడాది మే 31న అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి రిమాండ్ ఖైదీగా ప్రజ్వల్ జైలు ఊసలు లెక్కిస్తున్నాడు.

కేసు దర్యాప్తు సమయంలో సిట్ కనుగొన్న విషయాలు విస్తుగొల్పాయి. ప్రజ్వల్ రేవణ్ణ ప్రజాప్రతినిధిగా సమస్యలపై తన దగ్గరకొచ్చే మహిళలపై లైంగికదాడికి ఒడిగట్టాడు. బెదిరించో బలవంతంగానో లోబరుచుకునో లైంగిక దాడులకు బరితెగించాడు. అత్యాచారం చేసిన ప్రతిసారీ తన ఐ-ఫోన్‌లో ఆ దృశ్యాలను తానే రికార్డు చేసుకున్నాడు. అటువంటి రెండు వేలకు పైచిలుకు వీడియోలను దర్యాప్తు సందర్భంగా ప్రజ్వల్ ఫోన్‌లో కనుగొన్నారు. అవి మార్ఫింగ్ వీడియోలుగా, రాజకీయ కుట్రగా ప్రజ్వల్ బుకాయించగా, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వీడియోలను విదేశాలకు పంపి, ఫోరెన్సిక్ పరీక్షలు చేయించి నిజమైనవేనని నిర్ధారించారు. కేవలం 14 మాసాల్లోనే కేసు ఛేదించడం వెనుక దర్యాప్తు అధికారుల కృషి, కోర్టులో వాదనల సందర్భంగా ప్రాసిక్యూషన్ కనబరిచిన చాకచక్యం.. అన్నీ కలిసి ప్రజ్వల్‌ను బోనులో దోషిగా నిలబెట్టాయి. అన్నింటికీ మించినది న్యాయం కోసం, దోషికి శిక్ష పడాలని బాధితురాలు కనబర్చిన పట్టుదల మహిళాలోకానికి స్ఫూర్తినిస్తుంది.

ప్రజ్వల్ రేవణ్ణ సాదాసీదా యువకుడు కాదు. కర్ణాటక రాజకీయాలను శాసిస్తున్న కుటుంబానికి చెందిన మాజీ ఎంపి. తాత దేవెగౌడ మాజీ ప్రధాని, పినతండ్రి కుమారస్వామి కేంద్ర మంత్రి, తండ్రి మాజీ రాష్ట్ర మంత్రి, ప్రస్తుత ఎంఎల్‌ఎ హెచ్‌డి రేవణ్ణ, తల్లి భవానీ గతంలో కార్పొరేటర్, సోదరుడు సూరజ్ ఎంఎల్‌ఎ. అత్యాచార బాధితురాలిని అపహరించిన కేసు ప్రజ్వల్ తల్లి భవానీపైనా, లైంగిక వేధింపుల ఆరోపణల కేసు ప్రజ్వల్ తండ్రి హెచ్‌డి రేవణ్ణపై నమోదయ్యాయంటే బాధితులను ప్రజ్వల్ కుటుంబం తమ రాజకీయ పలుకుబడితో ఏ స్థాయిలో భయభ్రాంతులకు గురి చేసిందో తెలుస్తుంది. ప్రధాని నరేంద్ర మోడీ తరచూ 'బేటీ బచావో, బేటీ పఢావో' అని నినదిస్తూ ఉంటారు. ఎన్‌డిఎ కూటమి పార్టీ జెడిఎస్ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక దాడి కేసులు నమోదైనప్పుడు కనీసమాత్రం స్పందించలేదు. న్యాయస్థానం శిక్ష విధించాక కూడా మోడీ నుంచికాని, ఆయన పార్టీ బిజెపి నుంచికాని ఎలాంటి స్పందన లేదంటే మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారికి మోడీ, బిజెపి మద్దతిచ్చినట్లు భావించాలి. ప్రజ్వల్‌పై ఒక కేసులోనే శిక్ష పడింది. మరిన్ని కేసులు విచారణలో ఉన్నాయి. వాటిలోనూ బాధితులకు న్యాయం జరిగేలా, నిందితునికి శిక్ష పడేలా అన్ని వ్యవస్థలూ పని చేయాలి. రాజకీయ పలుకుబడి, డబ్బు ఉన్న ప్రజ్వల్ పైకోర్టులను ఆశ్రయించే అవకాశం లేకపోలేదు. తప్పించుకోకుండా పోలీసులు, బాధితులు అప్రమత్తంగా ఉండాలి.

సందర్భం

ఏంగెల్స్ 130వ వర్ధంతి

సమాజం ముందుకు సాగేది శ్రామిక ప్రజల శ్రమ వలన. వారు నడిపే రాజకీయ పోరాటాల వలన మాత్రమే.

జననం : 28.11.1820
మరణం : 5.8.1895

విశ్లేషణ

దేశ ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ సుంకాల పెంపు ప్రభావం

వి. రాంభూపాల్

ఆగస్టు 1 నుంచి భారత ఎగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం అదనపు దిగుమతి సుంకం విధించాడు. పెనాల్టీని కూడా విధిస్తామని హెచ్చరిస్తున్నాడు. తన జోక్యం వల్ల కాల్పుల విరమణ జరిగిందని గతంలో పదేపదే చెప్పిన ట్రంప్, ఇప్పుడు రష్యా నుండి భారతదేశం ముడి చమురు దిగుమతి చేసుకోనని తనకు చెప్పినట్లు ప్రకటిస్తున్నాడు. దేశ సార్వభౌమత్వాన్ని అమెరికా అధ్యక్షుడు అగౌరవపరుస్తుంటే, దేశభక్తి తమ పేటెంట్‌లాగా ప్రకటించుకునే కేంద్ర పాలకులు వారి అనుచర మీడియా, సోషల్‌మీడియా బృందాలు మౌన జపం చేస్తున్నాయి. గత ఆరు సంవత్సరాల క్రితం అమెరికాలోని హ్యూస్టన్ లోని ఎన్‌ఆర్‌జి స్టేడియంలో 50 వేల మంది ప్రవాస భారతీయుల సమక్షంలో 'మై ఫ్రెండ్ డొనాల్డ్' అని గంభీరంగా ప్రకటించుకున్న మోడీ ఇప్పుడు నోరు విప్పడంలేదు. మన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని కలిగించే సుంకాల పెంపు గురించి ప్రధాని, నిత్యం ఆయన జపంలో తరించే మన రాష్ట్ర పాలకులకు స్పందించడంలేదు.

అమెరికా అధ్యక్షుడుగా రెండవసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు యావత్తు ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయి. విద్యార్థుల వీసాతో మొదలుపెట్టి, దేశాల మధ్య యుద్ధాలను, కాల్పులను ఆపడం వరకు అన్నీ తానే చేసేస్తున్నాని ట్రంప్ పదేపదే చెబుతున్నారు. సోషలిస్టు వ్యవస్థకు ఎదురుదెబ్బ తగిలిన తర్వాత ప్రపంచంలో తన ఆధిపత్యానికి ఎదురులేదని అమెరికా భావించింది. అయితే ఏ దేశమైనా తమ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తుంది. అందుకే గత కొన్ని సంవత్సరాలుగా అనేక దేశాలు వివిధ కూటములుగా ఏర్పడి అమెరికాతో జోక్యం లేకుండానే వాణిజ్య ఒప్పందాలు చేసుకుటున్నాయి. ఈ పరిణామాలను అమెరికాలోని పాలకులు, కార్పొరేట్ శక్తులు సహించలేకపోతున్నారు. 'అన్నింటా అమెరికాయే ముందు' అనే కాలాన్ని తెస్తానని ఎన్నికల్లో గెలిచిన ట్రంప్ ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నాడు. ఈ వైఖరిని చైనాతో పాటు అమెరికా

పొరుగున వున్న కెనడా, అనేక చిన్న దేశాలు కూడా ప్రశ్నిస్తున్నాయి, ప్రతిఘటిస్తున్నాయి. మన దేశ పాలకులు మాత్రం దేశ ప్రతిష్టను, ఆర్థిక వ్యవస్థను కష్టాలకడలిలోకి నెడుతున్నారు.

డొంక తిరుగుడు వాదనలు

అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై సుమారు నాలుగు నెలలుగా మన దేశ పాలకులు, అధికారులు అమెరికాతో చర్చలు జరిపారు. మోడీతో ట్రంప్‌కు వున్న స్నేహ బంధంతో సానుకూల వాణిజ్య ఒప్పందం కుదరబోతోందని జులై 29 వరకు వివిధ రూపాల్లో ప్రచారం చేసుకున్నారు. ట్రంప్ కూడా ఇదే భావం కలిగించారు. అయితే జులై 30న 25 శాతం సుంకాన్ని పెంచుతూ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. కొన్ని దశాబ్దాలుగా ప్రపంచంలోని నిపుణులను చేరదీసి, శాస్త్ర పరిజ్ఞానం ద్వారా తక్కువ ఖర్చుతో సరుకులు ఉత్పత్తి చేసి, ప్రపంచమంతా అమ్ముకుని మదించిన అమెరికా కంపెనీల ముందు వందల సంవత్సరాల వలస పీడన నుండి విముక్తి పొందిన దేశాల కంపెనీల సరుకులు తట్టుకోగలవా? అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ దేశీయ కంపెనీలను కాపాడుకునేందుకు అనేక చట్టాలను రూపొందించుకుని సుంకాల వ్యత్యాసం పాటిస్తున్నాయి. ప్రపంచీకరణ దొంగ జపంతో ఈ దేశాల్లోకి దర్జాగా జొరబడిన అగ్రరాజ్యాల కంపెనీలు ఇప్పుడు పన్నుల సమానత్వం గురించి మాట్లాడుతున్నాయి. మన దేశంలోకి విదేశాల నుంచి వచ్చే సరుకులపై సగటున 17 శాతం దిగుమతి సుంకాన్ని ప్రభుత్వం విధిస్తోంది. అమెరికా లోకి దిగుమతి అయ్యే విదేశీ సరుకులపై ట్రంప్ రెండవసారి అధికారం చేపట్టే వరకు సగటున 3.3 శాతమే దిగుమతి సుంకాన్ని విధించేది. మా మీద మీరు ఎంత పన్ను వేస్తే మేము అంతే పన్ను వేస్తాం అని ట్రంప్ అంటున్నాడు. వినడానికి ఈ వాదన ఇంపుగా వున్నా దీని అసలు ఉద్దేశం మన వ్యవసాయరంగాన్ని కబళించడం.

గత రెండు నెలలుగా అమెరికా మన దేశంతో 5 విడతలుగా ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు జరిపింది. ఈ చర్చల్లో భారత్‌లోని వ్యవసాయ, డెయిరీ రంగాలలోకి తమ కంపెనీలకు తలుపులు తెరవాలని అమెరికా డిమాండ్ చేయడం కీలకమైన అంశం. మన పాలకులకు కూడా రైతుల వ్యవసాయాన్ని కాపాడాలనే చిత్తశుద్ధి లేదు కాబట్టే గతంలో మూడు వ్యవసాయ నల్లచట్టాలు తెచ్చారు. దేశీయ కార్పొరేట్లకు అప్పగించాలనుకుంటున్న వ్యవసాయాన్ని అమెరికా కోరుకోవడంతో పాలకులు సందిగ్ధంలో పడ్డారు. కోట్లాది మంది జీవనోపాధితో ముడిపడిన ఈ రంగాల్లోకి అమెరికా కంపెనీలకు నేరుగా అనుమతి ఇస్తే రాజ్యాధికారానికి వచ్చే ముప్పు బిజెపి నేతలను కలవరపెడుతున్నట్లు వుంది.

"భారతదేశ వస్త్ర ఎగుమతుల్లో 28 శాతం అమెరికాకు వెళుతున్నాయి. అమెరికా సుంకాల పెంపువల్ల ఈ ఎగుమతులు తగ్గిపోతాయి. ఫలితంగా పత్తి ధరలు తగ్గిపోతాయి. ఇప్పటికే పత్తి రైతులు గిట్టుబాటు ధరల కోసం రోడ్డు ఎక్కుతున్నారు. ఈ సుంకాల పెంపువల్ల పత్తి సాగుపై తీవ్ర ప్రభావం పడుతుంది. భారతదేశ ఫార్మా ఎగుమతుల్లో 40 శాతం వాటా అమెరికాదే. 2025 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అమెరికాకు రూ.85 వేల కోట్ల విలువైన మందుల ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. ఈ పన్నుల పెంపు వల్ల మందుల పరిశ్రమలు సంక్షోభంలో పడిపోతాయి. కార్మికులు ఉపాధి కోల్పోతారు."

సుంకాల పెంపు ప్రభావం

భారతదేశ వస్త్ర ఎగుమతుల్లో 28 శాతం అమెరికాకు వెళుతున్నాయి. అమెరికా సుంకాల పెంపువల్ల ఈ ఎగుమతులు తగ్గిపోతాయి. ఫలితంగా పత్తి ధరలు తగ్గిపోతాయి. ఇప్పటికే పత్తి రైతులు గిట్టుబాటు ధరల కోసం రోడ్డు ఎక్కుతున్నారు. ఈ సుంకాల పెంపువల్ల పత్తి సాగుపై తీవ్ర ప్రభావం పడుతుంది. భారతదేశ ఫార్మా ఎగుమతుల్లో 40 శాతం వాటా అమెరికాదే. 2025 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అమెరికాకు రూ.85 వేల కోట్ల విలువైన మందుల ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. ఈ పన్నుల పెంపు వల్ల మందుల పరిశ్రమలు సంక్షోభంలో పడిపోతాయి. కార్మికులు ఉపాధి కోల్పోతారు. మన రాష్ట్రంలోని అనకాపల్లి, విశాఖ, తిరుపతి లాంటి ప్రాంతాల్లో వేలాది ఎకరాలను ఈ మందుల కంపెనీలకు ప్రభుత్వం ఇచ్చింది. ఇప్పుడు ఈ పరిశ్రమలు తీవ్ర పోటీని ఎదుర్కోవలసి వస్తుంది. భారతదేశంలో తయారవుతున్న వాహన విడిభాగాల్లో 29.1 శాతం 2024లో రూ.19 వేల కోట్ల విలువైన వాహన విడిభాగాలు అమెరికాకు ఎగుమతి అయ్యాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి అమెరికాకు రూ.54 వేల కోట్ల విలువైన స్టీల్, స్టీల్ ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. ప్రస్తుత సుంకాల పెంపుదల వల్ల వీటి ఎగుమతి ఖర్చులు బాగా పెరుగుతాయి. దీంతో మన దేశంలోని వాహన విడిభాగాలు, స్టీల్, అల్యూమినియం కంపెనీలు మూత పడడం, వేతనాల కోత, పనిగంటల పెంపు లాంటి కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడే అవకాశాలు వున్నాయి. దేశంలో తయారవుతున్న సోలార్ ప్లేట్స్‌లో అత్యధిక భాగం 99 శాతం అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. గ్రీన్ ఎనర్జీ పేరుతో వేలాది ఎకరాలను సోలార్ కంపెనీలకు అప్పగిస్తున్న మన రాష్ట్ర ప్రభుత్వం అమెరికా పన్నుల పెంపు వల్ల ఈ కంపెనీలకు ఆర్డర్లు తగ్గితే, లీజుకు భూములు ఇచ్చిన రైతుల పరిస్థితి ఏమిటో ఆలోచించాలి. 2024 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి జరిగిన ఐటీ (సాఫ్ట్‌వేర్) సర్వీసుల ఎగుమతుల్లో 54 శాతం వాటా అమెరికాదే. ఇన్ఫోసిస్, టిసిఎస్, విప్రో లాంటి దిగ్గజ పెద్ద కంపెనీలతో పాటు వేలాది చిన్న కంపెనీలు అమెరికాకు సాఫ్ట్‌వేర్ సేవలను అందిస్తున్నాయి. ఇప్పటికే ఈ రంగంలో వేతనాల కుదింపు, ఉద్యోగుల తొలగింపు కొనసాగుతుంది. అమెరికా ఐటి కంపెనీల్లో భారతీయులకు ఉద్యోగాలు ఇవ్వొద్దని ట్రంప్ బెదిరిస్తున్నాడు. ఈ సుంకాల పెంపు ప్రభావం ఈ రంగంపై తీవ్రంగా వుండబోతుంది.

వీటన్నిటి వల్ల దేశ స్థూల ఉత్పత్తి తగ్గిపోతుంది. గతంలో వేసిన అంచనాలకు భిన్నంగా ఈ సంవత్సరం 6.2 శాతం మాత్రమే అభివృద్ధి వుంటుందని నిపుణులు ప్రకటిస్తున్నారు. ఇప్పుడు నిరుద్యోగం మరింత పెరుగుతుంది. ప్రజల కొనుగోలు తగ్గిపోతుంది.

మరికొన్ని రంగాలపై

మన దేశ ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై ప్రస్తుతం అమెరికా 15 శాతం దిగుమతి సుంకం విధిస్తోంది. ఇది సగటున 30 శాతానికి పెరుగుతుంది. భారత వస్త్రాలపై 12 శాతం నుంచి 37 శాతానికి, డెయిరీ ఉత్పత్తులపై 188 శాతం, పండ్లు, కూరగాయలపై 132 శాతం పెరుగుతాయి. కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలపై 53 శాతం, తృణధాన్యాలపై 193 శాతం, నూనె విత్తనాలు, నూనెలపై 164 శాతం, మద్యం, పొగాకుపై 150 శాతం, ఖనిజాలు, లోహాలపై 187 శాతం, రసాయనాలపై 56 శాతం సుంకాలను అమెరికా ఇప్పటికే విధిస్తోంది.

ఆయిల్‌పై పెత్తనం కోసం

ఇరాన్‌తో చమురు, పెట్రో రసాయన ఉత్పత్తుల లావాదేవీల్లో మన దేశం పాల్గొన్నదనే ఆరోపణలతో ఆరు ప్రముఖ భారతీయ కంపెనీలపై అమెరికా ఆర్థిక ఆంక్షలు విధించింది. ప్రపంచవ్యాప్తంగా 20 ఆయిల్ కంపెనీలపై ఆంక్షలు విధించగా అందులో మన దేశానివి ఆరు ఉన్నాయి. ఇరాన్ చమురు వ్యాపారాన్ని అడ్డుకునేందుకు 'మ్యాక్సిమమ్ ప్రెజర్ క్యాంపెయిన్'ను అమెరికా చేపట్టింది. ఇరాన్- భారత్ మధ్య చారిత్రక వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. 2019 వరకు ఇరాన్ నుంచి భారత్ భారీగా ఇంధనాన్ని దిగుమతి చేసుకునేది. అయితే ఆ ఏడాది ఇరాన్ పై అమెరికా వాణిజ్య ఆంక్షలు విధించింది. అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గి చౌకగా దొరికే ఇరాన్ నుండి చమురు దిగుమతులను గణనీయంగా తగ్గించుకున్నాము. ఇప్పుడు రష్యా నుండి చమురు దిగుమతులు చేసుకోవద్దని ట్రంప్ బెదిరిస్తున్నాడు. ఇందుకు మన దేశ పాలకులు అంగీకరించినట్లు ఆయన తన ట్వీట్‌లో పెట్టినా మన పాలకుల నుండి తీవ్ర స్పందనలేదు.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

"గ్రీన్ ఎనర్జీ పేరుతో వేలాది ఎకరాలను సోలార్ కంపెనీలకు అప్పగిస్తున్న మన రాష్ట్ర ప్రభుత్వం అమెరికా పన్నుల పెంపు వల్ల ఈ కంపెనీలకు ఆర్డర్లు తగ్గితే, లీజుకు భూములు ఇచ్చిన రైతుల పరిస్థితి ఏమిటో ఆలోచించాలి. 2024 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి జరిగిన ఐటీ (సాఫ్ట్‌వేర్) సర్వీసుల ఎగుమతుల్లో 54 శాతం వాటా అమెరికాదే. ఇన్ఫోసిస్, టిసిఎస్, విప్రో లాంటి దిగ్గజ పెద్ద కంపెనీలతో పాటు వేలాది చిన్న కంపెనీలు అమెరికాకు సాఫ్ట్‌వేర్ సేవలను అందిస్తున్నాయి. ఇప్పటికే ఈ రంగంలో వేతనాల కుదింపు, ఉద్యోగుల తొలగింపు కొనసాగుతుంది. అమెరికా ఐటి కంపెనీల్లో భారతీయులకు ఉద్యోగాలు ఇవ్వొద్దని ట్రంప్ బెదిరిస్తున్నాడు. ఈ సుంకాల పెంపు ప్రభావం ఈ రంగంపై తీవ్రంగా వుండబోతుంది."

విమర్శ

పైలట్ల మీద నెపం వేసే ప్రయత్నం

రఘు

జూన్ 11న అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం ఎ.ఐ-171 కూలిపోయిన ఘోర విషాదాంతంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఎ.ఎ.ఐ.బి) నిర్వహించిన విచారణ ప్రాథమిక నివేదికను జులై 11 అర్ధరాత్రి వెల్లడించింది.

ప్రాథమిక నివేదిక ప్రమాద దుర్ఘటనకు దారితీసిన పరిస్థితులను వివరిస్తూ అందుబాటులో ఉన్న వాస్తవాలను వెల్లడించాలేతప్ప తుది నిర్ణయాన్ని ప్రకటించకూడదు. ప్రమాద ఘటనకు సంబంధించి మీడియాలో సహజంగా చలామణీ అయ్యే ఊహాగానాలు, కుట్ర సిద్ధాంతాలను వాస్తవాల ఆధారంగా నిలవరించడం ప్రాథమిక నివేదిక లక్ష్యంగా ఉంటుంది. కానీ అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై వెలువరించిన ప్రాథమిక నివేదిక తనకు అందుబాటులో ఉన్న కీలకమైన సమాచారాన్ని తొక్కి పట్టి ప్రమాదానికి ఫలనా కారణం అయివుండవచ్చుని భావించేలా కొద్దిపాటి సమాచారాన్ని మాత్రమే వెల్లడించింది. సరికొత్త ఊహాగానాలకు తెరలేపింది. కీలకమైన అనేక ప్రశ్నలు ఇప్పటికీ ప్రశ్నలుగానే మిగిలి ఉన్నాయి. విమాన ప్రమాదానికి పైలట్ల తప్పిదం కారణమై ఉండొచ్చుని అనుమానాలు రేకెత్తే రీతిలో ప్రాథమిక నివేదిక వివరాలు వెల్లడించడం అత్యంత దురదృష్టకరం, గర్హనీయం. ప్రమాదంలో ఇద్దరు పైలట్లు మరణించిన నేపథ్యంలో వాళ్ళు ఎలాగూ తమ వాదన వినిపించలేరు కాబట్టి నెపం వారి మీదకి నెట్టి పైలట్లను బలిపశువులు చెయ్యాలనే ఉద్దేశం కనబడుతుంది ఈ ప్రాథమిక నివేదికలో. ప్రమాదానికిగల ఇతరత్రా అవకాశాలు అన్నీ నిర్దిష్టంగా కాదని తేలితే తప్ప పైలట్‌లను బాధ్యులుగా భావించలేం. కానీ ప్రాథమిక నివేదిక ఈ పని సమర్థవంతంగా చేయలేదు.

తక్షణ కారణం

విమాన ప్రమాదానికి రెండు ఇంజన్ల వైఫల్యమే కారణమని ఎ.ఎ.ఐ.బి. ప్రాథమిక నివేదిక వెల్లడించింది. కానీ ఒకేసారి రెండు ఇంజన్లు విఫలం అవడం అనేది బహు అరుదైన సందర్భం. అదీగాక అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి విమానం గాల్లోకి ఎగిరి కూలిపోయేంత వరకు అందుబాటులో ఉన్న వీడియోలు చూస్తుంటే ఎ.ఎ.ఐ.బి చెబుతున్న రెండు ఇంజన్ల వైఫల్యం కారణం కాదనిపిస్తుంది. ప్రమాదం సంభవించడానికి ముందు క్షణాల్లో ఫ్యూజ్‌లేజ్ కింద ఉన్న 'రామ్ ఎయిర్ టర్బైన్'ను పనిలో పెట్టడం స్పష్టంగా కనబడుతుంది. కాబట్టి 'పవర్ వైఫల్యం గానీ, ఎలక్ట్రికల్ వైఫల్యంగానీ ప్రమాదానికి కారణం కావచ్చు అనిపిస్తుంది. 'ఫ్లాప్'లు పని చెయ్యడం, ఇంధన కల్తీ లేదన్న అంశాలను ప్రాథమిక నివేదిక కూడా నిర్ధారిస్తుంది కాబట్టి ఇవి కూడా ప్రమాద కారణాలు కావని స్పష్టం అవుతున్నది.

విమానం గాల్లోకి లేచిన (టేకాఫ్) కొద్ది క్షణాలకే రెండు ఇంజన్లూ పని చెయ్యకుండా పోయాయని ప్రాథమిక నివేదిక వెల్లడించింది. విమానంలోని రెండు ఇంధన స్విచ్‌లు అకస్మాత్తుగా 'రన్' నుండి 'కటాఫ్'కు మారిపోయాయని నివేదికలో వివరించారు (ఈ 'మారిపోయాయి' అనే పదం చాలా చిత్రమైనది).

ఇదిలా ఉంచితే అసలు పైలట్, కో-పైలట్‌ల మధ్య నడిచిన సంభాషణ అంతా రికార్డయి ఉంటుంది. కాబట్టి 'స్విచ్ కట్టేశావా' 'నేను కట్టేయలేదు' అన్న ప్రశ్నలకు ముందూ, తర్వాత వారిద్దరి మధ్యన సాగిన సంభాషణ మొత్తాన్ని ఎ.ఎ.ఐ.బి. నివేదిక ఎందుకు పొందుపరచలేదన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. విమాన ప్రమాద సంఘటనల సందర్భంగా పైలట్, కో-పైలట్‌ల మధ్య సాగిన సంభాషణలను రికార్డర్ నుండి విని పూర్తిగా గానీ, పాక్షికంగా గానీ ప్రాథమిక నివేదికలో రాత పూర్వకంగా పొందు పరుస్తారు. కానీ ఎ.ఎ.ఐ.బి ఆ పని చెయ్యలేదు.

నిజంగానే ఈ ప్రమాదానికి పైలట్లు బాధ్యులై ఉంటే పౌర విమానయాన సంస్థ డైరెక్టర్ జనరల్ అన్ని భారతీయ విమానాల 'ఇంధన స్విచ్‌'ల తనిఖీ కోసం ఎందుకు ఆదేశించినట్లు? బోయింగ్ విమానాలు నడుపుతున్న దక్షిణ కొరియా, జపాన్, ఇతిహాద్ విమానయాన సంస్థలు కూడా ఇదే విధమైన తనిఖీలకు ఎందుకు ఆదేశించినట్లు? అహ్మదాబాద్‌లో విమానం నేల కూలడానికి ముందున్న చివరి సెకను వరకు జరిగిన ప్రధాన ఘటనలన్నింటినీ పేర్కొన్న ఎఎఐబి ప్రాథమిక నివేదిక ఇతర ముఖ్యాంశాలను ఎందుకు విస్మరించినట్లు?

విమానం 'టేకాఫ్' తీసుకునే సమయంలో పైలట్లు చేపట్టే అనేకానేక పనుల మధ్య రెండు ఇంధన స్విచ్‌లను ఒకదాని వెంట ఒకటిగా కేవలం 'ఒక్క సెకను'లో 'రన్' నుండి 'కటాఫ్'కి మార్చడం అసాధ్యం అని అనుభవజ్ఞులైన విమానయాన భద్రతా నిపుణుల నొక్కి చెబుతున్నారు. ఇంజన్‌లకు ఇంధన సరఫరా ఖచ్చితంగా ఏ సమయంలో ఆగిపోయింది అని ఫ్లైట్ రికార్డర్‌లో నమోదైన అంశాన్ని ఎఎఐబి ప్రాథమిక నివేదికలో వెల్లడించలేదు. కానీ ఇంధన స్విచ్‌లు 'కటాఫ్' అయ్యాయని మాత్రం పేర్కొన్నది, అది కూడా ఏ సమయానికి అనేది బయట పెట్టలేదు. అలాగే 'రామ్ ఎయిర్ టర్బైన్‌లను ఎప్పుడు పనిలో పెట్టారనే అంశం గురించి ప్రాథమిక నివేదికలో పేర్కొనకపోవడం సందేహాలకు తావిస్తున్నది. విమానం 'టేకాఫ్' అయిన వెంటనే 'రామ్ ఎయిర్ టర్బైన్‌లు పనిచెయ్యడం ప్రారంభించాయని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు కానీ ఇవి ఆటోమేటిక్‌గా పని చేశాయా లేక పైలట్‌లు అవి పనిచేసేలా చేశారా అన్నది నివేదికలో వివరించలేదు. ఇది స్పష్టమయితే విమాన ప్రమాదం ఇంధన కారణంగా జరిగిందా లేక ఎలక్ట్రికల్ వైఫల్యం కారణంగా జరిగిందా అనే విషయమై స్పష్టత వచ్చేది. చాలా మీడియా సంస్థలు "ఊపందడం లేదు', 'పైకి లేవడం లేదు', 'నేలకి జారి పోతున్నాం' అని పైలట్లు ఒకరితో మరొకరు అనుకున్నారని వెల్లడించాయి. ఇది ఖచ్చితంగా ఎఎఐబి ప్రాథమిక నివేదిక లోని సమాచారమే. కావాలని ఎవరో ముందుగా మీడియాకు 'లీకు' చేశారు. ప్రాథమిక నివేదిక ఇంత దాగుడుమూతల వ్యవహారంగా సాగడం ప్రాథమిక నివేదిక విశ్వసనీయతను దెబ్బతీస్తున్నది.

ప్రత్యామ్నాయ వివరణలు

అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా 171 విమానం కూలిపోవడానికి ప్రధానంగా మూడు కారణాలు ఉండి ఉండొచ్చు. బోయింగ్ సంస్థకు చెందిన ఈ 787-8 తరహా విమానాల తయారీలో లోపం, వీటి పని తీరులో లోపాలు ఈ విమానాలకు జనరల్ ఎలక్ట్రిక్ సంస్థ అందించే జన్‌ఎక్స్-1 బి ఇంజన్‌లో లోపాలు...ఈ మూడు అంశాల గురించి ప్రాథమిక నివేదికలో ఎలాంటి విచారణ చేపట్టిన దాఖలా లేదు.

జనరల్ ఎలక్ట్రిక్ సంస్థ తయారు చేసే బోయింగ్ విమాన ఇంజన్లలోని ఎలక్ట్రానిక్ కంట్రోల్ యూనిట్‌లో అమర్చే ఎంఎన్-4 మైక్రో ప్రాసెసర్లతో సమస్యలున్నాయని

"ప్రాథమిక నివేదిక ప్రమాద దుర్ఘటనకు దారితీసిన పరిస్థితులను వివరిస్తూ అందుబాటులో ఉన్న వాస్తవాలను వెల్లడించాలేతప్ప తుది నిర్ణయాన్ని ప్రకటించకూడదు. ప్రమాద ఘటనకు సంబంధించి మీడియాలో సహజంగా చలామణీ అయ్యే ఊహాగానాలు, కుట్ర సిద్ధాంతాలను వాస్తవాల ఆధారంగా నిలవరించడం ప్రాథమిక నివేదిక లక్ష్యంగా ఉంటుంది. కానీ అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై వెలువరించిన ప్రాథమిక నివేదిక తనకు అందుబాటులో ఉన్న కీలకమైన సమాచారాన్ని తొక్కి పట్టి ప్రమాదానికి ఫలనా కారణం అయివుండవచ్చుని భావించేలా కొద్దిపాటి సమాచారాన్ని మాత్రమే వెల్లడించింది. సరికొత్త ఊహాగానాలకు తెరలేపింది. కీలకమైన అనేక ప్రశ్నలు ఇప్పటికీ ప్రశ్నలుగానే మిగిలి ఉన్నాయి."

అనుభవజ్ఞులైన పైలట్లు అనేకమంది చెబుతున్నారు. ఇది ఇంజన్‌లో మెదడులా పనిచేస్తుంది. పైలట్ల ప్రమేయం లేకుండా ఆటోమేటిగ్గా అనేక పనులు చేయడంలో కీలకంగా ఉంటుంది. అమెరికా రక్షణ నియంత్రణా సంస్థ అయిన ఫెడరల్ పౌర విమానయాన సంస్థ (ఎఫ్‌ఎఎ) బోయింగ్ జనరల్ ఎలక్ట్రిక్ (జిఇ) సంస్థలు బోయింగ్ విమాన ఇంజన్లలో వినియోగించే ఎంఎన్-4 ప్రాసెసర్లు సమస్యాత్మకంగా ఉన్నాయి కాబట్టి వీటిని మార్చమని 2021లోనే ఆదేశాలిచ్చింది. బోయింగ్ జిఇ సంస్థలు ఇంజన్లలో ఈ మార్పు చేసిందీ లేనిదీ నిర్ధారించలేదు. ప్రమాదం సంభవించడానికి ఇది ఒక కారణం కావొచ్చు.

ఇక రెండో కారణం విషయానికి వస్తే గ్రౌండ్ ఎయిర్ సెన్సార్లు, విమాన చక్రాల మీద బరువు తెలిపే సెన్సార్లు, ఇతరత్రా అనేక కంట్రోల్ వ్యవస్థలు డిజిటల్ ఇంజన్ కంట్రోల్ వ్యవస్థతో పూర్తిగా అనుసంధానించబడి ఉంటాయి. ఇది ఇంజన్ స్వతంత్రంగా పనిచేసేందుకు తోడ్పడుతుంది.

విమానం గాల్లోకి లేవగానే ఈ సెన్సార్లు 'గ్రౌండ్' నుండి

'ఎయిర్'కి మారాయి. అయితే రెండు సెకన్ల తర్వాత ఇంధన స్విచ్‌లు 'రన్' నుండి 'కటాఫ్'కి మారాయని ప్రాథమిక నివేదికలో వివరించారు. అంటే 'డిజిటల్ ఇంజన్ కంట్రోల్' వ్యవస్థకు తప్పుడు సంకేతాలు వెళ్ళి విమానం గాల్లోకి ఎగిరినా ఇంకా గ్రౌండ్ మీదే ఉన్నట్లు పరిగణించి ఆటోమేటిగ్గా ఇంజన్లకు ఇంధన సరఫరా జరగకుండా ఆపేసి ఉండాలి. కాబట్టి ప్రాథమిక నివేదిక కాక్‌పిట్‌లో ఇంధన స్విచ్‌లు రన్ నుండి కటాఫ్‌కి మారిపోయాయన్న ఒక్క అంశం మీదనే కాకుండా ఫ్లైట్ రికార్డర్‌లో నమోదైన పూర్తి సమాచారాన్ని నివేదిక వెల్లడించి ఉంటే ప్రమాదానికి గల కారణాలు పక్కాగా తెలిసి ఉండేది. అలాగే విమాన చక్రాల మీద మోపిన బరువును తెలియచెప్పే సెన్సార్లు ల్యాండింగ్ గేర్ తదితర అంశాల మీద పనిచేస్తాయి. వీటి పనితీరులో లోపాలు తలెత్తిన విమాన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుంది. అహ్మదాబాద్‌లో కూలిపోయి కాలిపోయిన విమాన దుర్ఘటనలో ఇలాంటి పొరపాట్లు దొర్లి ఉండొచ్చు.

వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం ముందుగా ఎఎఐబిని పక్కన పెట్టి సొంతంగా విచారణ చేపట్టాలనుకున్నది. కానీ సర్వే సర్వత్రా విమర్శలు వెల్లువెత్తడంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. కానీ ఎఎఐబి విచారణ నివేదికను అదృశ్య హస్తం ఏదో నియంత్రించినట్లు స్పష్టమవుతుంది. ఎయిర్ ఇండియాను స్వాధీనం చేసుకున్న టాటా సంస్థ సహా పౌర విమానయాన సంస్థలన్నీ ప్రయాణికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాల్సిన తక్షణ అవసరం కనబడుతుంది. పౌర విమానయానం డైరెక్టర్ జనరల్ సంస్థ ప్రయాణికుల భద్రత దృష్ట్యా వాణిజ్య, రాజకీయ వర్గాల ప్రయోజనాలకు ఒత్తిళ్లకు లొంగకుండా వెన్నెముక నిటారుగా చేసుకుని పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న మన దేశ విమానయాన రంగం ఎదురుదెబ్బ తినే అవకాశం ఉంది. ★

తగ్గుతున్న సాగు భూములు

- నాలుగేళ్లలో వ్యవసాయేతర అవసరాలకు 1.19 లక్షల ఎకరాల మార్పిడి
- గుంటూరు జిల్లాలో పెరుగుతున్న రియల్ ఎస్టేట్

కంతేరు వద్ద సాగు భూముల్లో వెంచర్లు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు జిల్లాలో సాగు భూమి గణనీయంగా తగ్గిపోతోంది. వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా వచ్చే సంపదకు గండిపడుతోంది. ఆహార, పప్పుధాన్యాలతోపాటు వాణిజ్య పంటలకు ప్రసిద్ధి చెందిన ఈ జిల్లాలో వ్యవసాయ భూములు వ్యవసాయేతర అవసరాలకు వినియోగించే ప్రక్రియ వేగంగా జరుగుతోంది. దీంతో, ఈ భూములపై ఆధారపడిన వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులకు ఉపాధి లేకుండాపోతోంది. 2015లో అమరావతి రాజధాని నిర్మాణం ప్రారంభమైన తర్వాత 29 గ్రామాల్లో 51 వేల ఎకరాల్లో సాగు నిలిచిపోయింది. ఇందులో రైతుల నుంచి ప్రభుత్వం 34 వేల ఎకరాలు భూ సమీకరణ ద్వారా సిఆర్‌డిఎ తీసుకుంది. మరో 17 వేల ఎకరాల వరకు ప్రభుత్వ భూములు, వివిధ తరగతులకు కేటాయించి అసైన్డ్, ఇతర భూములు ఉన్నాయి. మొత్తం 51 వేల ఎకరాల్లో వ్యవసాయం ఉపసంహరణ జరిగింది. 2015 నుంచి 2019 వరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో మరో లక్ష ఎకరాల్లో వ్యవసాయ భూమి ఇతర అవసరాలకు మళ్లించారు. ప్రధానంగా రియల్ ఎస్టేట్ రంగం ఇందులో కీలకంగా ఉంది. 2019 నుంచి 2024 వరకు వైసిపి ప్రభుత్వ హయాంలో రాజధాని నిర్మాణం నిలిచిపోయింది. అయినా, భూముల విక్రయాలు కొంత మేరకు కొనసాగాయి. 2022లో జిల్లాల పునర్విభజన తర్వాత విభజిత గుంటూరు జిల్లాలో మొత్తం 3.30 లక్షల ఎకరాల విస్తీర్ణంలో భూమి సాగవుతుందని అధికారులు అంచనా వేశారు. ఆ తర్వాత ఈ విస్తీర్ణం క్రమంగా తగ్గుతూ వచ్చింది. 2023లో 2,54,742 ఎకరాలకు తగ్గింది. 2024లో సాగు విస్తీర్ణం 2,41,462 ఎకరాలకు పడిపోయింది. ప్రస్తుత సంవత్సరంలో 2,11,368 ఎకరాల విస్తీర్ణంలో సాగు అవుతుందని అధికారులు అంచనా వేశారు. 2022లో 3.30 లక్షల ఎకరాల్లో ఉన్న సాగు విస్తీర్ణం నాలుగు ఏళ్లలో 2,11,368 ఎకరాలకు తగ్గింది. అంటే దాదాపు 1.19 లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. 2014 నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లాలో 15 లక్షల ఎకరాల సాగు భూమి ఉండగా, రాజధాని ఏర్పడిన తరువాత 13 లక్షల ఎకరాలకు తగ్గింది. జిల్లాల పునర్విభజన తర్వాత విభజిత గుంటూరు జిల్లాలో రాజధాని పూర్తిగా ఉండడం వల్ల వ్యవసాయ ఉపసంహరణ ప్రక్రియ వేగంగా జరుగుతోంది. రాజధాని విస్తరణలో భాగంగా మరో 44 వేల ఎకరాల భూములను భూ సమీకరణలో తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించడంతో సాగు భూములపై ఈ ప్రభావం మరింత తీవ్రంగా పడనుంది.

ప్రధానంగా ప్రభుత్వం సమీకరణ ద్వారా తీసుకునే గ్రామాలతో పాటు పరిసర గ్రామాల్లో కూడా రైతుల నుంచి భూముల కొనుగోలుకు రియల్టర్లు ముందుకు వచ్చారు. కొంతమంది రైతులు స్వచ్ఛందంగా వ్యవసాయం నిలిపివేసి తమ భూముల అభివృద్ధికి రియల్టర్లకు అప్పగిస్తున్నారు. సాగు భూముల్లో వ్యవసాయం నిలిచిపోవడంతో వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. కౌలు రైతులకు సాగుకు భూములు తగ్గిపోతుండడంతో వారికి కూడా ఉపాధి కరువవుతోంది. ఇప్పటికే రాజధాని గ్రామాల్లో 51 వేల ఎకరాల్లో వ్యవసాయం ఉపసంహరణ వల్ల ఉపాధి కోల్పోయిన భూమిలేని నిరుపేదలు దాదాపు 18,500 మందికి నెలకు రూ.5 వేల చొప్పున ప్రభుత్వం పింఛను ఇస్తోంది. కానీ, రాజధాని బయట గ్రామాల్లో భూ మార్పిడి వల్ల నష్టపోతున్న వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు పొట్ట చేత పట్టుకుని ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు.

బిఎన్‌పి పరిబాస్ నుంచి గోల్డ్ ఈటిఎఫ్ ఫండ్

ముంబయి : బరోడా బిఎన్‌పి పరిబాస్ అసెట్ మేనేజ్‌మెంట్ ఇండియా తాజాగా బరోడా బిఎన్‌పి పరిబాస్ గోల్డ్ ఈటిఎఫ్ ఫండ్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపింది. ఈ నూతన మ్యూచువల్ ఫండ్ ఆగస్టు 4 నుంచి 14 వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. ఇది తక్కువ అస్థిరత, అధిక లిక్విడిటీతో బంగారంలో పెట్టుబడికి సరళమైన, తక్కువ ఖర్చుతో కూడిన మార్గాన్ని అందిస్తుందని ఆ సంస్థ తెలిపింది. 15 రోజులలోపు యూనిట్ల విక్రయం లేదా మార్పిడికి 1 శాతం ఎగ్జిట్ లోడ్ ఉంటుందని.. తర్వాత ఎటువంటి ఛార్జీ లేదని పింపుల్ పేర్కొన్నారు.

స్టింగ్ మెటావర్స్‌కు రూ.18 కోట్ల లాభాలు

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో స్టింగ్ మెటావర్స్ నికర లాభాలు 240 శాతం పెరిగి రూ.18.29 కోట్లుగా నమోదయ్యాయని ఆ సంస్థ పేర్కొంది. ఈ వెబ్3 గేమింగ్ కంపెనీ రెవెన్యూ 298 శాతం వృద్ధితో రూ.199.14 కోట్లుగా చోటు చేసుకుందని ఆ కంపెనీ తెలిపింది.

జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

JM FINANCIAL

కార్పొరేట్ గుర్తింపు నంబరు: యు67190ఎంహెచ్2007పిఎల్‌సి74287
రిజిస్టర్డు ఆఫీసు: 7వ అంతస్తు, సినెర్జీ, అప్పాసాహెబ్ మరాఠే మార్గ్, ప్రభాదేవి, ముంబయి-400025, టెలి: +91 22 6630 3030, ఫ్యాక్స్: +91 22 6630 3232, www.jmfinancialarc.com
సంప్రదించాల్సిన వ్యక్తి: 1. రమణారావు-9849271633. , 2. చందన్ శేఖల్‌కర్- 9820407168, 3. సింధుజా పిళ్లై- 022-6224 1676.

ఇ-వేలం అమ్మకం ప్రకటన- ప్రత్యామ్నాయ అమ్మకం

పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో దీవాన్ హౌసింగ్ & ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్) జెఎంఎఫ్ఎఆర్‌సి-అరణ్య-ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యం మేరకు వ్యవహరిస్తూ, జెఎంఎఫ్ఎఆర్‌సి (జెఎం)(ఇందు అసైనీగా పేర్కొనబడును) అసైన్‌మెంట్ అగ్రిమెంట్ పేరున తేది: మార్చి 29, 2023 (""ది అసైన్‌మెంట్ అగ్రిమెంట్" ఆధారంగా ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("సార్ఫసీ యాక్ట్") యొక్క సెక్షన్ 5(1)(బి) క్రింద దానిపై హక్కులు, టైటిల్ మరియు దానిపై ఆసక్తితోపాటు దానికి దిగువ చూపిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ క్రియేటెడ్‌తోపాటు రుణంను (దిగువ పేర్కొన్న రుణాలుతోసహా) పొందుటలో అసైన్‌చేశారు. ఇది గమనించాల్సింది ఏమనగా, అసైన్‌మెంట్/ సర్వీస్ అగ్రిమెంట్ ఆధారంగా అన్ని ఆపరేషనల్& ప్రొసీజర్స్ ప్రక్రియలన్నింటి సదుపాయంకు సర్వీస్ ప్రొవైడర్/ కలెక్షన్ ఏజెంట్‌గా వ్యవహించుటకు పిసిహెచ్ఎఫ్ఎల్ అధికారాలు కల్పిస్తున్నారు మరియు నియమించబడినారు.
సార్ఫసీ యాక్ట్, 2002 క్రింద సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచే రుణగ్రహీతలు నుండి బకాయి మొత్తాలను రికవరీచేయుటకు కొరకు ఇందు దిగువ పేర్కొనబడిన సెక్యూర్డ్ అసెట్ స్వాధీనం అనుసరించి, భౌతిక స్వాధీనంలో ఉన్న ఇందు దిగువ వివరించినట్లుగా స్థిరాస్తి కొనుగోలు కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన ఆఫర్లను కోరబడుచున్నవి. వివరాలు ఏవైతే దిగువ ఇవ్వబడినవి:

రుణం కోడ్/బ్రాంచి రుణగ్రహీతలు సహ-రుణగ్రహీతలు/ హామీదారులు	డిమాండ్ నోటీసు తేది& మొత్తాలు	ఆస్తి చిరునామా- ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు డిపాజిట్/ ఇఎండి (ఆర్‌పి యొక్క 10%)	బకాయి మొత్తాలు (28.07.2025)
లోన్ కోడ్ నం.: 02400006375, విజయవాడ (బ్రాంచి), శివరామకృష్ణ ప్రసాద్ ఆత్మకూరి (రుణగ్రహీత), శ్రీ రూపా పొలుబోయిన (సహ-రుణగ్రహీత-1).	తేది: 24.09.2021, రూ.19,14,196/- (రూ. పందొమ్మిది లక్షల పద్నాలుగు వేల నూటా తొంభై ఆరు మాత్రమే)	1) కానూరు మెయిన్ రోడ్, విజయవాడ రూరల్, కానూరు కృష్ణా,ఆం.ప్ర-520008 వద్ద ఫ్లాట్ నం.34, సాయి మోహిత్ నిలయం, మొదటి అంతస్తు, డోర్ నం.20-16 ఎదురుగా, ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-2, విస్తీర్ణం కలిగిన ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ఒపెన్ టు స్కై, దక్షిణం: మెట్లు & ఉమ్మడి కారిడార్, తూర్పు: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై.	రూ. 17,30,000/- (రూ.పదిహేడు లక్షల ముప్పై వేలు మాత్రమే)	రూ. 1,73,000/- (రూ. ఒక లక్ష డెబ్బై మూడు వేలు మాత్రమే)	రూ. 32,048.78పైలు (రూ. ముప్పై రెండు వేల నలభై ఎనిమిది మరియు డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే)
లోన్ కోడ్ నం.: 02400002379, విజయవాడ (బ్రాంచి), లలిత మల్లిపెద్ది (రుణగ్రహీత), వెంకట రమణ ప్రసాద్ మల్లిపెద్ది (సహ-రుణగ్రహీత-1).	తేది: 29.05.2021, రూ. 6,31,841/- (రూ. ఆరు లక్షల ముప్పై ఒక వేల ఎనిమిది వందల నలభై ఒకటి మాత్రమే)	2) అమెరికన్ హాస్పిటల్ రోడ్, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ, కృష్ణా (పాత), ఆం.ప్ర-520011 వద్దగల డోర్ నం.43-135-1, రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం.2, విస్తీర్ణం కలిగిన ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ఎస్‌కె ఆదం సాహెబ్, దక్షిణం: మున్సిపల్ రోడ్, తూర్పు: ప్లాట్-3382, పడమర: మున్సిపల్ రోడ్.	రూ. 8,30,000/- (రూ. ఎనిమిది లక్షల ముప్పై వేలు మాత్రమే)	రూ. 8,30,000/- (రూపాయలు ఎనిమిది లక్షల ముప్పై వేలు మాత్రమే)	రూ. 13,86,736/- (రూ. పదమూడు లక్షల ఎనభై ఆరు వేల ఏడు వందల ముప్పై ఆరు మాత్రమే)

ఇ-వేలం తేది: 21.08.2025, ఉ॥ 11.00గం.ల నుండి మ॥ 1.00గం.లు (5 నిమిషాల చొ॥న అపరిమిత పొడిగింపుతో, బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది: 20.08.2025న సా॥ 4.00గం.లకు ముందు.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనలు కొరకు, దయచేసి https"//www.jmfinancialarc.com/Home/Assetsforsale లేదా https:// www.bankauction.in లో ఇవ్వబడిన లింకును పరిశీలించండి.

రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు సార్ఫసీ యాక్ట్ క్రింద 15 రోజుల చట్టబద్ధ అమ్మకపు ప్రకటన
పై పేర్కొన్న రుణగ్రహీత/ హామీదారుకు ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతో పూర్తిగా సెక్షన్ 13(2)లోని నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలంచెందిన ఏదైతే, ఆస్తి వేలం/అమ్మకం జరుపబడుతుంది మరియు ఏవేని మిగతా బకాయిలను రుణగ్రహీత/ హామీదారు నుండి వడ్డీ& ఖర్చులతో రికవరీచేయబడుతుంది.
తేది: 05.08.2025, ప్రదేశం: ఆం.ప్ర. **సం/- (అధీకృత అధికారి), (అరణ్య-ట్రస్ట్)**

చెమ్మనూర్ క్రెడిట్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 3వ అంతస్తు, అవెన్యూ టవర్, తూర్పు ఫోర్ట్, త్రిసూర్-680005, సిఐఎన్: U65923KL 2008PLC023560

వేలం ప్రకటన

ఖాతాదారులకు రిజిస్టర్ పోస్ట్ ద్వారా వ్యక్తిగతంగా తెలియజేసినప్పటికీ వారు తీసుకున్న బంగారు రుణాలను తిరిగిచెల్లించడంలో విఫలమైన కారణంగా మా వివిధ శాఖలలో 30.06.2025 తేది నాటికి గడువు మించిపోయింది బకాయి ఉన్న దిగువ గోల్డ్ లోన్ ఖాతా క్రింద తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను క్రింద చూపిన విధంగా తాలూకా స్థాయి వేలం కేంద్రాలలో వేలం నిర్వహించబడుతుంది. ఆసక్తి గల బిడ్డర్లు వేలం తేదీకి కనీసం ఒక రోజు ముందుగా కంపెనీ ఖాతాలో రూ.5,00,000/- ఈఎండిని చెల్లించాలి మరియు వారి పాన్ కార్డు ఆమోదయోగ్యమైన ఫోటో ఐడిని సమర్పించాలి. వేలంలో పాల్గొనే బిడ్డరుదారుల అర్హత/ నెంబరు, నియమ & నిబంధనలు, ఈఎండి బిడ్లను కంఫర్మ్ చేయటం మొదలైన వాటికిసంబంధించిన అంతిమనిర్ణయం కంపెనీకి ఉంటుంది. వేలంలో తగినంత సంఖ్యలో బిడ్డరుదారులు పాల్గొననప్పుడు లేదా నిర్ణయించబడిన కనీస మొత్తంపొందడంలో విఫలమైన లేదా ఏ ఇతర చెల్లుబాటు అయ్యే కారణాలు గుర్తించినప్పుడు కంపెనీకి వేలం వేదిక మరియు తేది మార్చటానికి కంపెనీకి పూర్తి హక్కు ఉంటుంది.

వివరాల కోసం సంప్రదించండి : 8606344949 లేదా 8111865577

వేదిక : మచిలీపట్నం బ్రాంచ్, తేదీ : 26-08-2025, సమయం : ఉ. 10 గం.లు- మచిలీపట్నం : 752,828, వేదిక : చిలకలూరిపేట బ్రాంచ్, తేదీ : 28-08-2025, సమయం : ఉ. 9:30 గం.లు- వినుకొండ : 228, 382, వేదిక : బ్రాడిపేట్ బ్రాంచ్, తేదీ : 28-08-2025, సమయం : ఉ. 11:30 గం.లు- బ్రాడిపేట్ : 575, 600, 34, చుట్టుగుట్ట : 1144

తాలూకా వేల స్థాయి కేంద్రాలలో బహిరంగ వేలం విజయవంతంగా పూర్తి కానట్లయితే తిరిగి పున: వేలం దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం జిల్లా స్థాయి వేలం కేంద్రాలలో ఆభరణాలు తిరిగి వేలంవేయబడతాయి.
పునః వేలం కేంద్రాలు :
కృష్ణ - వేదిక : మచిలీపట్నం బ్రాంచ్, తేదీ : 29-08-2025, సమయం : మ. 12 గం.లు
పల్నాడు - వేదిక : చిలకలూరిపేట బ్రాంచ్, తేదీ : 30-08-2025, సమయం : ఉ.10 గంటలు
గుంటూరు - వేదిక : బ్రాడిపేట బ్రాంచ్, తేదీ : 30-08-2025, సమయం : మ.2 గంటలు

ముతూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్

Muthoot Homefin

కార్పొరేట్ ఆఫీసు: యూనిట్ నం.19-ఎన్ఇ, 19వ అంతస్తు, ది రూబి, సేనాపతి బాపట్ మార్గ్, రూపారెల్ కాలేజి దగ్గర, దాదర్ (వెస్ట్), ముంబయి, మహారాష్ట్ర-400 028.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద.
దిగువ సంతకందారు ముతూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్ (ఎంహెచ్ఐఎల్) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద, మరయు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధీకృత అధికారి, డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద, దిగువ రుణగ్రహీత/లు ("సదరు రుణగ్రహీత")ను వారికి జారీచేయబడిన సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది, అవి క్రింద కూడా ఇవ్వబడినవి.
పైదానితో సంబంధించి ఇందుమూలంగా మరోసారి ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు రుణగ్రహీతలను, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా ఎంహెచ్ఐఎల్‌కు సదరు రుణగ్రహీతలచేత నిర్వహించిన ఏవేని ఇతర పత్రాలు/వ్రాతలతో చదువబడే రుణ ఒప్పందం క్రింద దిగువ పేర్కొన్న తేదీ నుండి చెల్లించు / రియలైజేషన్ తేది వరకు సదరు డిమాండ్ నోటీసుల్లో వివరించినట్లు 2% వార్షిక వడ్డీతో తదుపరి వడ్డీతోపాటు ఇందు దిగువ సూచించిన మొత్తాలును,చెల్లించవలసిందిగా కోరబడినది.

క్ర. సం.	రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారు పేరు/ రుణఖాతా నం./బ్రాంచి	పూర్తి బకాయి మొత్తాలు (రూ)	డిమాండ్ నోటీసు తేది	సెక్యూర్డ్ అసెట్ (స్థిరాస్తి) వివరణ
1.	దుమ్మెడ జాన్ కుమార్ / దుమ్మెడ ఎస్తెర్ గ్రేస్ / VWA-NHL-000246 / విజయవాడ.	రూ. **26,77,381/-** (రూపాయలు ఇరువై ఆరు లక్షల డెబ్బై ఏడు వేల మూడు వందల ఎనభై ఒకటి మాత్రమే)	21-జులై-2025	సర్వే నం.497, కర్లపాలెం గ్రామం, డోర్ నం.7-211, అసెస్మెంట్ నం. 1679, జిబిసి రోడ్, యుబిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ దగ్గర, మరియు సిద్దేశ్వర రైస్ ట్రేడర్స్, కర్లపాలెం (గ్రామం& గ్రామ పంచాయితీ), కర్లపాలెం (మండలం), బాపట్ల జిల్లా, ఆం.ప్ర-522111. **సరిహద్దులు: ఉత్తరం-** 80అ.ల వెడల్పు బిటి రోడ్డు (నేషనల్ హైవే 216), **దక్షిణం-** నంగు వెంకటాయమ్మ ఆస్తి, **తూర్పు-** నంగు వెంకటాయమ్మ ఆస్తి, **పడమర:** కూన రామయ్య ఆస్తి.

ఒకవేళ సదరు రుణగ్రహీతలు పై చెప్పినట్లుగా ఎంహెచ్ఐఎల్‌కు చెల్లించుటలో విఫలం చెందినట్లైతే, ఎంహెచ్ఐఎల్ అనునది చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు వర్తించు రూల్స్ క్రింద, ఖర్చులు మరియు కాన్వెసిక్వెన్సీస్‌కు సదరు రుణగ్రహీత పూర్తి బాధ్యత పైననే పై సెక్యూర్డ్ అసెట్స్ పై చర్యలుతీసుకొనుటకు ముందుకుసాగుతుంది.
ఎంహెచ్ఐఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతిలేకుండా అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా, పై ఆస్తులను బదిలీచేయుట నుండి, చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు నిషేధింపబడినారు. సదరు చట్టం యొక్క నియమాలు లేదా దాని క్రింది రూల్స్‌ను ఏవరైనా వ్యక్తి ఉల్లంఘించిన, వారు చట్టం క్రింద ఇవ్వబడినట్లు జైలు శిక్ష మరియు/లేదా జరిమానాకు బాధ్యులగుదురు.
తేది: ఆగస్టు 05, 2025 **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశం: బాపట్ల. **ముతూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref: B1/54/2025 **ఫారం నెం. VI (ఎ)** **ది.04-08-2025**

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్(1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన **కాకినాడ జిల్లా, శంఖవరం మండలం, కత్తిపూడి గ్రామం** నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా "పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువపై కత్తిపూడి గ్రామం వద్ద జాతీయ రహదారి క్రాసింగ్ బ్రిడ్జితో పాటు, రెండు లైన్ల సర్వీస్ బ్రిడ్జ్ నిర్మాణం" నిమిత్తము భూమి అవసరమైనట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.ఐ.పి. ఎల్.ఎమ్.సి. డివిజన్ నెం.4, తుని వారు సమర్పించిన లేఖ నెం. EE/PIPLMC/TUNI/DB/W32 K/403M, dated 28-06-2025 మరియు తదుపరి, ఉప కార్యనిర్వహణ ఇంజనీర్, పి.ఐ.పి. ఎల్.ఎమ్.సి. సబ్-డివిజన్ నం.1, కత్తిపూడి వారు ది. 01-08-2025 తేదీన సమర్పించిన రివైజ్డ్ ఎల్పీ షెడ్యూల్ ప్రకారం కోరినందున, భూసేకరణ, నష్టపరిహారం పునరావాస, పునరుపాధి కల్పన చట్టము-2013 నందలి 11వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనల ననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియజేయడం కొరకు ఇందుమూలముగా నోటీసు జారీ చేయబడినది.

ప్రత్యేక కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటీ కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం వారికి, వారి సిబ్బందికి ఇందుమూలముగా అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, స్పెషల్ డిప్యూటీ కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ, యూనిట్-1, రాజమహేంద్రవరం వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ఈ ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏవిధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలో సెక్షన్-15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తి/ వ్యక్తులు ఈ ప్రకటనను ప్రచురించబడిన తేదీ నుండి 60(అరువది) దినములలోగా కలక్టరు /ప్రత్యేక కలక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: కాకినాడ **మండలం: శంఖవరం** **గ్రామం: కత్తిపూడి**

క్రమ సంఖ్య	LPM నెం.	వర్గీకరణ	మొత్తం విస్తీర్ణం య. సెంట్లు	భూసేకరణ క్రింద విస్తీర్ణం య. సెంట్లు	పట్టాదారుని పేరు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు/కట్టడములు వగైరా వివరములు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
1	913	ప్రభుత్వ పుంజ	0.64	0.0002	గాబు సత్యశ్రీ	913 భాగం	914	907	913 భాగం	--
2	1723	ప్రభుత్వ పుంజ	0.167	0.164	వాసిరెడ్డి లీలావతి (తండ్రి) ఏసుదాసు	1723 భాగం	1082	1082	1723 భాగం	వరి
3	1724	ప్రభుత్వ నంజ	0.484	0.124	వాసిరెడ్డి లీలావతి (తండ్రి) ఏసుదాసు	1723	1724 భాగం	1724 భాగం	1077	వరి
4	1778	ప్రభుత్వ పుంజ	0.168	0.067	వాసిరెడ్డి లీలావతి (తండ్రి) ఏసుదాసు	1778 భాగం	1076	1724	1071	మిర్చి తోట
5	1067	ప్రభుత్వ పుంజ	2.754	0.548	పెండ్యాల వెంకటరమణ (తండ్రి) యల్లాజీరావు	1069	1067 భాగం	1072	1067 భాగం	సరుగుడు మొక్కలు - 2496, బోరు-1
6	1068	ప్రభుత్వ పుంజ	0.042	0.040	పెండ్యాల వెంకటరమణ (తండ్రి) యల్లాజీరావు	1069	1067	1071	1069	--
7	1102	ప్రభుత్వ నంజ	0.06	0.009	గండు సూర్యారావు	1103 భాగం	1101	1102	1103	జామాయిల్ చెట్లు - 46
మొత్తం:			**4.315**	**0.9522**						

సం/- **కె.సతీష్,** భూసేకరణాధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ) FAC, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం

సం/- **యస్.సరళావందనం,** భూసేకరణాధికారి మరియు స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

కులదురహంకార హత్యలపై మద్రాస్ హైకోర్టు విచారం

- తమిళనాడులో కడలూరు దళిత విద్యార్థి హత్యపై సిబిసిఐడి విచారణకు ఆదేశం

చెన్నై : తమిళనాడులో కులదురహంకార హత్యలు పెరుగుతుండటంపై మద్రాస్ హైకోర్టు విచారం వ్యక్తం చేసింది. రాష్ట్రంలో ఇలాంటి నేరాలకు ముగింపు పలకడం ఎలా..? అని ప్రశ్నించింది. ఈ ఏడాది మేలో కడలూరు జిల్లాలో జరిగిన ఎస్‌సి విద్యార్థి హత్య కేసు విచారణను స్థానిక పోలీసుల నుంచి క్రైమ్ బ్రాంచ్ (సిబి) - సిఐడికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. జిల్లాలోని అరసకులి గ్రామా నికి చెందిన డిగ్రీ విద్యార్థి ఎం జయసూర్య హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసును విచారణను సిబిసిఐడికి బదిలీ చేయాలని విద్యార్థి తండ్రి ఎం మురుగేశన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ పి.వెల్మురుగన్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ పి.వెల్మురుగన్ మాట్లాడుతూ 'రాష్ట్రంలో అనేక కులదురహంకార హత్యలు నమోదవుతున్నాయి. దురదృష్టవశాత్తూ ఇటువంటి నేరాలకు ముగింపు లేదు. ఇటువంటి నేరాల వెనుక ఉన్న నిజాలను వెలుగులోకి తీసుకురావడం లేదు' అని అన్నారు. ఈ కేసు రికార్డులను వెంటనే సిబిసిఐడికి అప్పగించాలని పోలీసుల్ని ఆదేశించారు. మృతుడి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం మే 18న జయసూర్యను అతని కాలేజీ స్నేహితులు ప్రవీణ్, జీవన్ బలవంతంగా బైక్‌పై తీసుకెళ్లారు. ఆ తరువాత జయసూర్య రోడ్డు ప్రమాదంలో మరణించాడని కుల్లంచవాడి పోలీస్ స్టేషన్ నుంచి ఫోన్ వచ్చింది. అగ్రకులానికి చెందిన అమ్మాయిని ప్రేమించడం వల్లే తన కుమారుడు జయసూర్యను హత్య చేశారని తండ్రి మురుగేశన్ పిటిషన్‌లో పేర్కొన్నారు. గతంలో యువతి సోదరుడు తన కుమారుడిని బెదిరించాడని, సంఘటనా స్థలంలో యువతి సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్ రహస్యంగా ఉండటంతో అతని ప్రమేయం కూడా ఉందని అనుమానిస్తున్నట్లు ఫిర్యాదులో తెలిపారు.

పిడుగుపాటుకు పది మేకలు మృతి

ప్రజాశక్తి -ఏర్పేడు

ఏర్పేడు మండలం, చింతలపాలెం గ్రామానికి చెందిన ఓ రైతుకు సంబంధించి సోమవారం పిడుగుపాటుకు పది మేకలు చనిపోయాయి. గ్రామస్తుల వివరాల మేరకు.. చింతలపాలెం గ్రామానికి చెందిన భీమవరం పెంచలయ్య తండ్రి భీమవరం గడ పెంచలయ్య చింతలపాలెం సమీప ప్రాంతాల్లో ప్రతి దినం మేకలను మేపడానికి వెళ్లేవాడు. ఈ మేకలను ఆధారంగా చేసుకుని అతను తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం మేకలను మేతకు తీసుకెళ్లడంతో సాయంత్రం ఇంటికి తీసుకెళ్లే క్రమంలో ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం రావడంతో పిడుగుపాటుకు గురై పది మేకలు చనిపోయాయి. స్వల్ప గాయాలతో రైతు బతికి బయటపడ్డాడు. మేకలే జీవనాధారంగా బతుకుతున్న ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank

బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్స్, బొమన్నహల్లి హుసూర్, మెయిన్‌రోడ్, బెంగళూరు-560068.

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్- పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	సురేష్ మండవ, మండవ రమాదేవి/ LRVJW00002889632/ LBV W 00004895670/ 9-9/8 కంకిపాడు(శ్రీ వాణి నగర్, కంకిపాడు, విజయవాడ-521151	ఏ- షెడ్యూల్: కృష్ణ జిల్లా, శ్రీ కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, కంకిపాడు మండలం, కంకిపాడు గ్రామ పంచాయతీ ప్రాంతం, కంకిపాడు రీసర్వే నెం.158/3, 157/4, 5, సమీప డోర్ నెం.9-34, దీని హక్కులు 733.32 చదరపు గజాలు లేదా 613.12 చదరపు మీటర్ల భూమిని మీకు విక్రయించారు, పేర్కొనబడని ఉమ్మడి హక్కులు మరియు మొత్తం ఆస్తి సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం: 14బి, 14సి, 14డి, ఆస్తి సరిహద్దు 120.0 అ.లు, దక్షిణం: ప్లాట్ నెం: 3ఇ, ఆస్తి సరిహద్దు 55.0 అ.లు, పడమర: 40.0 అడుగుల వెడల్పు రోడ్డు సరిహద్దు 120.0 అ.లు, ఉత్తరం: ప్లాట్ నెం: 3ఏ ఆస్తి సరిహద్దు 55.0 అ.లు. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 733.32 చదరపు గజాలు లేదా 613.12 చదరపు మీ.లలో 25.0 చదరపు గజాలు లేదా 20.90 చ.మీ.ల పేర్కొనబడని ఉమ్మడి హక్కులు స్థిరాస్తి మరియు బి-షెడ్యూల్: అదే సంఖ్యలతో, మరియు అదే 'ఏ' షెడ్యూల్‌తో శ్రీ దుర్గా ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌ను శ్రీ వాణి నగర్ కంకిపాడులో మొదటి అంతస్తు ఫ్లాట్ నెం.3లో నిర్మిస్తున్నారు, మీకు సంపూర్ణ హక్కులతో విక్రయించారు మరియు ఈ ఆస్తి యొక్క సరిహద్దులు: తూర్పు: ఒపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్ట్ మరియు ఒపెన్ టు స్కై, పడమర: కారిడార్, ఉత్తరం: ఒపెన్ టు స్కై.	05.06.2025/ Rs. 5,85,952.34/-	26.03. 2025
2.	సంకుల సౌజన్య/ సంకుల సాంబశివ రావు/ LBGTR00006444255/ LBGTR 00006575439/2-197, సంకుల వారి వీధి, శివాలయం దగ్గర, దాచేపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522414	'ఏ' షెడ్యూల్ గుంటూరు డివిజన్, నల్లపాడు సబ్ డివిజన్, అంకిరెడ్డి పాలెం గ్రామ పంచాయతీ ప్రాంతం, ప్రస్తుత గుంటూరు న్యూ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, అంకిరెడ్డి పాలెం గ్రామం, డి.నెం: 113 ఎక 7-32 సెంట్లు, డి.నెం: 114 ఎక 2-66 సెంట్లు, డి.నెం: 115 ఎక 3-56 సెంట్లు, అడంగల్ సబ్ డివిజన్, డి.నెం: 113/1 ఎక 1-72 సెంట్లు. డి.నెం: 114/2 ఎక 0-46 1/2 సెంట్లు, డి.నెం: 115/1 ఎక 0-14 సెంట్లు, హక్కులను కలిగి ఉన్న అన్ని సంఖ్యల మొత్తం విస్తీర్ణం 11253 చ.గ.లు, దీనిలో "శ్రీ సాయి ఫార్చ్యూన్ హైట్స్" అపార్ట్‌మెంట్ మరియు దాని సరిహద్దులు నిర్మించబడ్డాయి (దీనికి సమీప డోర్ నెం.25-27-99): తూర్పు: జై భారత్ ట్రేడర్స్ భూమి సరిహద్దు, దక్షిణం: దుగ్గెంపూడి చలమారెడ్డి మరియు ఇతరులు భూమి సరిహద్దు, పడమర: తడికమల్ల ప్రకాశరావు మరియు ఇతరుల భూమి సరిహద్దు, ఉత్తరం: 120 అడుగుల వెడల్పు ప్రభుత్వ రోడ్డు సరిహద్దు. ఈ సరిహద్దుల మధ్య 11253 చ.గ.ల స్థలం. "బి" షెడ్యూల్: పైన పేర్కొన్న 'ఏ' షెడ్యూల్‌లో, పేర్కొనబడని విభజించబడని 47-23 చ.గ.లు లేదా 39-48 చదరపు మీటర్ల భూమి, మరియు ఈ శ్రీ సాయి ఫార్చ్యూన్ హైట్స్" అపార్ట్‌మెంట్లలో, మొదటి అంతస్తు ఫ్లాట్ నెం.245 మరియు దాని సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం. 246 మధ్య ఓపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఒపెన్ టు స్కై & లిఫ్ట్. ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.244 మధ్య ఈ సరిహద్దుల మధ్య 1150 చ.అ.లు (ఉమ్మడి & కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా) మొదటి అంతస్తులోని శ్రీ సాయి ఫార్చ్యూన్ హైట్స్ అపార్ట్‌మెంట్లు ఫ్లాట్ నెం.245 (సెమీ-ఫినిష్డ్).	10.06.2025/ Rs. 35,44,801.26/-	05.04. 2025
3.	వీరపనేని సుజన్ కుమార్/ బొర్రా లక్ష్మి స్రవంతి, / లక్ష్మి వీరపనేని/ LBMCL00004972747/1 వింగ్ ఎస్ఎంక్యూ-జి9/6సి/ ఓ56, అపో బైసన్ టెక్‌స్టైల్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్ శ్రీనగర్-190007	ఆస్తి షెడ్యూల్-ఏ: మచిలీపట్నం పట్టణం, బాచుపేట, మచిలీపట్నం మునిసిపాలిటీ అధికార పరిధిలో, పాత వార్డు నెం.17 మరియు ప్రస్తుత వార్డు నెం. 23, కృష్ణా జిల్లాలో, మచిలీపట్నం సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు పరిధిలోని డోర్ నెం.23/193-3 కలిగిన టెర్రస్ ఇంటిని కూల్చివేయడం ద్వారా క్రియేట్‌చేసిన ఖాళీ స్థలం, విస్తీర్ణం మొత్తం 430.3 చ.గ.లు లేదా 359.78 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, రెవెన్యూ సర్వే వార్డు నెం.5, ఆర్.ఎస్.న ఎం.273/2లో ఉంది. ఖాళీగా ఉన్న భూమి సరిహద్దులు: తూర్పు: రాయల్ స్ట్రీట్, దక్షిణం: శ్రీ మల్లాడి శివరామప్రసాద్ సుబ్రహ్మణ్య శర్మ ఆస్తి, పడమర: శ్రీ చిల్లర సుబ్బారావు ఆస్తి, ప్రస్తుతం మున్సిపల్ రోడ్, ఉత్తరం: శ్రీ దేవనభోయిన గోపయ్య మరియు ఇతరుల ఆస్తి. ఆస్తి షెడ్యూల్- బి: మచిలీపట్నం పట్టణం, బాచుపేట, మున్సిపల్ పాత వార్డ్ నెం.17 మరియు ప్రస్తుత వార్డ్ నెం.23, కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు పరిధిలోని డోర్ నెం.23/193-3 వద్ద నిర్మించిన అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్, రెండవ అంతస్తు నివాస ఫ్లాట్ నెం.201, ఆర్‌సిసి రూఫ్‌తో మూడు బెడ్‌రూమ్‌లు, 1200 చ.అ.ల (సాధారణ ప్రాంతాలతో సహా) విస్తీర్ణంతో, భూమి మరియు అన్ని ఉమ్మడి ఏరియాలలో అవిభక్త ఉమ్మడి హక్కులతో పాటు. ఫ్లాట్ నెం.201 (రెండవ అంతస్తు) సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి కారిడార్, మెట్లు మరియు ఎలివేటర్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై ఉత్తరం: ఓపెన్ టు స్కై.	21.06.2025/ Rs. 29,22,435.69/-	03.04. 2025
4.	కొనకంచి, రాఘవేంద్ర/ కొనకంచి కోటేశ్వరరావు/ కొనకంచి ప్రసనంజనేయులు/ కొనకంచి శివపార్వతి/ LBNAR00005994398/ 23 1123 1 విష్ణుకుండి నగర్, వినుకొండ నరసరావుపేట-522647	(రుణ పత్రం / ఆస్తి పత్రంలో వివరించిన విధంగా గుంటూరు జిల్లా, నర్సరావుపేట రెవెన్యూ డివిజన్, వినుకొండ సబ్-డివిజన్, వినుకొండ మునిసిపాలిటీ పరిమితుల్లో, డోర్ నెం.23-1123, డి.నెం.276/సిలో, ఆర్ఎస్ 2-64 అసెస్‌మెంట్‌తో దీని ద్వారా అమ్మబడిన భూమి 0-05 చదరపు మీటర్లు లేదా 242.0 చదరపు మీటర్లు లేదా 203.28 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉంది (ఖాళీ భూమి యొక్క విస్తీర్ణం 242.0 చదరపు మీటర్లు, పైన పేర్కొన్న సరిహద్దుల్లో ఉంది మరియు అన్ని సాధారణ హక్కులతో కలిపి విక్రయించబడింది. భూమి పొడవు 80 లింకులు మరియు వెడల్పు 62 1/2 లింకుల వెడల్పు. సరిహద్దులు: ఉత్తరం: కొండ్రు శ్రీనివాసరావు అమ్మిన భూమి, దక్షిణం: దాద్దల వెంకట్రావు ఆస్తి, తూర్పు: రోడ్డు, పడమర: నెల్లూరు వెంకటేశ్వర్లు మరియు గంగినేని కొండలరావుకు చెందిన ఆస్తి.	21.06.2025/ Rs. 31,90,736.00/-	06.05. 2025
5.	సకమూరి నిఖిల్/ సఖమూరిశారద/ LBGTR00005791306/ 173-14-473, ఎస్‌విఎన్ కాలనీ, 1వ లేన్, తారకరామ నగర్, గుంటూరు, పట్టాభిపురం, తారకరామ నగర్, గుంటూరు-522006	రుణ పత్రం / ఆస్తి పత్రంలో వివరించిన విధంగా గుంటూరు జిల్లా, నల్లపాడు ఉప జిల్లా, యిలక అంకిరెడ్డిపాలెం సబర్బన్, అంకిరెడ్డిపాలెం గ్రామంలో ఉన్న ఖాళీ భూమి యొక్క మొత్తం భాగం మరియు డి.నెం.1241A, 1241B(P), 1243(P), 1244, 1242B(P), 12420(2), 1245, 1246A, 1246B(P), 1247B(P), మరియు 1248(P), స్పెషల్ ఆర్.నెం.8/2022-ఎం.ఎస్, తేది.07.02.022 కింద కవరుసిన భూమిలో భాగంగా ఉంది, సదరు లేఔట్‌లో ఫ్లాట్ నెం.204 యొక్క 300 చ.గ.లు లేదా 250.83 చదరపు మీటర్లు విస్తీర్ణం సరిగ్గా అమ్మి స్వాధీనం చేసుకున్నారు. సదరు ఫ్లాట్ పై విక్రేతకు చెల్లుబాటు అయ్యే హక్కు మరియు హక్కు ఉంది. ఉత్తరం: 33-మీటర్ల వెడల్పురోడ్డు- 45 అ.లు, దక్షిణం: ఫ్లాట్ నెం.203- కొలతలు 60 అ.లు 6 అంగుళాలు, తూర్పు: కొమ్మూర్ యేసురత్నం మరియు కె. నరసయ్యకు చెందిన భూమి- 45 అ.లు, పడమర: ఫ్లాట్ నెం.205- కొలతలు 60 అ.ల 6 అంగుళాలు.	21.06.2025/ Rs. 22,86,797.27/-	06.05. 2025
6.	వెంకట గురురాజ్ తన్మీరు/తన్నేరు సామ్రాజ్యం/ LBGTR00006070004/ LBGTR 00006 073031/ ఫ్లాట్ నెం.301, శ్రీనివాస రెసిడెన్సీ, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, హెచ్‌పి పెట్రోల్ పంప్ ఎదురుగా, గుంటూరు-522034	రుణ పత్రం / ఆస్తి పత్రంలో వివరించిన విధంగా గుంటూరు జిల్లా, కొరిటెపాడు ఉప జిల్లా, గోరంట్ల గ్రామ పంచాయతీలో, గోరంట్ల గ్రామంలోని 110చ.గ.ల విస్తీర్ణంతో డి.నెం.1-132 ఆధారంగా మున్సిపల్ నెం.గల నివాస ఆస్తి మొత్తం, వార్డ్ - బ్లాక్: 0 - 1, ఇంటి నెం.1-132, ఫ్లాట్ నం.24, సర్వే నెం.445, న్యూ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంలో చేర్చబడింది మరియు పట్టణ సర్వేలో లేదు, 1-63 సెంట్లు మింజుమలే, 0-21 సెంట్లు భూమిని ప్లాన్‌గా విభజించారు దఖల ప్లాట్లు దర్మినా నెం.24, దీని విస్తీర్ణం 291-1/2 చదరపు మీటర్ల విస్తీర్ణం (110 చదరపు గజాలు లేదా 91-97 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, ఈ ప్రాంగణ పరిమితుల మధ్య ఆర్‌సిసి డాబా ఇల్లు, యార్డ్, టింబర్; రూఫ్, తలుపులు షట్టర్లు, ఎలక్ట్రిక్ ఫిట్టింగులు, బోర్, మోటార్ మొదలైనవి అన్ని సౌలభ్య హక్కులతో అమ్మకానికి అందించబడ్డాయి మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉన్నాయి: సరిహద్దులుగా: ఉత్తరం: అరిగెల చిన్న వెంకటేశ్వరరావు, శేషాద్రి భూలక్ష్మి సరిహద్దు పరిమితులు -49-6 అ.లు, దక్షిణం: అరిగెల చిన్న వెంకటేశ్వరరావు ఆస్తి సరిహద్దు -49-6 అ.లు, తూర్పు: వేమ నారాయణ ఆస్తి సరిహద్దు -20-0 అ.లు, పడమర: వేమ నారాయణ ఆస్తి సరిహద్దు- 20-0 అ.లు	23.06.2025/ Rs. 42,30,053.00/-	19.02. 2025
7.	దూడ రాజేష్/ దూడ కపిల్/ LBGTR00006263472/ ఫ్లాట్ నెం.102, గాంధీపేట, వాసవి టవర్, చిల్‌కల్, గుంటూరు-522616	రుణ పత్రం / ఆస్తి పత్రంలో వివరించిన విధంగా నాదర్‌గుల్ గ్రామం, బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్‌సిసి రూఫ్‌తో గ్రౌండ్ ఫ్లోర్‌లోని 803 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న సర్వే నెం.లు 763, 764, 767, 769 & 770 లోని 150 చ.గ.లు లేదా 125.41 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంతో ఫ్లాట్ నెం.7లో క్రొత్తగా నిర్మించిన ఇంటి మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం.9, తూర్పు: ఫ్లాట్ నెం.8, పడమర: ఫ్లాట్ నెం.6.	23.06.2025/ Rs. 64,64,894.45/-	03.08. 2024
8.	షేక్ రజియా బేగం/ షేక్ నూరుద్దీన్/ LBGTR00005769666/ LBGTR00005775996/8 147, ఎస్‌బిఐ బజార్ దాచేపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522414.	ఆస్తి షెడ్యూల్ -ఏ: బ్రాడిపేట, గుంటూరు అర్బన్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ఆంధ్రప్రదేశ్ పరిధిలోని నివాస ఆస్తి మొత్తం, ఇంటి నెం.5-66-1, ఫ్లాట్ నెం.జి7, వార్డ్-బ్లాక్ నెం.5-66 సర్వే నెం.లు 23/1, 4/4, 29ఏ, 30, 24/2సి, విస్తీర్ణం: 23.90చ.గ.లు మరియు ఫ్లాట్ నెం.406 అపార్ట్‌మెంట్ పేరు: శ్రీనివాస టవర్స్ బిల్ట్-అప్ ఏరియా: 950 చదరపు అడుగుల ఉపరితల ఏరియా మరియు ఆస్తికి సరిహద్దులు: ఉత్తరం: పెద్ది చలపర్తి రావు ఆస్తి (సైట్-86 అ.లు), దక్షిణం: 30 అ.ల వెడల్పు మున్సిపల్ రోడ్డు (సైట్-86 అ.లు), తూర్పు: కంచర్ల ఆంజనేయులు ఫ్లాట్ (సైట్-90 అ.లు)/ ఉమ్మడి కారిడార్ (అపార్ట్‌మెంట్‌లో), పడమర: 50 అ.ల వెడల్పు మున్సిపల్ రోడ్డు (సైట్-90 అ.లు)/ ఒపెన్ టు స్కై (అపార్ట్‌మెంట్‌లో). శ్రీనివాస టవర్స్‌లోని ఫ్లాట్ నెం.406 కింది అంతర్గత సరిహద్దులను కలిగి ఉంది: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, తూర్పు: ఉమ్మడి కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.	23.06.2025/ Rs. 30,24,069.16/-	06.05. 2025
9.	షేక్ రజియా బేగం/ షేక్ నూరుద్దీన్/ LBGTR00006283426/TB GTR00006264644/8 147, ఎస్‌బిఐ బజార్ దాచేపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522414.	ఆస్తి షెడ్యూల్-ఏ: పల్నాడు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, నరసరావుపేట ఆర్.ఎన్.ఏ.మున్సిపల్ లిమిట్స్ కింద, విశాఖపట్నం జిల్లా, సెయింట్ జోసెఫ్స్ స్కూల్ దగ్గర, న్యూమస్క్ ఎదురుగా, ప్రకాష్ నగర్, మున్సిపల్ ఓల్డ్ వార్డ్ నెం.4 లోపల, కొత్త వార్డ్ నెం.10, ఈ క్రింది సర్వే మరియు మున్సిపల్ నెం.ఉన్నాయి: పాత సర్వే నెం: 315/ఏ, అసెస్‌మెంట్ నెం: 1553/1, డోర్ నెం 12-21-80/3, 1వ ఫ్లేస్- విస్తీర్ణం: 486.34 చదరపు మీటర్లు. (581.75 చ. గజాలకు సమానం) సరిహద్దులు: తూర్పు: మందగిరి నర్సిరెడ్డి భూమి-87'-60", దక్షిణం: మహిపాటి వెంకటరమణ భూమి-58'-60", పడమర: వడమర ముడియాల నారాయణరెడ్డి భూమి-91'-60," ఉత్తరం: 40'-60 మార్కెట్ రోడ్డు 2వ ఫ్లేస్- విస్తీర్ణం: 101.44చ.మీ.లు (121.33 చ. గజాలకు సమానం) మున్సిపల్ పాత వార్డు నెం. 4, కొత్త వార్డు నెం.10, పాత సర్వే నెం.315/ఏ, అసెస్‌మెంట్ నెం.లు1553/1, డోర్ నెం.12-21-80/3. సరిహద్దులు: తూర్పు: భూమిరెడ్డి కరుణాకర్ రెడ్డి మరియు ఇతరుల భూమి- 24'-00", దక్షిణం: నిమ్మగడ్డ వెంకాయమ్మ మరియు కొనుగోలుదారుల భూమి- 46'-00", పడమర: 5'-0" వెడల్పు మున్సిపల్ మార్కెట్ దారి- 24'-00," ఉత్తరం: ముడియాల మధుసూధన్ రెడ్డి భూమి- 45'-00". పైన పేర్కొన్న రెండు ఫ్లాట్ల మొత్తం విస్తీర్ణం 587.84 చదరపు మీటర్లు (703.08 చదరపు గజాలు), ఇందులో తూర్పు వైపున కార్ పార్కింగ్ సౌకర్యంతో సహా 24.246చ.మీ.లు (సుమారు 29 చదరపు గజాలు) విభజించబడని మరియు పేర్కొనబడని వాటా, అన్ని సులభతర హక్కులు, పాసేజ్ హక్కులు మరియు దానికి అనుబంధహక్కులతో సహా, దీని ద్వారా తెలియజేయబడింది. ఆస్తి షెడ్యూల్-బి: ఫ్లాట్ నెం.503, పైన పేర్కొన్న ఏ-షెడ్యూల్ ఆస్తిపై నిర్మించబడిన "భూమి రెడ్డి టవర్స్" అని పిలువబడే అపార్ట్‌మెంట్ భవనం యొక్క నాల్గవ అంతస్తు, దీని సరిహద్దులు: తూర్పు: భూమి రెడ్డి టవర్స్ యొక్క బహిరంగ ప్రాంతం, దక్షిణం: భూమి రెడ్డి టవర్స్ యొక్క బహిరంగ ప్రాంతం, పడమర: ఉమ్మడి కారిడార్ మరియు మెట్లు, ఉత్తరం: ఫ్లాట్ నెం.503 మరియు 504 మధ్య ఒపెన్ ఏరియా, సదరు ఫ్లాట్ 1125 చ.అ.ల (ఉమ్మడి ఏరియాతో సహా) ఆర్‌సిసి రూఫ్ ప్రాంతంతో పాటు, షెడ్యూల్-ఏలో వివరించిన భూమిపై అన్ని సౌలభ్య హక్కులు, సాధారణ పార్కింగ్ హక్కులు మరియు అవిభక్త ఆసక్తితో పాటు, అలాగే అన్ని సాధారణ ప్రాంతాలు, సౌకర్యాలు మరియు ఉపకరణాలలో హక్కులను కొనుగోలుదారుకు తెలియజేస్తున్నాము.	23.06.2025/ Rs. 30,75,408.26/-	06.05. 2025
10.	గోత్రు లత/ గోత్రు వెంకట రామ రావు/ LBMCL00005392438/1-53, మెయిన్ రోడ్ గురిజెపల్లె, గుడవారు మండల్ చర్చ్, విజయవాడ-521149.	రుణ పత్రం / ఆస్తి పత్రంలో వివరించిన విధంగా ఇంటి నెం.15-275, ఎస్ సి నెం.12317, మాచవరం, మున్సిపల్ వార్డ్ నెం.15, దాసరి వారి వీధి, డి-మార్ట్ రోడ్డు ఎదురుగా, మచిలీపట్నం -521001 (విస్తీర్ణపు ఏరియా (142 1/2 చదరపు గజాలు లేదా 119.23 చదరపు మీటర్ల ఖాళీ ఇంటి స్థలం యొక్క విస్తీర్ణం అన్ని సులభతర హక్కులతో. సరిహద్దులు: ఉత్తరం: మునిసిపల్ స్థలం, దక్షిణం: దాసరి రాజారావు ఆస్తి, తూర్పు: దాసరి వీధి, పడమర: దాసరి రామయ్య కుమారుల ఆస్తి.	26.06.2025/ Rs. 18,08,211.39/-	06.05. 2025
11.	సురేష్ కుమార్ ఇజ్జడ/కొమ్మిరెడ్డి ఉషా/ TBRJY00007154361/32-15-35/1, చంద్ర రాజేశ్వర రావు రోడ్, బ్రహ్మానంద రెడ్డి నగర్, విజయవాడ, కృష్ణా, విజయవాడ-520004.	రుణ పత్రం / ఆస్తి పత్రంలో వివరించిన విధంగా ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు ఉపవిభాగం, తంగెళ్లముడి గ్రామ పంచాయతీ పరిమితుల్లో, తంగెళ్లముడి గ్రామం, ఆర్ఎస్ నెం.86/2, ఫ్లాట్ నెం.5, విస్తీరణం 400.00 చదరపు మీటర్ల మొత్తం ఫ్లాట్ యొక్క దక్షిణ వైపున 200.00 చదరపు మీటర్లు, డోర్ నెం.2-142/22 మరియు 2-142/23 కలిగిన రెండు ఆర్‌సిసి బిల్డింగ్స్‌తో పాటు, వరుసగా అసెస్‌మెంట్ నెం.1075047180 మరియు 1075047178 కింద కవర్ చేయబడింది. పేర్కొన్న ఆస్తికి గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి బిల్డింగ్‌కు పన్ను చెల్లించబడుతోంది. పేర్కొన్న ఆస్తిలో భూమి, తలుపులు ఉన్న భవనాలు, కిటికీలు, డోర్ ఫ్రేమ్‌లు, రూఫింగ్, అందులోని అన్ని గృహోపకరణాలు, విద్యుత్ సేవా మీటర్, మెయిన్‌లు, డిపాజిట్లు, ఇతర విద్యుత్ ఉపకరణాలు, మార్గ హక్కులు, ఉమ్మడి దారులు మరియు పేర్కొన్న ఫ్లాట్‌పై ఉన్న అన్ని లీజు హక్కులు ఉన్నాయి, వీటిని ఈ రోజున మీ స్వాధీనంలోకి పంపి పంపిణీ చేస్తారు. ఉత్తరం: శ్రీమతి చలసాని మంజుల ఆస్తి- ఏ60-0, దక్షిణం: పంచాయతీ రోడ్- ఏ60-0, తూర్పు: ఫ్లాట్ నెం.7- ఎ.30-0, పడమర : 30 అడుగుల వెడల్పు రోడ్డు- ఎ. 30-0.	30.06.2025/ Rs. 44,48,040.74/-	06.05. 2025

నోటీసు సరిగా బట్వాడాఅగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: 05 ఆగస్టు, 2025 **అధీకృత అధికారి**
ప్రదేశం: విజయవాడ **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్**

ధర్మస్థల సామూహిక ఖననాల కేసులో

కొనసాగుతున్న తవ్వకాలు

మంగళూరు : సంచలనం సృష్టిస్తున్న ధర్మస్థల సామూహిక ఖననాల కేసులో తవ్వకాలు సోమవారం కూడా కొనసాగాయి. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సమక్షంలో ఈ తవ్వకాలను నిర్వహించారు. రెవెన్యూ, ఇతర శాఖ అధికారులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఆదివారం ఈ తవ్వకాలను నిలిపివేశారు. ఆరోజేన సోమవారం తవ్వకాలను కొనసాగించారు. సాయంత్రం వరకూ ఎలాంటి అవశేషాలు లభ్యం కాలేదని అధికారులు తెలిపారు. పదేళ్ల క్రితం ధర్మస్థల గ్రామంలో అనేక మంది మహిళల మృతదేహాలను అధికారులు, ఇతరుల బలవంతంతో తాను ఖననం చేసినట్లు గత నెలలో ఒక పారిశుధ్య కార్మికుడు పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశవ్యాప్తంగా కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఫిర్యాదుపై దర్యాప్తు కోసం సిట్‌ను గత నెల 19న ప్రభుత్వం నియమించింది. ఫిర్యాదుదారుడు గుర్తించిన 12 ప్రాంతాల్లో మానవ అవశేషాల కోసం సిట్ సోదాలు నిర్వహిస్తోంది.

పార్వతీపురం, పాలకొండ సబ్‌కలెక్టర్లుగా వైశాలి, స్వప్ని జగన్నాధ్

ప్రజాశక్తి - పార్వతీపురం

పార్వపురం, పాలకొండ సబ్ కలెక్టర్లుగా వైశాలి, స్వప్ని జగన్నాథ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకూ ఈ రెండు డివిజన్లలో సబ్‌కలెక్టర్లుగా పార్వతీపురం, సీతంపేట ఐటిడిఎ పిఒలు అశుతోష్‌కుమార్ శ్రీవాత్సవ, సి.యశ్వంత్‌కుమార్ గత కొంత కాలంగా అదనపు బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ఎట్టకేలకు వీరి నియామకంతో ఈ పోస్టులను భర్తీ అయ్యాయి. దీంతో పిఒలిద్దరూ ఇకపై పూర్తిస్థాయిలో తమ బాధ్యతలకు పరిమితమవుతారు.

వజ్రోత్సవాల్లో 75 ఐకాన్స్ ఏర్పాటు

- శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

1950లో శ్రీకాకుళం జిల్లా ఏర్పాటయ్యిందని, ఈ నెల 13 నుంచి వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్ అన్నారు. కలెక్టరేట్‌లో ఆయన సోమవారం మాట్లాడారు. శ్రీకాకుళం ఔన్నత్యాన్ని చాటి చెప్పే విధంగా వజ్రోత్సవాలు నిర్వహించాలని చెప్పారు. హెరిటేజ్, గొట్టాబ్యారేజీ నిర్మాణం, పొందూరు ఖాదీ, పలాసలో జీడిపప్పు ఫ్యాక్టరీ ఏర్పాటు, చరిత్ర కలిగిన ఆలయాలు, తదితర వాటిపై వివరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే వివిధ కమిటీలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. 75 ఐకాన్స్ అంటే ఆయా ప్రాంతాల్లో ప్రాచుర్యంలో ఉన్న ఐటమ్స్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వజ్రోత్సవాల్లో శ్రీకాకుళం చరిత్ర వివరించాలని, జిల్లాలోని ఆయా ప్రాంతాల ప్రాచుర్యం, జిల్లాలోని ప్రముఖులు, నియోజకవర్గంలో కొన్ని స్థలాలను గుర్తించి అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలు చేయనున్నట్లు చెప్పారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా వచ్చే వివిధ రకాల దరఖాస్తులను పరిశీలించి ప్రజలకు సేవలందించాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయాల్లో క్యూ ఆర్ కోడ్ డిసిప్లే చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

జిల్లాపై వీడియో పోటీలు

జిల్లా ఏర్పాటై 75 ఏళ్ల శుభవేళలో జిల్లా అభివృద్ధి, ప్రత్యేకతలపై సమగ్రమైన అవగాహన కలిగించే వీడియోల తయారీకి సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో ప్రత్యేక పోటీ నిర్వహించనున్నారు. జిల్లా అభివృద్ధి, సంస్కృతి, ప్రకృతి సౌందర్యం, చారిత్రక ప్రాముఖ్యత తదితర అంశాలను హైలైట్ చేసేలా లాండ్‌స్కేప్ ఫార్మాట్‌లో మూడు నిమిషాల నిడివి కలిగిన వీడియోను రూపొందించాలని సూచించారు. వీడియోలను ఆగస్టు 9 ఉదయం 11 గంటల లోపు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సాయికుమార్ మెయిల్ ఐడికి dsdosrikakulam@apssdc.in పంపాలన్నారు. ఉత్తమంగా రూపొందించిన వీడియోలకు ప్రథమ బహుమతి రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.పదివేలు అందజేస్తామన్నారు.

అధికార భాషా సంఘానికి కృష్ణారావు పేరు

- శత జయంతి సభలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - విజయవాడ

అధికార భాషా సంఘానికి మండలి వెంకట కృష్ణారావు పేరు పెడతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తెలుగు భాష పరిరక్షణ కోసం కృష్ణారావు ఎంతో కృషి చేశారని కొనియాడారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం మాజీ మంత్రి, మాజీ ఎంపి మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ప్రజల గుండెల్లో కృష్ణారావు చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. దివిసీమ ఉప్పెన సమయంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. అనాథ పిల్లలను రక్షించారని, ఉప్పెన అనంతరం వేలాది మృతదేహాలతో నిండిన ఆ ప్రాంతంలో స్వయంగా శవ దహన కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ఆయన పిలుపుతో అనేక సంస్థలు, వ్యక్తులు తరలి వచ్చి బాధితులకు సాయం చేశారని, దేశవిదేశాల సహాయంతో పునర్నిర్మాణ పనులు చేపట్టేలా చూశారని, పక్కా ఇళ్లు, కరకట్టలు, షెల్టర్లు నిర్మించారని వివరించారు. 1978-1983 మధ్య కాలంలో ఆయనతో ఎంఎల్ఎగా కలిసి పనిచేసే అవకాశం తనకు కలిగిందన్నారు. ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు, సేవాభావంతో పనిచేసిన నాయకత్వాన్ని చూశామని, ఇప్పుడు పూర్తిగా విలువలు పడిపోయాయని పేర్కొన్నారు. రాజకీయాల్లో డబ్బు సంపాదించడమే ధ్యేయంగా ఉంటోందన్నారు. సాహితీ, సాంస్కృతిక, రాజకీయ, సినీ రంగాలకు కృష్ణా తీరంలో, దేశానికి మహామహులను అందించిన గడ్డపై కృష్ణారావు జన్మించారన్నారు. విద్యార్థి దశలోనే ఖద్దరు ధరించి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని, పుస్తకాలు, దీపాల కోసం కిరోసిన్ సేకరించి పేద విద్యార్థులకు సాయం చేశారని తెలిపారు. 1957లో ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభను హైదరాబాదులో ఘనంగా నిర్వహించారని గుర్తు చేశారు. 1981లో అంతర్జాతీయ తెలుగు సంస్థ అధ్యక్షులుగా నియమితులైన ఆయన.. కౌలాలంపూర్లో రెండో ప్రపంచ తెలుగు మహాసభను నిర్వహించారని తెలిపారు.

మండలి వెంకట కృష్ణారావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు

ఈ సందర్భంగా మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సంచికను, విగ్రహాన్ని, చిత్రపటాన్ని, 'దివిసీమ పునర్నిర్మాత - ఆదర్శనేత - అజాత శత్రువు' పుస్తకాలను సిఎం ఆవిష్కరించారు. ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. పద్మశ్రీలు అన్నవరపు రామస్వామి, గరికపాటి నరసింహారావు, దండమూడి సుమతి, యడ్లపల్లి వెంకటేశ్వరరావులను శాలువా, మెమొంటోతో సత్కరించారు. ఎంఎల్ఎ బొండా ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, కృష్ణారావు కుమారుడు, మాజీ డిప్యూటీ స్పీకర్, అవనిగడ్డ ఎంఎల్ఎ మండలి బుద్ధప్రసాద్, ఎంఎల్ఎలు శ్రీరామ్ తాతయ్య, యార్లగడ్డ వెంకటరావు, మాజీ ఎంఎల్ఎలు సామినేని ఉదయభాను, బూరగడ్డ వేద వ్యాస్, గరికిపాటి నరసింహారావు, విశ్వయోగి విశ్వంజీ తదితరులు పాల్గొన్నారు.

శిబూ సోరెన్ మరణవార్త చాలా బాధించింది

- జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్‌కు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ లేఖ

న్యూఢిల్లీ : జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) వ్యవస్థాపకులు, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతి పట్ల సిపిఎం కేంద్ర కమిటీ తరపున పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు లేఖ రాశారు. "గౌరవనీయులైన మీ తండ్రి గారైన శిబూ సోరెన్ మరణవార్త విని నేను చాలా బాధపడ్డాను. ఈ క్లిష్ట సమయంలో సిపిఎం కేంద్ర కమిటీ తరపున సంతాపాన్ని తెలియజేస్తున్నాను. లక్షలాది మంది అభిమానులకు గురూజీగా సుపరిచితులైన శిబూ సోరెన్ జీవితం.. జార్ఖండ్ గిరిజన హక్కులు, గౌరవం పట్ల ఆయన దృఢత్వం, ధైర్యం, అచంచల నిబద్ధతకు ఒక శక్తివంతమైన నిదర్శనం. ఆదివాసీ గొంతులను ఏకం చేయటంలో, వారి సాధికారత, న్యాయం కోసం జరిపే ఉద్యమంలో ముందంజలో నిలబడటంలో ఆయన అవిశ్రాంత కృషికి ఆయన ఎన్నటికీ గుర్తుండిపోతారు. ఆయన కార్మికవర్గం హక్కుల కోసం కూడా నిలబడ్డారు. ట్రేడ్ యూనియన్ ఉద్యమంతో సంబంధాన్ని కలిగి ఉన్నారు. ఆయన లేని లోటును భరించే శక్తి, ధైర్యం మీకు కలగాలని కోరుకుంటున్నాము. మరోసారి సిపిఎం కేంద్ర కమిటీ తరపున నేను మా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను" అని లేఖలో వివరించారు.

శిబూసోరెన్ భౌతికకాయం వద్ద నివాళిలర్పిస్తున్న ప్రధాని మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, చిత్రంలో హేమంత్ సోరెన్, కల్పనా సోరెన్

డిషోం గురూజీ....

రాంచీ : గిరిజన నేతగా, డిషోం గురూజీ (దేశ నేత)గా ప్రత్యేక గుర్తింపు పొందిన జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ మృతితో ఆ రాష్ట్రంలో, జెఎంఎం శ్రేణుల్లో విషాదం అలముకుంది. శిబూ సోరెన్ రామ్‌గఢ్ జిల్లా నెమ్రా గ్రామంలో 1944, జనవరి 11న జన్మించారు. ఆయన రాజకీయ జీవితమంతా గిరిజన హక్కుల పోరాటంలోనే సాగింది. ఆయన బాల్యం నుంచి యవ్వనం వరకు సామాజికంగా, ఆర్థికంగా అనేక సమస్యలను ఎదుర్కొన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన 15 ఏళ్ల వయసులో ఉండగా అప్పుల వాళ్లు తన తండ్రి శోబారన్ సోరేన్‌ను హత్య చేశారు. ఆయన రాజకీయాల్లోకి రావడానికి ఈ ఘటన తీవ్ర ప్రభావం చూపినట్టు ఆయన చెప్తారు. ఈ నేపథ్యంలోనే 1973లో బెంగాలీ నాయకుడు ఎకె రాయ్, కుర్మీ మహతో నాయకుడు బినోద్ బిహారీ మహతోతో కలిసి జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) స్థాపించారు. గిరిజనుల కోసం ఓ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటే ధ్యేయంగా జెఎంఎం పనిచేసింది. దశాబ్దాల పోరాటం అనంతరం 2000, నవంబర్ 15న జార్ఖండ్ రాష్ట్రం ఏర్పడింది.

8 సార్లు లోక్‌సభకు ఎన్నిక

సొరేన్ రాష్ట్ర రాజకీయాలకే పరిమితం కాకుండా దాదాపు 8 సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆయన చివరిసారి 2014-19లో లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆ తరువాత 2020లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2004లో ఆయన యుపిఎ ప్రభుత్వ హయాంలో రెండుసార్లు బొగ్గు శాఖ మంత్రిగా పనిచేశారు. కేంద్ర మంత్రిగా ఉండగానే ఓ ఊచకోత కేసులో అరెస్టయి మూడు నెలల పాటు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. 2006లో ఓ ఐఎఎస్ అధికారి కిడ్నాప్, హత్య కేసులో దోషిగా తేలారు. ఓ కేంద్రమంత్రి దోషిగా ఖరారవడం దేశ చరిత్రలో అదే మొదటిసారి. కేంద్రంలో పివి నరసింహారావు ప్రభుత్వంపై 1993లో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సందర్భంగా కాంగ్రెస్, జెఎంఎం మధ్య జరిగిన ముడుపుల లావాదేవీలు తెలిసినందునే ఐఎఎస్ అధికారి శశినాథ్ ఝాను హత్య చేశారని సిబిఐ ఆరోపించింది. సుప్రీంకోర్టు 2018లో ఆయనను నిర్దోషిగా ప్రకటించింది. ఆయన మూడుసార్లు జార్ఖండ్‌కు సీఎంగా ఎన్నికైనప్పటికీ ఎప్పుడూ పూర్తికాలం పదవిలో కొనసాగలేకపోయారు.

ఐటి ఉద్యోగుల తొలగింపులకు వ్యతిరేకంగా

19న టిసిఎస్ కార్యాలయాల వద్ద నిరసనలు : సిఐటియు

న్యూఢిల్లీ : భారతదేశపు అతిపెద్ద ఐటి సంస్థ టిసిఎస్ భారీ ఎత్తున ఉద్యోగులను తొలగించడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండించింది. నిర్లక్ష్యపూరితమైన, వినాశకరమైన ఈ తొలగింపులను వెంటనే వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేసింది. ఒకవైపు కొత్త ఉద్యోగులను ఒకేసారి భారీ స్థాయిలో నియమించుకోవడం, మరో వైపు సీనియర్ ఉద్యోగులను భారీ స్థాయిలో తొలగించడం సంస్థ యొక్క జూనియరైజేషన్ వ్యూహాన్ని వెల్లడిస్తుందని సిఐటియు విమర్శించింది. ఫ్రెషర్ల వాటాను పెంచడానికి, సీనియర్ సిబ్బంది ఖర్చును తగ్గించడానికి ఇది ఉద్దేశపూర్వక విధానమని పేర్కొంది. ఉద్యోగుల తొలగింపునకు వ్యతిరేకంగా ఈ నెల 19న దేశవ్యాప్తంగా టిసిఎస్ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని తన అనుబంధ సంఘాలకు, ఐటి కార్మికులకు సిఐటియు పిలుపునిచ్చింది. ఈ మేరకు సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ సోమవారం ఒక బహిరంగ ప్రకటన విడుదల చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో టిసిఎస్ రూ.2,55,324 కోట్ల ఆదాయాన్ని ఆర్జించిందని సిఐటియు గుర్తు చేసింది. టిసిఎస్ సిఇఓ తన వేతన పెంపుతో ఈ ఏడాది మొత్తంగా రూ. 28 కోట్లను అందుకున్నారని, మరోవైపు సగటు ఉద్యోగికి వేతన పెంపునకు నిరాకరించారని సిఐటియు విమర్శించింది.

నయా ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థ దురాశకు ఐటి రంగం ఒక పాఠ్యపుస్తక ఉదాహరణ అని సిఐటియు ఈ ప్రకటనలో పేర్కొంది. భారత్‌లో ఐటి ఉద్యోగులు తమ దేశీయ - అంతర్జాతీయ యజమానులకు భారీ మొత్తంలో మిగులును ఉత్పత్తి చేస్తారని, చాలావరకు ఎటువంటి కార్మిక హక్కులు లేకుండానే మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. చైనా, భారతీయ టెక్ పరికరాలు - సేవలను లక్ష్యంగా చేసుకుని అమెరికాలోని ట్రంప్ ప్రభుత్వం విధిస్తున్న సుంకాల కారణంగా అవుట్‌సోర్సింగ్ మార్జిన్‌లు తగ్గుతున్నాయని, దీంతో భారత ఐటి రంగం తీవ్రంగా ప్రభావితమవుతుందని తెలిపింది. ఈ రంగం అత్యంత ఆధునికమైన, వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలతో నడుస్తున్నది కాబట్టి, నూతన సాంకేతిక మార్పుల దెబ్బను ఎదుర్కొనే మొదటి రంగం ఇదేనని సిఐటియు తెలిపింది. పెరుగుతున్న ఆటోమేషన్ - ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం కారణంగా కోడింగ్ వంటి ఉద్యోగాలను తొలగించే ప్రమాదం ఉందని సిఐటియు తెలిపింది.

టిసిఎస్ రూ.47,000 కోట్లకు పైగా నగదు, నగదుకు సమానమైన నిధులను కలిగి ఉందని, దేశంలో అత్యంత నగదు అధికంగా ఉన్న ప్రైవేట్ కంపెనీలలో ఒకటిగా నిలిచిందని సిఐటియు తెలిపింది. అటువంటి సంస్థ తన ఉద్యోగులను రక్షించడానికి ఆర్థిక వనరులను ఉపయోగించకుండా వారిని తగ్గించుకోవడాన్ని ఎంచుకోవడం దుర్మార్గమని, ఇది టిసిఎస్ అసలు ఎజెండాను బహిర్గతం చేస్తోందని విమర్శించింది.

నా విధానాలనే తప్పు పడతారా?

- న్యాయ సంస్థలపై ట్రంప్ కన్నెర్ర

వాషింగ్టన్ : అసహాయులకు న్యాయ సహాయం అందిస్తున్న సంస్థలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కన్నెర్ర చేశారు. అక్రమ వలసదారులపై ట్రంప్ ఉక్కుపాదం మోపిన సమయంలో అనేకమంది అరెస్టయ్యారు. వారికి అవసరమైన న్యాయ సహాయం అందించాలని భావించిన టెక్సాస్ సివిల్ రైట్స్ ప్రాజెక్ట్ పలువురు న్యాయవాదులను సంప్రదించింది. గతంలో ట్రంప్ ఇమ్మిగ్రేషన్ విధానాలకు వ్యతిరేకంగా న్యాయస్థానాలలో పోరాడిన న్యాయవాదులు, వారికి ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థలు ఇప్పుడు అందుకు నిరాకరిస్తున్నాయి. ట్రంప్ ప్రభుత్వం తమపై పెట్టిన కేసులను ఎదుర్కోవడంతోనే సరిపోతోందని, ఇక వలసదారుల కేసులను ఎలా విచారించగలమని వారు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు.

తనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న న్యాయ సంస్థలను లక్ష్యంగా చేసుకొని మార్చి, ఏప్రిల్ నెలల్లో ట్రంప్ వరుసగా పలు కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేశారు. ఇమ్మిగ్రేషన్ కేసులు, ట్రాన్స్‌జెండర్ హక్కుల కోసం తమ సమయాన్ని వెచ్చిస్తున్న సంస్థలపై గతంలో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అవి అమెరికా ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్నాయని విమర్శించారు. ట్రంప్ రాజకీయ ప్రతీకార చర్యలతో భయపడిన అనేక న్యాయ సంస్థలు ప్రస్తుతం మౌనం వహిస్తున్నాయని రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది.

ట్రంప్‌నకు ఇష్టం లేని పనులు చేస్తే తమకు ముప్పు తప్పదని ఆ సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. రాయిటర్స్ సంస్థ 60 మందికి పైగా న్యాయవాదులను, 30 న్యాయ సంస్థలను ఇంటర్వ్యూ చేసి అభిప్రాయాలు సేకరించింది. ఆపన్నులకు అండగా నిలిచి ప్రభుత్వంపై న్యాయ పోరాటం చేయడానికి అవసరమైన ఆర్థిక వనరులు తమ వద్ద లేవని అవి చేతులెత్తేశాయి.

ప్రస్తుతం అమెరికాలో ట్రంప్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయస్థానాలలో దాఖలవుతున్న వ్యాజ్యాల సంఖ్య బాగా తగ్గిపోయింది. కొన్ని న్యాయ సంస్థలు తమతో కలిసి పనిచేసేందుకు సైతం వెనుకాడుతున్నాయని పౌర హక్కుల గ్రూపులు తెలిపాయి. ట్రంప్ తొలిసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు ఈ పరిస్థితి లేదు. ఆయన ఆదేశాలను న్యాయ సంస్థలు నిర్భయంగా కోర్టులలో సవాలు చేసేవి. ప్రభుత్వ ఇమిగ్రేషన్ విధానాలు, స్వచ్ఛంద సంస్థలకు నిధుల కోత, వేలాది మంది ఉద్యోగుల తొలగింపు వంటి కీలక అంశాలపై ఇప్పుడు నోరు విప్పే న్యాయవాదులు, సంస్థలే కన్పించడం లేదు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:

1. M/s శ్రీ సాయి శ్రీనివాస రైస్ మిల్, ప్రొప్రయిటర్ : పామర్తి శ్రీనివాసరావు, తండ్రి : పి. వీరయ్య, ఆర్ ఎస్ నెం.124/2, డి నెం.1-196/1, నరుకుళ్లపాడు గ్రామం, రెడ్డిగూడెం మండలం, కృష్ణా జిల్లా-521230.
2. శ్రీ పామర్తి శ్రీనివాసరావు (ప్రొప్రయిటర్, ఋణగ్రహీత & తనఖాదారు), తండ్రి : పి. వీరయ్య, హెచ్ నెం.1-196, రెడ్డిగూడెం మండలం, నరుకుళ్లపాడు, కృష్ణా జిల్లా-521230.
3. శ్రీ పామర్తి శ్రీనివాసరావు (హామీదారు & తనఖాదారు), తండ్రి : పి. శేషారావు, హెచ్ నెం. 52-5-6/1, క్వారీ రోడ్, మైత్రి నగర్, గుణదల, విజయవాడ అర్బన్, కృష్ణా జిల్లా-520004.
4. శ్రీ పామర్తి శ్రీనివాసరావు (హామీదారు & తనఖాదారు), తండ్రి : పి. శేషారావు, డి నెం.19-713, శ్రీ పూజిత రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.FF-3, మొదటి అంతస్తు, పెనమలూరు మండలం, కానూరు, NTR జిల్లా-521002.
5. శ్రీ పామర్తి శ్రీనివాసరావు (హామీదారు & తనఖాదారు), తండ్రి : పి. శేషారావు, డి నెం.2-75, పవన్ పుత్ర ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నెం.SF-2, రెండవ అంతస్తు, రామవరప్పాడు, NTR జిల్లా-521108.

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, మైలవరం బ్రాంచ్ నుండి M/s శ్రీ సాయి శ్రీనివాస రైస్ మిల్, ప్రొప్రయిటర్ : పామర్తి శ్రీనివాసరావు, తండ్రి : పి. వీరయ్య పొందిన లోన్ వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ఈ తేది నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం	వడ్డీ రేటు (2% పీనల్ వడ్డీతో కలిపి) (సం॥కి)
FOOD AND AGRO PROCESSING UNITS - AGRI TL A/c No.184003670029	రూ. 42,50,000/- తేది. 10.11.2023	రూ. 39,16,660/-	10.40%
AL-OCC A/c No. 6302261000012	రూ. 22,50,000/- తేది. 08.07.2020	రూ. 22,62,520/-	10.50%
FOOD AND AGRO PROCESSING UNITS - AGRI TL A/c No.184000592292	రూ. 43,82,000/- తేది. 08.12.2021	రూ. 16,85,670.49/-	10.90%
MSME-TL A/c No. 6302768000061	రూ. 53,00,000/- తేది. 08.07.2020	రూ. 16,20,655.80/-	12.20%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని తేది 23.07.2025 న నిరర్ధక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.94,85,506.29 (అక్షరాల తొంభై నాలుగు లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల ఆరు రూపాయల ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే) ఇందులో లోన్ ఖాతా నెం.184003670029 క్రింద రూ.39,16,660/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల పదహారు వేల ఆరు వందల అరవై రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

శ్రీ పామర్తి శ్రీనివాసరావు, తండ్రి : పామర్తి శేషారావు ఖాతా నెం.184003670029 కొరకు **రూ.42,50,000/- (నలభై రెండు లక్షల యాభై వేలు రూపాయలు మాత్రమే)** వడ్డీతో సహా పరిమితి వరకు రుణ సౌకర్యాల కొరకు ఋణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటర్‌కు చెల్లించవలసిన లేదా జరిగిన అన్ని బాధ్యతలు మరియు బకాయిలు తీర్చడానికి మరియు డిమాండ్ చేసిన అన్ని ఋణాల చెల్లింపుకు హామీ ఇవ్వబడినది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

1) కృష్ణా జిల్లా, రెడ్డిగూడెం మండలం, నరుకుళ్లపాడు గ్రామం, నరుకుళ్లపాడు గ్రామ పంచాయితీ యొక్క ఆర్.ఎస్ నెం.124/2, ఉప-విభజన ఆర్ ఎస్ నెం.124/2B వద్ద విస్తీర్ణం ఎకరా 0-52 సెంట్లు లేదా 2516.8 చ॥గ॥లులోని భూమితో పాటు శ్రీ సాయి శ్రీనివాస రావు రైస్ మిల్ పేరుతో రైస్ మిల్ డోర్ నెం.1-196/1 మరియు అసెస్‌మెంట్ నెం.48 తో కలదు మరియు ప్రతిపాదిత ఇతర నిర్మాణాలు. **హద్దులు : తూర్పు** : పంట కాలువ, **దక్షిణం** : పటాపంచుల చిన వెంకటేశ్వర రావు గారి భూమి, **పడమర** : రోడ్డు, **ఉత్తరం** : పటాపంచుల రత్తమ్మ మరియు ఇతరులు యొక్క భూమి.
టైటిల్ హోల్డర్ : శ్రీ పామర్తి శ్రీనివాసరావు, తండ్రి : పి. వీరయ్య

2(ఎ) కృష్ణా జిల్లా, రెడ్డిగూడెం మండలం, నరుకుళ్లపాడు గ్రామం, నరుకుళ్లపాడు గ్రామ పంచాయితీ యొక్క ఆర్.ఎస్ నెం.135/6 వద్ద విస్తీర్ణం 290.4 చ॥గ॥లులోని ఇంటి స్థలంతో పాటు ఎ.సి.సి. రూఫ్ షెడ్ డోర్ నెం.1-196 మరియు అసెస్‌మెంట్ నెం.49 తో కలదు. **హద్దులు : తూర్పు** : పంట కాలువ, **దక్షిణం** : పామర్తి సత్యనారాయణ గారి భూమి, **పడమర** : రోడ్డు, **ఉత్తరం** : పామర్తి సత్యనారాయణ గారి భూమి.
టైటిల్ హోల్డర్ : శ్రీ పామర్తి శ్రీనివాసరావు, తండ్రి : పి. వీరయ్య

2(బి) కృష్ణా జిల్లా, రెడ్డిగూడెం మండలం, నరుకుళ్లపాడు గ్రామం, నరుకుళ్లపాడు గ్రామ పంచాయితీ యొక్క ఆర్.ఎస్ నెం.135/6 వద్ద విస్తీర్ణం 217.8 చ॥గ॥లులోని ఇంటి స్థలంతో పాటు ఆర్.సి.సి. భవనం డోర్ నెం.1-196 మరియు అసెస్‌మెంట్ నెం.49 తో కలదు. **హద్దులు : తూర్పు** : పిడపర్తి పిచ్చి రెడ్డి గారికి చెందిన స్థలంతో పాటు ప్లాంట్, **దక్షిణం** : పిడపర్తి పిచ్చిరెడ్డి గారి భూమి, **పడమర** : రోడ్డు, **ఉత్తరం** : పామర్తి సత్యనారాయణ గారి ఇల్లు మరియు స్థలం.
టైటిల్ హోల్డర్ : శ్రీ పామర్తి శ్రీనివాసరావు, తండ్రి : పి. వీరయ్య

3(ఎ) కృష్ణా జిల్లా, మైలవరం మండలం, మైలవరం సబ్-రిజిస్ట్రీ, తోలుకోడు గ్రామ పంచాయితీ, తోలుకోడు గ్రామం, ఆర్.ఎస్ నెం.3/4 నందు విస్తీర్ణం ఎకరా 0-43 సెంట్లు లేదా 2081.2 చ॥గ॥లులోని భూమి. **హద్దులు : తూర్పు** : పాలవాగు, **దక్షిణం** : కరందిమల్ల శ్రీరామ్ మూర్తి మరియు ఇతరులు యొక్క భూమి, **పడమర** : గుంజ గురవయ్య గారి భూమి, **ఉత్తరం** : రాజులపాటి వెంకయ్య గారి భూమి.
టైటిల్ హోల్డర్ : శ్రీ పామర్తి శ్రీనివాసరావు, తండ్రి : పామర్తి వీరయ్య.

3(బి) కృష్ణా జిల్లా, మైలవరం మండలం, మైలవరం సబ్-రిజిస్ట్రీ, తోలుకోడు గ్రామ పంచాయితీ, తోలుకోడు గ్రామం, ఆర్.ఎస్ నెం.3/6 నందు విస్తీర్ణం ఎకరా 0-25 సెంట్లు లేదా 1210 చ॥గ॥లులోని భూమి. **హద్దులు : తూర్పు** : వెంకటేశ్వరరావు గారి భూమి, **దక్షిణం** : పామర్తి బిక్షాపతి గారి భూమి, **పడమర** : కందిమల్ల నాగయ్య గారి భూమి, **ఉత్తరం** : కందిమల్ల శ్రీరామ్ మూర్తి గారి భూమి.
టైటిల్ హోల్డర్ : శ్రీ పామర్తి శ్రీనివాసరావు, తండ్రి : పామర్తి వీరయ్య.

4) కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయితీ ఏరియా, కానూరు యొక్క ఆర్.ఎస్ నెం.20/5A నందు మొత్తం విస్తీర్ణం 238.8 చ॥గ॥లులోని అవిభాజ్యమైన ఉమ్మడి వాటా 24 చ॥గ॥లులోని "శ్రీ పూజిత రెసిడెన్సీ" మొదటి అంతస్తులోని ప్లింత్ ఏరియా 526 చ॥అ॥లుతో ఫ్లాట్ నెం.FF-3 డోర్ నెం. 19-713 మరియు 30 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 116 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా మరియు లిఫ్ట్, జనరేటర్‌తో కలదు. **హద్దులు : తూర్పు** : ఫ్లాట్ నెం.12 యొక్క ఆస్తి, 43 అ॥లు, **దక్షిణం** : ఫ్లాట్ నెం.6 యొక్క ఆస్తి, 50 అ॥లు, **పడమర** : 30 అ॥ల వెడల్పు రోడ్డు, 43 అ॥లు, **ఉత్తరం** : మురుగూడు సూర్య కుమారి గారి ఆస్తి, 50 అ॥లు. **మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.FF-3 యొక్క హద్దులు : తూర్పు** : కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఈ ఆస్తి యొక్క ఫ్లాట్ నెం.FF-3 మరియు ఫ్లాట్ నెం.FF-4 కు మధ్యన ఉన్న ఉమ్మడి గోడ.
టైటిల్ హోల్డర్ : శ్రీ పామర్తి శ్రీనివాసరావు, తండ్రి : శేషారావు.

5) ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామ పంచాయితీ ఏరియా, రామవరప్పాడు యొక్క ఆర్.ఎస్ నెం.126/2A, డోర్ నెం. 2-75 నందు మొత్తం విస్తీర్ణం 407 చ॥గ॥లులోని అవిభాజ్యమైన ఉమ్మడి వాటా 25.43 చ॥గ॥లులోని "పవన్ పుత్ర ఎన్‌క్లేవ్" రెండవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 760 చ॥అ॥లుతో ఫ్లాట్ నెం.SF-2 మరియు 20 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 10 చ॥అ॥ల పార్కింగ్ మరియు లిఫ్ట్, జనరేటర్‌తో కలదు. **హద్దులు : తూర్పు** : కోల సాంబశివ రావు గారు ఇతరులకు అమ్మిన ఆస్తి, 50.9 అ॥లు, **దక్షిణం** : 16.6 అ॥ల వెడల్పు పంచాయితీ బజార్, 72.0 అ॥లు, **పడమర** : నూకల మంగయ్య నాయుడు గారి ఆస్తి, 53.0 అ॥లు, **ఉత్తరం** : పుప్పలపాటి సత్యవాణి గారి ఆస్తి, 69.3 అ॥లు. **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.SF-2 యొక్క హద్దులు : తూర్పు** : కారిడార్, **దక్షిణం** : ఉమ్మడి గోడ, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై. **టైటిల్ హోల్డర్ : శ్రీ పామర్తి శ్రీనివాసరావు, తండ్రి : శేషారావు**

తేది: 28.07.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సాగు భూమికే పట్టాలివ్వాలి

- రిజర్వ్ ఫారెస్టు భూములు వద్దు
- సర్వేను బహిష్కరించిన కాకర్లవలస గిరిజనులు

ప్రజాశక్తి-రామభద్రపురం

రామభద్రపురంమండల పరిధిలోని కాకర్లవలస, కారేడువలస గిరిజన గ్రామాల్లో సోమవారం రిజర్వు ఫారెస్టు, రెవెన్యూ అధికారులు చేపట్టిన భూ సర్వేను గిరిజనులు బహిష్కరించారు. తాము దశాబ్దకాలం నుంచి సాగు చేస్తున్న భూములకే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వే చేయడానికి వచ్చిన అధికారులను నెట్టివేయడమే కాకుండా గిరిజనులు పోలీసులతో తీవ్ర వాగ్వివాదం చేశారు. తమ భూములు కాకుండా ఎక్కడో కొండమీద ఉన్న రిజర్వు ఫారెస్టు భూములు తమకు కేటాయించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. కొండలను తమకు అప్పగించి తాము సాగు చేస్తున్న భూములను లాగేసుకోవడంపై గిరిజనులు తీవ్రంగా మండిపడ్డారు. పార్వతీపురం ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ మహేంద్ర ఆధ్వర్యంలో ఒకటీమ్, మండల సర్వేయర్ వంగపండు సాయికుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులతో ఒక టీము ఆ గ్రామం వెళ్లి నచ్చజెప్పేందుకు ప్రయత్నించగా గిరిజనులంతా ససేమిరా అన్నారు. ప్రస్తుతం తాము సాగుచేసుకుంటున్న భూములు తప్ప వేరే చర్చలు లేవని ఖరాకండిగా తేల్చి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోను ఆర్‌ఎఫ్‌ఆర్ భూముల్లోకి తాము వెళ్లబోమని తేల్చి చెప్పారు. దీంతోఎస్ఐ ప్రసాదరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి వారికి నచ్చజెప్పడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఎపిఐఐసికి కేటాయించిన భూములను గిరిజనులు ఎలా స్వాధీనం చేసుకుంటారని అధికారులు ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమి గిరిజనులకే దక్కుతుందని సిఐటియు నాయకుడు బలసా శ్రీను స్పష్టం చేశారు. దీంతో రెవెన్యూ, ఫారెస్టు అధికారులు వెనుదిరిగారు. ఈ ఆందోళనలో గిరిజన నాయకులు తౌడమ్మ, లక్ష్మీ, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఉక్కువ్యర్థాలతో రోడ్డు నిర్మాణం

- మంత్రి బిసి జనార్థన్‌రెడ్డి

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

ఉక్కు పరిశ్రమల నుంచి వెలువడే స్టీల్‌స్లాగ్ అనే వ్యర్థ పదార్థాన్ని రహదారుల నిర్మాణం, మరమ్మతుల పనుల్లో వినియోగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి చెప్పారు. స్టీల్‌స్లాగ్, తారుతో తయారు చేయబడిన 'ఎకోఫిక్స్' మిశ్రమాన్ని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం మందడం జడ్‌పి హైస్కూల్ వద్ద రోడ్డు నిర్మాణం ప్రక్రియలో ఉపయోగించారు. ఈ ప్రక్రియను సోమవారం మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కొత్త ఎకోఫిక్స్ మిశ్రమ పదార్థం పర్యావరణహితంగా, లాభదాయకంగా ఉంటుందని చెప్పారు. ఇన్‌స్టెంట్ యూజ్ మెటీరియల్ కావడంతో అవసరం వచ్చిన వెంటనే రోడ్డుపై గుంతల్ని పూడ్చేందుకు ఉపయోగించవచ్చని, వర్షాకాలం కూడా ఇది సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. సిఆర్ఆర్ఐ (సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) శాస్త్రజ్ఞులు పరీక్షించి, రోడ్డు నిర్మాణంలో వినియోగిస్తున్న అన్ని పదార్థాల కంటే మన్నికగా, తక్కువ ఖర్చుతో పనిచేసే ఉత్తమ పదార్థంగా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్‌అండ్‌బి ఎఇఇ రాజశేఖర్, డిఇఇ లక్ష్మీనారాయణ, ఇఇసి విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం ప్రక్రియను పరిశీలిస్తున్న బిసి జనార్ధన్ రెడ్డి

మహారాజశ్రీ విజయవాడ నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్ లో ఓ.ఎస్.నెంబర్. 405 / 2024

బిట్వీన్:
ఐసిఐసి బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ, రిప్రజెంటెడ్ బై జిపిఏ హోల్డర్, విజయవాడ.
...వాది

మరియు
1. సత్యనారాయణ పెరుమాళ్ళ, S/o. పి. రాఘవయ్య, నివాసం: డోర్ నెం. 5-55-83/2, సెంటర్ పబ్లిక్ స్కూల్ వెనుక, బ్రోడి పేట్, గుంటూరు-522002.
2. పెరుమాళ్ళ రాఘవ రావు, S/o.పి.సత్యనారాయణ, నివాసం : డోర్ నెం. 5-55-83/2, సెంటర్ పబ్లిక్ స్కూల్ వెనుక, బ్రోడి పేట్, గుంటూరు-522002.
...ప్రతివాదులు

పై నెంబరు దావా నందు పైన తెలిపిన ప్రతివాదులుకు దావా సమన్లు అందజేయు నిమిత్తం ది.01.09.2025 వ తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన ప్రతివాదులు వాయిదా రోజు ఉదయం గం.10.30 ని. లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యడల వారి పరోక్షమందు సదరు పై దావా తీర్మానము కాబడునని ఇందు మూలముగా తెలియ చేయటమైనది.
(కోర్ట్ వారి ఉత్తర్వులు ప్రకారము)

వాయిదా తేది : 01.09.2025

ఇట్లు
కునుకు రాజశేఖర్,
వాది తరుపు అడ్వకేట్,
గాంధీ నగర్,
విజయవాడ-520003

ప్రధాని మోడీతో గోవా గవర్నరు అశోక్ గజపతిరాజు భేటీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో గోవా గవర్నరు అశోక్ గజపతిరాజు భేటీ అయ్యారు. గోవా గవర్నరుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అశోక్ గజపతిరాజు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. అందులో భాగంగానే ప్రధాని మోడీని సోమవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. తనను గోవా గవర్నరుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య వివిధ అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.

నిందితులు

పాఠశాల తాగునీటి ట్యాంక్‌లో విషం కలిపిన శ్రీరామ్ సేన నేత అరెస్టు

బెళగావి : ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వ పాఠశాలలోని తాగునీటి ట్యాంక్‌లో విషం కలిపిన శ్రీరామ్ సేన నాయకుడ్ని కర్ణాటక పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. పాఠశాల హెడ్‌మాస్టర్ ముస్లిం అనే కారణంతోనే శ్రీరామ్ సేన నాయకుడు సాగర్ పాటిల్ ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలోని బెళగావి జిల్లా సౌందట్టి తాలుకాలోని హులికట్టిలోని పాఠశాలలో 20 రోజుల క్రితం ఈ సంఘటన జరిగింది. నీటి ట్యాంక్‌లో విషం కలపడంతో 12 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. పాఠశాలలో మొత్తం 41 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ దారుణ ఘటన వివరాలను జిల్లా ఎస్‌పి భీమశంకర్ గులేద్ సోమవారం విలేకరులకు వెల్లడించారు. తన స్నేహితులు కృష్ణ మదార్, నాగనగౌడ పాటిల్‌తో కలిసి సాగర్ పాటిల్ నీటి ట్యాంక్‌లో విషం కలిపినట్లు నిర్ధారణ అయిందని చెప్పారు. పాఠశాలలో 13 ఏళ్ల నుంచి హెడ్‌మాస్టర్‌గా పనిచేస్తున్న సులేమాన్ గోరినాయక్‌ను తొలగించాలనే లక్ష్యంతోనే ఈ కుట్ర పన్నినట్లు తెలిపారు. మునవల్లి పట్టణంలో పురుగుల మందును కొనుగోలు చేశారని, దాన్ని ఒక డ్రింక్ బాటిల్‌లో కలిపారని తెలిపారు. జులై 14న ఆ డ్రింక్ బాటిల్‌ను ఆ పాఠశాలలోనే చదివే విద్యార్థి చేత నీటి ట్యాంక్‌లో కలిపించారని చెప్పారు. ఇందుకోసం విద్యార్థికి రూ.500, స్నాక్స్, చాక్లెట్లు లంచంగా ఇచ్చారని చెప్పారు. నిందితులు ముగ్గురినీ అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై సౌందట్టి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని, దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

రష్యా యుద్ధానికి సాయపడుతున్నారు !

- భారత్‌పై ట్రంప్ సహాయకుడి ఆరోపణలు

వాషింగ్టన్ : మాస్కో నుంచి చమురు కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న యుద్ధానికి భారత్ ఆర్థికంగా సాయపడుతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహాయకుడు, శ్వేతసౌధంలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ స్టీఫెన్ మిల్లర్ ఆరోపించారు. రష్యా నుంచి చమురు కొనుగోలును ఆపేయాలని, లేకుంటే జరిమానా తప్పదని భారత్‌పై ట్రంప్ ఒత్తిడి పెంచుతున్న తరుణంలో మిల్లర్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఫాక్స్ న్యూస్‌కు చెందిన 'సండే మార్నింగ్ ఫీచర్స్'కు మిల్లర్ ఇంటర్వ్యూ ఇస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ట్రంప్ చెప్పింది చాలా స్పష్టంగా ఉంది. రష్యా నుంచి చమురును కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌పై ఆ దేశం చేస్తున్న యుద్ధానికి భారత్ ఆర్థికంగా చేయూతనందించడం ఆమోదయోగ్యం కాదని ట్రంప్ చెప్పారు' అని అన్నారు. అమెరికా హెచ్చరికలు ఎలా ఉన్నప్పటికీ రష్యా నుంచి చమురు కొనుగోలును భారత్ కొనసాగిస్తుందని న్యూఢిల్లీలోని ప్రభుత్వ వర్గాలు ఇప్పటికే స్పష్టం చేశాయి.

నాడు లేని నిబంధన నేడెందుకు?

- బీహార్‌లో 'సర్' కోసం ప్రజల నుంచి పౌరసత్వ రుజువు కోరడంపై వెల్లువెత్తుతున్న ప్రశ్నలు

న్యూఢిల్లీ : 2002-03లో దేశంలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ చేపట్టినప్పుడు ఎన్నికల కమిషన్ పౌరసత్వానికి సంబంధించిన రుజువులేవీ కోరలేదు. అలాంటప్పుడు ఈ సంవత్సరం దానిని ఎందుకు కోరుతోంది?. బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) చేపట్టడానికి ప్రజల నుంచి పౌరసత్వ రుజువు కోరానని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల సుప్రీంకోర్టుకు సమర్పించిన కౌంటర్ అఫిడవిట్‌లో తెలియజేసింది. కమిషన్ పూర్వ రికార్డులను, వివిధ సందర్భాలలో మీడియాలో వచ్చిన వార్తలను నిశితంగా పరిశీలించినప్పుడు అందుకు భిన్నమైన దృశ్యం కన్పించింది.

ప్రజల భాగస్వామ్యంతో నాటి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ

2002-03లో ఓటర్ల జాబితాను సవరించినప్పుడు పౌరసత్వానికి సంబంధించిన పత్రాలను కోరలేదు. ఆ సంవత్సరం అక్టోబర్ 6న ఇసి విడుదల చేసిన పత్రికా ప్రకటన ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. 2002, 2003లో రెండు సంవత్సరాల పాటు బీహార్ సహా మొత్తం 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితాను రూపొందించామని అందులో వివరించారు. ఇంటింటికీ తిరిగి ఓటర్లను సర్వే చేశామని తెలిపారు. పౌరసత్వ రుజువును కోరినట్లు అందులో ఎక్కడా ప్రస్తావించలేదు. స్థానిక సంస్థల వద్ద ఓటర్ల జాబితాల ప్రతులను ముందుగానే ఉంచామని, పౌరుల క్రియాశీలక భాగస్వామ్యంతో పరిశీలన పూర్తి చేశామని చెప్పారు. ఐదు రాష్ట్రాలలో గ్రామసభలు నిర్వహించినట్లు కూడా తెలిపారు. అంటే ఓటర్ల జాబితా సమగ్ర సవరణలో అప్పుడు ప్రజలను భాగస్వాములను చేశారన్న మాట.

ఇప్పుడు 'సర్' కోసం నిబంధనలు మార్చేశారు. బీహార్‌లో జరిపిన సవరణలో పౌరసత్వ రుజువు చూపాలన్న నిబంధనను ముందుకు తెచ్చారు. ఒకవేళ గతంలో కూడా ఇలాంటి నిబంధనే ఉండి ఉంటే ఆ ఆదేశాలు ఇప్పుడు ఇసి వెబ్‌సైటులో ఎందుకు కన్పించడం లేదు? ఒకవేళ అలాంటి ఆదేశమే ఉంటే దానిని ఇసి బయటపెట్టి ఊహాగానాలు, వివాదాలకు తెర దించవచ్చు కదా?. ఈ ప్రశ్నలకు జవాబు చెప్పాల్సింది మాత్రం కేంద్ర ఎన్నికల సంఘమే. కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై ఇప్పటికే సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

ఐదేళ్లలో రూ.7.08 లక్షల కోట్ల జిఎస్‌టి ఎగవేత

- గణాంకాలను వెల్లడించిన కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో / బిజినెస్ డెస్క్

2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఐదేళ్లలో దాదాపు రూ.7.08 లక్షల కోట్ల పన్ను ఎగవేత జరిగినట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. ఇందులో దాదాపు రూ.1.79 లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటిసి) మోసాలు ఉన్నాయని పేర్కొన్నారు. సోమవారం లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ.2.23 లక్షల కోట్లకుపైగా జిఎస్‌టి ఎగవేతను సిజిఎస్‌టి ఫీల్డ్ అధికారులు గుర్తించారని, 2025 ఆర్థిక సంవత్సరంలో 30,056 జిఎస్‌టి ఎగవేత కేసులను గుర్తించినట్లు తెలిపారు. ఇందులో సగానికిపైగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు సంబంధించినవే ఉన్నాయని పేర్కొంది. ఈ కేసుల్లో రూ.58,772 కోట్ల పన్ను ఎగవేత జరిగిందని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2.30 లక్షల కోట్ల జిఎస్‌టి ఎగవేత, 2023లో దాదాపు రూ.1.32 లక్షల కోట్ల జిఎస్‌టి ఎగవేతను గుర్తించారని, 2022లో రూ.73,238 కోట్లు, 2021లో రూ.49,384 కోట్ల జిఎస్‌టి ఎగవేత జరిగిందని అధికారులు గుర్తించారు. గడిచిన ఐదేళ్లలో సిజిఎస్‌టి ఫీల్డ్ అధికారులు 91,370 కేసుల్లో దాదాపు రూ.7.08 లక్షల కోట్ల జిఎస్‌టి ఎగవేతను అధికారులు గుర్తించారన్నారు. ఈ కాలంలో స్వచ్ఛంద డిపాజిట్లతో వసూలు చేసిన పన్నులు రూ.1.29 లక్షల కోట్లకుపైగా ఉన్నాయన్నారు.

2021 నుంచి 2025 ఆర్థిక సంవత్సరం మధ్య 44,938 కేసుల్లో దాదాపు రూ.1.79 లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పన్ను ఎగవేత వేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, జిఎస్‌టి పన్ను ఎగువేతను నివారించేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి చౌదరి పేర్కొన్నారు. ఇ-ఇన్వాయిస్‌తో డిజిటలైజేషన్, జిఎస్‌టి రివ్యూ తదితర చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే చర్యలన్నీ పన్ను ఎగవేతదారులను పట్టుకోవడంలో సహాయపడతాయని తెలిపారు. 2024-25లో నికర సిజిఎస్‌టి వసూళ్లు సవరించిన అంచనాల్లో 96.7 శాతమని అన్నారు. నికర సిజిఎస్‌టిలో సిజిఎస్‌టి, ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టి, పరిహార సెస్ ఉన్నాయని తెలిపారు. 2025తో వాస్తవ వసూళ్లు రూ.10.26 లక్షల కోట్లకుపైగా ఉండగా, సవరించిన అంచనాలు దాదాపు రూ.10.62 లక్షల కోట్లు అని అన్నారు. 2024లో నికర సిజిఎస్‌టి వసూళ్లు రూ.9.57 లక్షల కోట్లకుపైగా ఉన్నాయి. సవరించిన అంచనాలు రూ.9.56 లక్షల కోట్లలో 100.1 శాతమని అన్నారు.

బోయింగ్ కార్మికుల సమ్మె

- అమెరికా రక్షణ ప్రాజెక్ట్‌లకు తీవ్ర ఆటంకం
- ఆదివారం నాటి చర్చలు విఫలం

వర్జీనియా : ప్రముఖ విమానాల తయారీ సంస్థ బోయింగ్ పరిశ్రమలో సమ్మె సైరెన్ మోగింది. అమెరికాలోని బోయింగ్ డిఫెన్స్ కర్మాగారంలో వేలాదిమంది కార్మికులు నిరసనకు దిగారు. ఆదివారం అర్ధరాత్రివరకు యాజమాన్యంతో జరిపిన చర్చలు విఫలమయ్యాయి. అనంతరం కార్మిక సంఘం ఐఎఎం సమ్మెను ప్రకటించింది. మిస్సోరీలోని సెయింట్ లూయిస్, సెయింట్ చార్లెస్, ఇల్లినాయిస్ లోని మాస్కోటాలోని కర్మాగారాల్లో పని నిలిచిపోయిందని యాజమాన్యం తెలిపింది..

సమ్మె ఎందుకు :

ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ మెషినిస్ట్స్ అండ్ ఏరోస్పేస్ వర్కర్స్ డిస్ట్రిక్ట్ - 837 (ఐఎఎం) సంఘం నేతృత్వంలో 3500 మంది కార్మికులు గత కొన్ని రోజులుగా కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత , ఆరోగ్య సంరక్షణ తదితర డిమాండ్ల పరిష్కారం కోసం పోరాడుతున్నారు. అయితే బోయింగ్ యాజమాన్యం కార్మికుల డిమాండ్లను అంగీకరించకుండా నాలుగేళ్ల ఒప్పందాన్ని ప్రకటించింది. ఈ ఒప్పందాన్ని ఓటింగ్ ద్వారా కార్మికులు తిరస్కరించారు. తమ నైపుణ్యాన్ని , దేశ రక్షణలో తమ శ్రమను గుర్తించాలని వారు కోరుతున్నారు. ఈ సమ్మెతో అమెరికా రక్షణ వ్యవస్థకు అత్యంత కీలకమైన ఎఫ్-15 యుద్ధ విమానాలు, టి-7ఎ, ఎఫ్/ఎ-16, ఎంక్యూ-25 డ్రోన్ రిఫ్యూలింగ్ వంటి అధునిక ఆయుధాలు, యుద్ధ విమానాల ఉత్పత్తి నిలిచిపోనుంది. మరోవైపు బోయింగ్ యాజమాన్యం ఇటీవల కాలంలో జరిగిన బోయింగ్ విమానాల ప్రమాదాల కారణంగా నష్టాలొచ్చాయని కార్మికుల డిమాండ్‌లు అంగీకరించలేమని, వేరే కార్మికులతో పని చేయిస్తామని, సమ్మె ప్రభావం సంస్థపై పెద్దగా ఉండదని ప్రకటించింది..మరోవైపు ఈ ఏడాది రెండో త్రైమాసంలో నష్టాలు తగ్గాయని, తమ డిమాండ్‌లు యాజమాన్యం అంగీకరించే వరకు సమ్మె కొనసాగుతుందని వారు ప్రకటించారు.

ఆహారం కోసం వెళ్తే కంట్లో కాల్చారు!

- గాజాలో ఇజ్రాయిల్ దళాల ఘాతుకాలు
- తాజా దాడుల్లో 57మంది మృతి

గాజా : ఆకలితో విలవిలలాడుతూ ఆహార కేంద్రాలకు చేరుకుంటున్న అభాగ్యులపై ఇజ్రాయిల్ సేనలు అమానుషంగా వ్యవహరిస్తున్నాయి. గాజాలో అమెరికా, ఇజ్రాయిల్ మద్దతుతో నడుస్తున్న జిహెచ్‌ఎఫ్ కేంద్రాల వద్ద పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. ఏ మూల నుంచి కాల్పులు జరుగుతాయో తెలీక అన్నార్తులు భయం గుప్పిట్లో ప్రాణాలు అరచేత పట్టుకొని వేచి చూస్తున్నారు. తాజాగా ఓ పాలస్తీనా యువకుడు తన కుటుంబ ఆహార అవసరాల కోసం సహాయ కేంద్రం వద్ద వేచి ఉండగా ఇజ్రాయిల్ సైనికులు అతని తలపై గురి పెట్టి కాల్పులు జరపడంతో ఎడమ కన్ను కోల్పోయాడు.

తన శరీరంలోకి అప్పటికే బుల్లెట్ దిగిందని, అయినా ఇజ్రాయిల్ సైనికులు తనపై కాల్పులు కొనసాగించారని 14 సంవత్సరాల అబ్దుల్ రహమాన్ అబూ జబార్ చెప్పాడు. కాల్పులకు భయపడిపోయానని, చావు తప్పదని అనుకున్నాననితెలిపాడు. ఆస్పత్రి పడకపై కంటి మీద బ్యాండేజ్ కట్టుతో కన్పించిన జబార్ ఆ సంఘటనను తలచుకొని వణికిపోయాడు. 'ఆహార పంపిణీ కేంద్రానికి వెళ్లడం అదే మొదటిసారి. కుటుంబ సభ్యులకు, నాకు తినడానికి ఏమీ లేకపోవడంతో అక్కడికి వెళ్లాను. జనంతో కలిసి ముందుకు నడిచాను. ఐదు గంటల తర్వాత పంపిణీ కేంద్రం వద్దకు చేరుకున్నా. ఇజ్రాయిల్ సైనికులు కాల్పులు మొదలు పెట్టడంతో మేమంతా పరుగులు తీశాం. అప్పుడు కూడా వారు కాల్పులు ఆపలేదు. ఆ కాల్పుల హోరులో నా శరీరంలో ఏదో విద్యుత్ ప్రసరించినట్లు ఫీలై కింద పడిపోయా. ఎక్కడున్నానో తెలియలేదు. చివరికి ఎలాగో లేచాను. నా తలపై కాల్పులు జరిగాయని ఓ వ్యక్తి చెప్పాడు' అని వివరించాడు.

ఆస్పత్రిలో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. విద్యుత్ లేకపోవడంతో వైద్యుడు ఫోన్ లైట్‌తోనే జబార్‌ను పరీక్షించారు. ఏమైనా కన్పిస్తోందా అని ఆయన అడిగారు. జబార్ ఏమీ చూడలేకపోయాడు. కాల్పుల కారణంగా జరిగిన గాయంతో జబార్ కన్ను దెబ్బతిన్నదని వైద్యుడు నిర్ధారించారు. అతనికి శస్త్రచికిత్స చేశారు కానీ చూపు వస్తుందా లేదా అన్నది తెలియడం లేదు.

ఒక్కరోజే మార్చురీకి 119 మృతదేహాలు

ఇజ్రాయిల్ దళాల దాడితో దెబ్బతిన్న భవనాలు, ఇతర ప్రదేశాల శిథిలాల నుంచి వెలికితీసిన మృతదేహాలు ఆస్పత్రులకు చేరుకుంటున్నాయి. ఒక్క ఆదివారం నాడే 119 మృతదేహాలను తీసుకొచ్చారు. గాయాలపాలైన 866 మందికి చికిత్స జరుగుతోంది. ఆదివారం ఇజ్రాయిల్ దళాలు జరిపిన కాల్పులలో 92 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో సహాయ కేంద్రాల వద్ద చనిపోయిన వారే 56 మంది ఉన్నారు.

56 మంది మృతి, వారిలో 27మంది ఆహార కేంద్రాల వద్దే

సోమవారం జరిగిన దాడుల్లో మరణించిన వారు 56మంది కాగా, వారిలో 27మంది ఆహారం కోసం వచ్చి ప్రాణాలు కోల్పోయిన వారే. ఆహారంతో కూడిన బాక్స్‌ను గాల్లో నుండి కిందకి విసిరి వేయడంతో అది శిబిరంపై పడి ఒక వ్యక్తి మరణించారు. ఆ వ్యక్తిని అల్ అక్సా అమరవీరుల ఆస్పత్రిలో పనిచేసే మెడికల్ సిబ్బందిగా గుర్తించారు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో రోజుకు కనీసం 600 సహాయక ట్రక్కుల ఆహారం అవసరం కాగా, జులై 27న ఆంక్షలు సడలించినప్పటి నుండి ఇప్పటివరకు కేవలం 84 ట్రక్కులు మాత్రమే వచ్చాయి.

అవరోధాలు తొలగిస్తేనే బందీలకు సాయం : హమాస్

గాజాలోని ప్రజలకు సాయమందించేందుకు వీలుగా మానవతా కారిడార్లను ఇజ్రాయిల్ తెరిస్తేనే గాజాలోని ఇజ్రాయిల్ బందీలకు రెడ్‌క్రాస్ కమిటీ సాయాన్ని అందించగలుగుతుందని హమాస్ తేల్చి చెప్పింది. గాజాలోకి ప్రజలు, నిత్యావసరాల రవాణాపై విధించిన నిర్బంధాలను ఇజ్రాయిల్ శాశ్వతంగా తొలగించాలని, పంపిణీ సమయంలో వైమానిక దాడులు ఆపేయాలని, అప్పుడే రెడ్‌క్రాస్‌తో సమన్వయం చేసుకొని బందీలకు సాయపడతామని చెప్పింది. గాజాలో ఇప్పటికీ 50 మంది బందీలుగా ఉన్నారని ఇజ్రాయిల్ చెబుతోంది. వీరిలో 20 మందే ప్రాణాలతో ఉన్నట్లు తెలుస్తోంది.

తన వద్ద బందీగా ఉన్న ఇజ్రాయిల్ పౌరుడు డేవిడ్ ఓ గోతిని తవ్వుతున్న దృశ్యానికి సంబంధించిన వీడియోను హమాస్ మూడు రోజుల క్రితం విడుదల చేసింది. ఇది హమాస్ విడుదల చేసిన రెండో వీడియో. తాజా వీడియోలో బక్కచిక్కిపోయి అస్థిపంజరంలా ఉన్న డేవిడ్ ఒక గోతిని తవ్వుతూ కన్పించాడు. తాను చనిపోయిన తర్వాత పూడ్చి పెట్టేందుకే ఈ గోతిని తవ్వుతున్నానని అతను చెప్పాడు. డేవిడ్ వీడియోపై అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్ సహా పశ్చిమ దేశాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. గాజాలో బందీల పరిస్థితిపై చర్చించడానికి మంగళవారం ఐరాస భద్రతా మండలి ప్రత్యేకంగా సమావేశమవుతుందని ఇజ్రాయిల్ విదేశాంగ శాఖ ప్రకటించింది.

నెతన్యాహూపై వారెంట్లు ఉపసంహరించుకోకపోతే చంపేస్తాం

- బ్రిటన్ ప్రాసిక్యూటర్‌కు బెదిరింపులు



హేగ్ : గాజాలో ఇజ్రాయిల్ నేతల యుద్ధ నేరాలపై విచారణను అడ్డుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. అంతర్జాతీయ నేర న్యాయస్థానం (ఐసిసి)లో బ్రిటన్ చీఫ్ ప్రాసిక్యూటర్‌గా ఉన్న కరీంఖాన్‌కు బెదిరింపులు వస్తున్నాయి. ఆంక్షలు విధిస్తామని, చంపుతామని హెచ్చరిస్తున్నారు. ఇజ్రాయిల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహూ, మాజీ రక్షణ మంత్రి గల్లాంట్‌పై జారీ చేసిన అరెస్ట్ వారంట్లను ఉపసంహరించుకోవాల్సిందిగా బ్రిటన్, అమెరికా అధికారులు ఆయనపై ఒత్తిడి పెంచుతున్నారు. ఇజ్రాయిల్ నేతలపై కేసును కొనసాగిస్తే ఖాన్, ఐసిసి అంతు చూస్తామంటూ బెదిరిస్తున్నారని లండన్‌కు చెందిన ఓ ఆన్‌లైన్ ప్రచురణ ఎంఇఇ తెలిపింది. ఖాన్‌కు బెదిరింపులు రావడం ఇది మొదటిసారి కాదు. గత సంవత్సరం ఏప్రిల్‌లో అప్పటి బ్రిటన్ వాణిజ్య కార్యదర్శి డేవిడ్ కామెరూన్ ఆయనను హెచ్చరించారు. ఇజ్రాయిల్ నేతలపై వారంట్లు జారీ చేస్తే ఐసిసి నుంచి బ్రిటన్ వైదొలుగుతుందని చెప్పారు. అన్నట్లుగానే నవంబరులో ఆ పని చేసింది. ఇక అమెరికాకు చెందిన రిపబ్లిక్ సెనెటర్ లిండ్సే గ్రహమ్ కూడా గత సంవత్సరం మేలో ఖాన్‌ను బెదిరించారు. నెతన్యాహూ, గల్లాంట్‌లపై అరెస్ట్ వారంట్ల కోసం దరఖాస్తు చేస్తే ఆంక్షలు తప్పవని చెప్పారు. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నలుగురు ఐసిసి న్యాయమూర్తులపై, ఖాన్‌పై ఆంక్షలు విధించారు. ఇజ్రాయిల్‌కు చెందిన మొస్సాద్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ హేగ్‌లో చురుగ్గా పనిచేస్తోందని, ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉన్నదని కూడా ఖాన్‌కు హెచ్చరికలు వచ్చాయి. ఖాన్‌ను అప్రతిష్టపాలు చేసేందుకు ఆయనపై లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు. దీంతో ఆయన ప్రస్తుతం దీర్ఘకాలిక సెలవులో ఉన్నారు. ఖాన్‌ను ఇబ్బంది పెట్టడానికి తనను పావుగా వాడుకున్నారని ఒక మహిళ ఆయనకు సందేశం పంపారు. విచారణకు సహకరించేందుకు ఆమె నిరాకరించడంతో ఖాన్‌పై ఐసిసి దర్యాప్తు ఆగిపోయింది. అమెరికా విడిగా మొదలు పెట్టిన విచారణ కొనసాగుతోంది. తనపై వచ్చిన ఆరోపణలను ఖాన్ తోసిపుచ్చారు.

రాహుల్‌గాంధీపై పరువు నష్టం కేసులో విచారణ నిలిపివేత

- 2వేల కిలోమీటర్లు ఆక్రమించారని మీకెలా తెలుసు ?
- రాహుల్‌ను ప్రశ్నించిన సుప్రీం బెంచ్

న్యూఢిల్లీ : లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై దాఖలైన క్రిమినల్ పరువునష్టం కేసులో విచారణను సుప్రీంకోర్టు సోమవారం నిలిపివేసింది. భారత్ జోడోయాత్ర సందర్భంగా సరిహద్దుల్లో భారత్, చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణల గురించి మీడియాతో రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై లక్నో కోర్టులో క్రిమినల్ పరువునష్టం కేసు దాఖలైన సంగతి తెలిసిందే.

"భారత భూభాగంలో చైనా 2వేల కిలోమీటర్లు ఆక్రమించిందని మీకు ఎలా తెలుసు? మీరు అక్కడ ఉన్నారా? అందుకు సాక్ష్యంగా మీ దగ్గర ఏదైనా విశ్వసనీయమైన ఆధారం ఉందా? మీరు నిజమైన భారతీయులైతే ఇటువంటి వ్యాఖ్యలు చేయరు" అని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఎ.జి.మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం రాహుల్ గాంధీని ప్రశ్నించింది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సమాచారాన్ని బహిర్గతం చేయడానికే తన క్లయింట్ ఈ వ్యాఖ్యలు చేశారని రాహుల్ తరఫున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది ఎ.ఎం.సింఘ్వీ, న్యాయవాది ప్రసన్న కోర్టుకు తెలిపారు.

"మీరేం చెప్పాలనుకున్నా పార్లమెంటులో మాట్లాడాలి, ఎందుకంటే ఇవన్నీ పార్లమెంట్‌లో మాట్లాడాల్సిన విషయాలు, కానీ మీరు సోషల్ మీడియా పోస్టుల్లో ఎందుకు మాట్లాడారు? అని ధర్మాసనం ప్రశ్నించింది.

వివిధ కోర్టుల్లో రాహుల్‌పై 20కి పైగా క్రిమినల్ కేసులు ఉన్నాయని, ఇవన్నీ కూడా ఆయన ప్రసంగాలకు సంబంధించినవేనని రాహుల్ తరఫున వాదనలు వినిపిస్తున్న సింఘ్వీ తెలిపారు. తనను కేసులతో అణచివేయాలని అనేక మంది చూస్తున్నారని అన్నారు. ఈ చర్యలన్నీ కూడా చట్టపరమైన యుద్ధాలే తప్ప మరొకటి కాదని అన్నారు. ఇటువంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ విధానాలు, వైఖరులపై రాహుల్ గాంధీ వ్యతిరేకతను వ్యక్తం చేయకుండా ఆయన నోరు నొక్కేందుకు యత్నిస్తున్నారని సింఘ్వీ వాదించారు.

పిసి ఘోష్ కమిషన్‌కు కేబినెట్ ఆమోదం

- అసెంబ్లీలో చర్చించిన తర్వాత కార్యాచరణ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'కాళేశ్వరం' కమిషన్ చైర్మన్ జస్టిస్ పిసి ఘోష్ సమర్పించిన నివేదికకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో సోమవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. పిసిఘోష్ కమిషన్ నివేదికపై ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కమిషన్ సిఫార్సులను మంత్రివర్గ సహచరులకు వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మంత్రివర్గ ఆమోదంలేదని, అప్పటి సిఎం కెసిఆర్, ఇరిగేషన్ మంత్రి హరీష్ రావులే నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని కమిషన్ పేర్కొందని తెలిపారు. మంత్రివర్గ సమావేశానంతరం మంత్రులతో కలిసి సిఎం రేవంత్ మీడియా సమావేశంలో మాట్లాడారు. విచారణలో భాగంగా మాజీ సిఎంను, మాజీ మంత్రులను, ఉన్నతాధికారులను, వర్క్ ఏజెన్సీలను విచారించి విశ్లేషణాత్మక వివరాలతో 665 పేజీల నివేదికను కమిషన్ ప్రభుత్వానికి అందజేసిందన్నారు. కమిషన్ నివేదికను మంత్రివర్గం ఆమోదించిందని చెప్పారు. త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో కమిషన్ రిపోర్టును సభలో ప్రవేశపెడతామని ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకుని భవిష్యత్తు కార్యాచరణతో పాటు కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదని సిఎం స్పష్టంచేశారు.

పరవాడ ఫార్మా సిటీలో ప్రమాదం

- ఘాటైన వాయువు లీకుతో ఆరుగురికి అస్వస్థత

ప్రజాశక్తి - పరవాడ, గాజువాక విలేకరులు

అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మా సిటీలోని లూపిన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇండియా లిమిటెడ్ పరిశ్రమలో మరోసారి ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం తెల్లవారుజామున 3.15 గంటల సమయంలో రియాక్టర్ నుంచి ఘాటైన వాయువు లీకుతో ఆరుగురు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని పరిశ్రమలోని ఒహెచ్‌ఎస్ సెంటర్‌కు తరలించి పరీక్షలు నిర్వహించారు. అనంతరం విశాఖ నగరంలోని గాజువాక వద్దనున్న కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి తరలించారు. అస్వస్థతకు గురైన వారిలో షిఫ్ట్ ఇన్‌ఛార్జి ఎం.సాయికుమార్, పి సూర్యనాయుడు, కె.గణేష్, కె.రాఘవేంద్ర కుమార్, యు.నరేష్ కుమార్, బి.రామునాయుడు ఉన్నారు. వారిలో యు.నరేష్ కుమార్, బి.రామునాయుడులను డిశ్చార్జి చేశారు. మిగిలిన వారు చికిత్స పొందుతున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు పేర్కొన్నారు. ఘటనా స్థలాన్ని పరిశ్రమల, రెవెన్యూ, పోలీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పరిశీలించి విచారణ ప్రారంభించారు. ప్రమాద బాధితులను ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ పరామర్శించారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి, కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు అనకాపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.లోకనాథం, ఆర్.శంకరరావు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆంక్షలను సవాలు చేస్తూ డిఎంకె పిటిషన్

- 6న విచారణకు సుప్రీం అంగీకారం

న్యూఢిల్లీ : ప్రభుత్వ సంక్షేమ పథకాలకు జీవించి వున్న వ్యక్తుల పేర్లను పెట్టడంపై ఆంక్షలు విధిస్తూ మద్రాసు హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను సవాలు చేస్తూ తమిళనాడు పాలక పార్టీ డిఎంకె వేసిన పిటిషన్‌పై ఈ నెల 6వ తేదీన విచారించడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది. డిఎంకె తరఫున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గి, పి.విల్సన్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పన, అమలుకు సంబంధించి జులై 31న హైకోర్టు జారీ చేసిన ఆదేశాలు తమిళనాడులో ఎన్నికైన ప్రభుత్వంపై 'వాస్తవమైన నిషేధం'గా పనిచేశాయని పేర్కొన్నారు. ఉంగలుడాన్ స్టాలిన్ (మీతో స్టాలిన్) పేరుతో ప్రభుత్వం జూన్ 19న తీసుకువచ్చిన కార్యక్రమాన్ని సవాలు చేస్తూ అన్నాడిఎంకె నేత, ఎంపి సి.షణ్ముగం వేసిన రిట్ పిటిషన్‌పై హైకోర్టు ఆదేశాలు జారీ అయ్యాయి. "ప్రభుత్వ పథకాలకు ప్రముఖ రాజకీయ నేతల పేర్లు పెట్టడమనేది ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి కొత్తేమీ కాదు, ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం కూడా నమో పేరును చేరుస్తూ అనేక పథకాలు ప్రారంభించింది. 2011-2021 మధ్య కాలంలో అన్నా డిఎంకె హయాంలో అమ్మ పేరుతో అనేక పథకాలు వచ్చాయి." అని డిఎంకె తన పిటిషన్‌లో పేర్కొంది. ఉంగలుడాన్ స్టాలిన్ అనేది రాజకీయ ప్రయోజనాల కోసమో, పబ్లిసిటీ కోసమో చేపట్టిన పథకం కాదని, ప్రజలకు చేరువయ్యేందుకు రూపొందించిన పథకమని తెలిపింది.

సిడిపిఒలకు సెల్‌ఫోన్ల అప్పగింత

(మొదటిపేజీ తరువాయి)

నిబంధన వల్ల తమకు అవస్థలు తప్పడం లేదన్నారు. నెట్ సిగ్నల్స్ లేకపోవడం, సర్వర్ పని చేయకపోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాత ఫోన్లతో తాము అష్టకష్టాలు పడుతున్నామని, పని జరగాలంటే 5 జి ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం తగదన్నారు. విజయనగరం జిల్లా బాడంగిలో సెల్‌ఫోన్లను సిడిపిఒ తీసుకోకపోవడంతో అంగన్‌వాడీలు ధర్నా చేశారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో సెల్ ఫోన్లను తీసుకునేందుకు సిడిపిఒ అంగీకరించకపోవడంతో కార్యాలయంలో అప్పగించి వచ్చేశారు. విశాఖలోని జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు ఆందోళనకు దిగారు. ఫోన్లను సిడిపిఒకు అప్పగించగా, వారికి ఆమె సర్దిచెప్పారు. సమస్య పరిష్కారమయ్యేంత వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో నో ఫోన్... నో వర్క్ విధానాన్ని పాటిస్తామని అంగన్‌వాడీలు తేల్చి చెప్పారు. ఏలూరు అర్బన్‌లోని ఐసిడిఎస్ కార్యాలయం అంగన్‌వాడీలు ధర్నా చేశారు.

ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించాలి
అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

ప్రభుత్వ ఇప్పటికైనా తన విధానంపై పునరాలోచించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఎఫ్ఆర్‌ఎస్ విధానాన్ని రద్దు చేయాలని, యాప్‌ల భారం తగ్గించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బేబీరాణి, కె.సుబ్బరావమ్మ డిమాండ్ చేశారు. సిడిపిఒలకు సెల్‌ఫోన్ల అప్పగింత కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అంగన్‌వాడీలకు అభినందనలు తెలిపారు.

మైనింగ్‌ను వ్యతిరేకించాడని టిడిపి నేతపై పోలీసుల దౌర్జన్యం

(మొదటిపేజీ తరువాయి)

తవ్వకాలకు ఆ కంపెనీ సిద్ధపడింది. టిడిపికి చెందిన కొందరు పెద్ద నేతల అండదండలతోనే ఆ కంపెనీ తవ్వకాలకు సిద్ధపడిందన్నది స్థానికంగా బహిరంగ రహస్యం. అయితే, ఈ తవ్వకాలను స్థానిక ప్రజలు వ్యతిరేకిచారు. కొద్దిరోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నారు. ఈ ఆందోళనల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన ఎస్‌కె పేరయ్య అనే స్థానిక నాయకుడు చురుకుగా పాల్గొంటున్నారు. ప్రజలను సమీకరిస్తూ ఆందోళనల్లో ముందు పీఠిన వుంటున్నారు. దీంతో ఆయనపై పోలీసుల దృష్టి పడింది. టిడిపి నేత ఈ ఆందోళనలో కీలకంగా ఉన్న విషయాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లి, అక్కడ నుండి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఆయనపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. సోమవారం నాడు ఆయన్ను స్టేషన్‌కు పిలిపించి తీవ్రంగా హెచ్చరించారు. సంతకం చేయాలని నిర్బంధించడంతో తాను చేయనని, ఎందుకు చేయాలని ఆయన ప్రశ్నించినట్లు తెలిసింది. దీంతో స్థానిక ఎస్‌ఐ రఘునాథ్ ఆయన పట్ల మరింత దురుసుగా ప్రవర్తించినట్లు సమాచారం. దీంతో ఒక్కసారిగా పేరయ్య అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. వెంటనే ఆయనను పామూరు ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి సీరియస్‌గా ఉందని, మరో చోటకు తీసుకెళ్లాలని వైద్యులు చెప్పడంతో ఒంగోలులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ కూడా కష్టమని చెప్పడంతో విజయవాడకు తరలించారు.

తరలివచ్చిన గ్రామస్థులు

పేరయ్యను పోలీసు స్టేషన్‌కు తరలించారన్న సమాచారంతో జంగంరెడ్డిపల్లి, కనియంపాడు తదితర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున స్టేషన్‌కు తరలివచ్చారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రహదారిపై బైఠాయించి, దిగ్బంధనం చేశారు. సాయంత్రం పేరయ్య కుటుంబ సభ్యులు పోలీసు స్టేషన్ ముట్టడించారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమైన ఆందోళన రాత్రి పొద్దుపోయేంత వరకు కొనసాగుతున్నాయి, తమ ప్రాంతంలో మైనింగ్ చేయడానికి అనుమతించబోమని, పేరయ్యకు ఏం జరిగినా పోలీసులే బాధ్యత వహించాలని ఆందోళనకారులు హెచ్చరించారు.

జీవన సౌరభం

సమస్యలు వచ్చినప్పుడే మనలోని శక్తిసామర్థ్యాలు తెలుస్తాయి.

మీ కోసం

ఎండు కొబ్బరి సులభంగా తురమాలంటే దానిపై కొద్దిగా నీళ్లు చల్లి ఫ్రిజ్‌లో ఉంచాలి.

నిజాయితీ

సూర్యగిరి రాజు నరేంద్రుడు సభలో కొలువుతీరి ఉన్నాడు. కొందరు సమస్యలు చెప్పుకుంటున్నారు. తరువాత రామయ్య వంతు వచ్చింది. 'వందనం మహారాజా! నా పేరు రామయ్య. మాది సీతాపురం గ్రామం. సరిగ్గా నెల రోజుల క్రితం పిల్లలు తరుముతుండగా ఈ మేక పరుగెత్తుతూ వచ్చి నా ఎద్దుల బండి కింద పడింది. దాంతో ఒక కాలు విరిగింది. ఈ మేక పిల్ల ఎవరిదని చుట్టుపక్కల వారిని అడిగాను. మాది కాదు అన్నారు. మేకపిల్లను నాతో పాటు తీసుకెళ్లాను. నాకు ఆకు పసరులతో వైద్యం చేయడం వచ్చు. చికిత్స చేశాను. ఇప్పుడు ఈ మేకపిల్ల కాలు పూర్తిగా బాగయ్యింది' అని చంకలో ఉన్న మేక పిల్లను చూపాడు రామయ్య. రాజు మంత్రి వైపు చూశాడు. మంత్రి వచ్చి రామయ్య వద్ద ఉన్న మేకపిల్లను తీసుకుని సభలో వదిలాడు. అది చంగు చంగునా ఎగిరింది.

'అయితే ఏమంటావు?' అన్నాడు రాజు. 'మహారాజా! ఈ మేకపిల్లను పోగొట్టుకున్న యజమాని ఎంతో బాధ పడుతుంటాడు. దీన్ని మీకు ఇస్తే మీరు ఆ యజమానికి అందిస్తారని వచ్చాను' అన్నాడు రామయ్య. 'ఇన్ని సంవత్సరాల మా పాలనలో ఇలాంటిది ఎప్పుడూ జరగలేదు. మనుషుల పట్లనే ఎన్నోరకాలుగా ప్రవర్తిస్తుంటారు. అలాంటిది నువ్వు ఒక మూగజీవి పట్ల వ్యవహరించిన తీరు నాకు ఎంతగానో నచ్చింది. గ్రామాలలో చాటింపు వేయించి ఈ మేక పిల్లను ఆ యజమానికి అప్పగిస్తాను' అన్నాడు రాజు. సభ చప్పట్లతో మారుమ్రోగింది. తేలికైన మనసుతో రామయ్య తన ఇంటికి చేరుకున్నాడు.

- యు.విజయశేఖర రెడ్డి, హైదరాబాద్



చుక్కలు కలపండి

పిల్లలూ, ఇక్కడ ఉన్న అంకెలను వరుసగా కలిపితే అందమైన బొమ్మ వస్తుంది. ట్రై చేయండి..

నేను గీసిన బొమ్మ

కుటాల శ్యామ్ కుమార్,
1వ తరగతి,
కేంద్రీయ విద్యాలయ,
ఎస్‌టిసి బిఎస్‌ఎఫ్,
చాకూర్, మహారాష్ట్ర.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

నిమ్మలో పోషకాలు మెండు

అమెరికాలోని విలియం పాటర్సన్ విశ్వవిద్యాలయంలోని పరిశోధకులు ఇటీవల చేసిన ఓ అధ్యయనంలో 41 వేర్వేరు పండ్ల పోషక విలువలను పరిశీలించారు. వాటిలో అన్ని పరీక్షల్లో అగ్రభాగాన నిలిచింది నిమ్మకాయ. వి విటమిన్ సి, కరిగే ఫైబర్, ఫ్లేవనాయిడ్లు సమ్మేళనంగా ఉండే నిమ్మకాయల్లో ఎనలేని పోషకాలు ఉన్నాయని ఈ అధ్యయనం చెప్పింది.

- ఈ పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి, జీర్ణక్రియకు సహాయపడతాయి. గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి.
- సహజంగా ఆమ్ల స్వభావం ఉన్న నిమ్మకాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా జరుగుతుంది. అలాగే ఆల్కలైజింగ్ ప్రభావం వల్ల శరీరంలోని పిహెచ్‌ని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. పేగుల ఆరోగ్యానికి కూడా మంచిది.

నిమ్మ తొక్క కూడా..

నిమ్మరసమే కాదు.. నిమ్మ తొక్క కూడా అద్భుత ప్రయోజనాలు కలిగివుందని అధ్యయనం తేల్చిచెప్పింది. తొక్కలో క్యాన్సర్ నిరోధక, యాంటీమైక్రోబయల్ ప్రభావాలను కలిగి ఉండే ముఖ్యమైన నూనె అయిన లిమోనెన్ ఉంటుంది.

- సన్నని తొక్కలు కలిగిన నిమ్మకాయలతో పోలిస్తే, మందమైన తొక్క ఉన్న నిమ్మకాయలు నూనె వంటి ద్రవాలను కలిగివుంటాయి. ఇవి ఎంతో ఉపయోగకరమైన ద్రవాలు. కాబట్టి తురిమిన నిమ్మ తొక్కను ఆహారంలో జోడించడం వల్ల సిట్రస్ రుచి రావడమే కాకుండా అదనపు పోషకాలు కూడా లభిస్తాయి.

ఇతర ప్రయోజనాలు..

నిమ్మకాయల్లోని ఫ్లేవనాయిడ్లు, కొలెస్ట్రాల్ రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే వాటిల్లో ఉండే కరిగే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి, ఆరోగ్యకరమైన గట్ బ్యాక్టీరియాను ప్రోత్సహించడానికి సహాయపడుతుంది.

కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి..

- నిమ్మకాయలు ఆరోగ్యకరమైనవి అయినప్పటికీ, అతిగా తినకూడదని వైద్య నిపుణులు సలహా ఇస్తున్నారు. స్వచ్ఛమైన నిమ్మరసం, ముఖ్యంగా ఖాళీ కడుపుతో తాగడం వల్ల దంతాల ఎనామిల్ దెబ్బతింటుంది లేదా కడుపు నొప్పిగా ఉంటుంది.
- కాబట్టి నిమ్మరసాన్ని నేరుగా తీసుకోవడం కంటే నీటితో కలిపి తీసుకోవడం ఉత్తమం. జీర్ణ సమస్యలు లేదా ఆరోగ్య సమస్యలు ఉంటే, నిమ్మకాయలను దినచర్యలో భాగంగా చేసుకునే ముందు వైద్యుడి సలహా తీసుకోవాలి.

యూరిక్ యాసిడ్ సమస్యని ఇలా గుర్తించవచ్చు..

చాలామంది యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతుంటారు. అసలు ఈ సమస్య ఎందుకు వస్తోంది? ఈ సమస్యని ముందస్తుగా ఎలా తెలుసుకోవాలి?

సాధారణంగా జీవక్రియలో భాగంగా ఆహారాలలో కనిపించే ప్యూరిన్‌లను విచ్ఛిన్నం చేసినప్పుడు ఏర్పడే వ్యర్థ పదార్థమే యూరిక్ యాసిడ్. ఒక్కోసారి ఈ యాసిడ్ ఎక్కువగా ఉత్పత్తి అయినప్పుడు శరీరం దాన్ని సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయలేదు. అలాంటి సందర్భాలలో అదనంగా పేరుకుపోయిన యూరిక్ యాసిడ్ స్ఫటికీకరించబడి కీళ్లలో, ముఖ్యంగా పాదాలలో పేరుకుపోతుంది.

ఈ పరిస్థితిని 'గౌట్' అని పిలుస్తారు. ఇది మొట్టమొదట బొటనవేలులో కనిపిస్తుంది. తీవ్రమైన నొప్పి, వాపు వస్తుంది. యూరిక్ యాసిడ్ పేరుకుపోవడం అంటేనే కీళ్లల్లో అకస్మాత్తుగా, తీవ్రంగా వచ్చే నొప్పి. రాత్రి సమయాల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. ఒక్కోసారి దుప్పటి బరువు కూడా మోయలేనంత భారంగా ఉంటుంది. ఇలాంటి సందర్భాలు ఎదురైనప్పుడు సాధారణ ఇన్ఫెక్షన్‌గా భావిస్తాం. రోగనిర్ధారణని ఆలస్యం చేస్తాం.

ఇలా గుర్తించండి..

నొప్పి ప్రారంభం తర్వాత ఆ ప్రాంతమంతా సాధారణ వాపు, చర్మం ఎరుపు రంగుకి మారుతుంది. అయితే ఈ రకమైన పరిస్థితి ఆర్థరైటిస్ వ్యాధిలో కూడా కనపడుతుంది. దీంతో గౌట్ గుర్తించడం కష్టతరంగా ఉంటుంది. అయితే

ఇలా నిర్ధారణ చేసుకోవచ్చు..

పరిస్థితి చాలా రోజులు ఇలానే ఉండి, క్రమంగా ఆ ప్రాంతం గట్టిగా మారుతుంది. ప్రభావిత కీలుని కదిలించడం బాధాకరంగా ఉంటుంది. సాక్స్ లేదా బూట్లు ధరించడం కూడా కష్టంగా మారుతుంది. ఒక్కోసారి నడవడానికి కూడా ఇబ్బంది వస్తుంది.

నిరంతర యూరిక్ యాసిడ్ బాధిత వ్యక్తులు పదే పదే గౌట్ సమస్యని అనుభవిస్తారు. దీనిని ఫ్లేర్స్ అంటారు. ఈ సమస్య చాలా రోజులు, కొన్ని వారాల పాటు కొనసాగుతుంది.

దీర్ఘకాలిక గౌట్ సమస్యకి గురైన వ్యక్తుల్లో టోఫీ అని పిలవబడే గట్టి గడ్డలు కీళ్ల దగ్గర చర్మం కింద అభివృద్ధి చెందుతాయి. కాలు, పాదాల చుట్టూ కనిపిస్తాయి. భరించగలిగే నొప్పితో ఉన్నా క్రమంగా ఈ సమస్య కీళ్ల కణజాలాలను దెబ్బతీస్తాయి. చర్మంలోకి చొచ్చుకుపోతాయి. ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని పెంచుతాయి.

యూరిక్ యాసిడ్ పేరుకుపోవడం వంటి సంకేతాలను ముందుగానే గుర్తించడం వల్ల తీవ్రమైన సమస్యల బారినపడకుండా ఉండవచ్చు. పైన పేర్కొన్న ఏవైనా లక్షణాలు, ముఖ్యంగా పునరావృతం అవుతూ ఉంటే (కాలు, పాదాల నొప్పి) తక్షణం వైద్యుడిని సంప్రదించాలి.

ఏసీ వాడకం వీలైనంత తగ్గించాలి..

ఈ ఎండలకి చల్లదనం కోసం చాలామంది ఏసీని ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇంట్లో, ఆఫీసులో కూడా ఏసీలో ఉండేవాళ్లుఉంటారు. అయితే పరిమితికి మించి ఏసీని ఉపయోగించడం ఆరోగ్యానికి ప్రమాదకరం. ఏసీలో ఎక్కువ సమయం గడిపితే 'సిక్ బిల్డింగ్ సిండ్రోమ్' వచ్చే ప్రమాదం ఉంది. దీనివల్ల తలనొప్పి, పొడి దగ్గు, ఆయాసం, తల తిరగడం, వికారం, ఏ పనిలోనూ ఏకాగ్రత లేకపోవడం వంటి సమస్యలు వస్తాయి.

ఇంకా..

1. ఎక్కువ సేపు ఏసీలో ఉండటం వల్ల శరీరంలో తేమ తగ్గుతుంది. చర్మం బయటి పొరలో నీటి కొరత ఏర్పడుతుంది. దీని కారణంగా, చర్మంపై పగుళ్ల ఏర్పడి పొడిబారుతుంది.
2. ఏసీ ఉన్న గదిలో తేమ ఆవిరైపోతుంది, దీనివల్ల ఎన్ని నీళ్ల తాగినా దాహం తీరదు. ఈ ప్రభావం డీహైడ్రేషన్‌కు కూడా దారితీస్తుంది.
3. ఏసీని ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల చికాకు వస్తుంది. చర్మంపై ముడతలు కనిపిస్తాయి. వృద్ధాప్యం వేగంగా పెరుగుతుంది.
4. ఎయిర్ కండిషన్డ్ గదిలో ఎక్కువ సమయం గడిపే వ్యక్తులు తలనొప్పి వంటి సమస్యలను ఎదుర్కొంటారు. అందుకే ఏసీ టెంపరేచర్ నార్మల్‌గా ఉంచాలి.
5. ఏసీ నుండి వచ్చే చల్లని గాలి దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ వ్యాధులను పెంచుతుంది.
6. ఎయిర్ కండీషనర్లను ఎక్కువగా వాడటం వల్ల అలర్జీలు ఆస్తమా వచ్చే ప్రమాదం ఉంది.
7. ఏసీ గాలి వల్ల కళ్ళు, చర్మంపై దురద వస్తుంది.
8. పగలు, రాత్రి తేడా లేకుండా ఎప్పుడూ ఏసీ గదుల్లో, కార్లలో కూర్చునే వ్యక్తులు, మిగిలిన వారి కంటే ఎక్కువ అలసట, బలహీనతను ఎదుర్కొంటారు.
9 కాబట్టి ఏసీ వాడకాన్ని వీలైనంతవరకు తగ్గించి వాడడం ఉత్తమం.

వేతనాల పెంపుకోసం సినీ కార్మికుల పోరుబాట

సాధ్యం కాదంటున్న నిర్మాతలు ..అగ్రిమెంట్ అమలుకు ఫెడరేషన్ డిమాండ్

తెలుగు సినీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు గతంలో నిర్మాతల మండలి ఇచ్చిన హామీమేరకు 30 శాతం వేతనాలు పెంచాలని డిమాండ్‌చేస్తున్నారు. ఒప్పందం ప్రకారం మూడేళ్ల తర్వాత జూన్ 30కే ఈ పెంపు వర్తింపజేయాల్సివుంది. గత నాలుగు నెలలుగా తాము డిమాండ్ల గురించి తెలియజేస్తున్నా పట్టించుకోకపోవటం దారుణమని పేర్కొంటున్నారు. ఇప్పటికే అనేక దఫాలుగా సమావేశాలు నిర్వహించిన నిర్మాతల మండలి నుంచి సానుకూల స్పందన లేదని తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఆలిండియా ఫిలిం ఎంప్లాయీస్ కాన్ఫెడరేషన్- యుఎన్‌ఐ-ఎంఇఐ అనుబంధం) ఆధ్వర్యంలో ఫెడరేషన్ అధ్యక్షులు అనిల్‌కుమార్ వల్లభనేని, ప్రధాన కార్యదర్శి అమ్మిరాజు కులిమిల్లి, కోశాధికారి టి.వి.అలెగ్జాండర్ (అలెక్స్) ఆవేదన వ్యక్తంచేశారు. కార్మికుల తరపున ప్రాతినిధ్యం వహించే 13 యూనియన్లతోపాటుగా 24 క్రాఫ్ట్‌ల్లో పనిచేసే వారికి వేతన పెంపుదల వర్తిస్తుంది. 30 శాతం పెంచిన నిర్మాతల షుటింగులకు మాత్రమే కార్మికులు హాజరు కావాలని ఆదివారం నాయకత్వం ప్రకటన విడుదల చేసింది. గత కొన్ని రోజులుగా వేతనాల విషయంపై ఫిల్మ్ ఫెడరేషన్ ఫిల్మ్ ఛాంబర్‌లో నాలుగు దఫాలుగా చర్చలు జరిపింది. ఫెడరేషన్ సర్వసభ్య సమావేశంలో వేతనాల పెంపు విషయంలో పోరాడేందుకు ఓ సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. ఎస్‌డి హుమయూన్, వీరశంకర్‌లను అధ్యక్షులుగా నియమించారు. వేతనాలను 30 శాతం పెంచేందుకు అభ్యంతరం లేదని కొందరు నిర్మాతలు ఒప్పంద పత్రాలు ఫిల్మ్ ఫెడరేషన్‌కు అందజేయటంతో 12 నుంచి 13 వరకూ సినిమాల షూటింగ్‌లు యథాతథంగా కొనసాగుతున్నాయి. అంగీకరించని వారి సినిమాలతోపాటుగా వెబ్‌సిరీస్‌లకు కూడా కార్మికులు హాజరు కాకూడదనీ, తెలుగుతోపాటుగా పర భాషా సినిమాలకు కూడా వర్తిస్తుందని ఫెడరేషన్ పేర్కొంది. వేతనాలు పెంచని నిర్మాతల సినిమాల షూటింగ్‌లకు కార్మికులు వెళ్లటం లేదు. ఓ సినిమా షూటింగ్‌కు లైటింగ్‌మెన్లను మైత్రీ మూవీస్ సంస్థ ముంబై నుంచి తీసుకురావటంపై కూడా ఆగ్రహం వ్యక్తమైంది.



24 క్రాఫ్ట్ కార్మికుల పరిస్థితి దుర్భరం

సినిమానే లోకం అనుకుని వచ్చేవారు కొందరైతే..బతుకునే సినిమాగా మలచుకునే వారు మరికొందరు. ఎలాగైనా... వెండితెరపై సింగిల్‌కార్డ్ పడాలిరా....అప్పుడే ఇంటికి తిరిగివస్తానురా మామా! అంటూ మరికొందరు సినిమాలో చేరిపోతుంటారు. సినిమానే లోకం అనుకుని వచ్చేవారు రాజీపడి బతుకునే సినిమాగా మలచుకుంటున్నవారు హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఉంటున్నారు. సినిమా షూటింగ్ ఉంటే పండగే...లేదంటే దండగే...అన్నట్లు ఉంటాయి వీరి జీవితాలు. అందుకే వేషాల పైనే ఆధారపడకుండా 24 ఫ్రేమ్స్‌లోని ఏదోఒక రీల్‌ను ఎంచుకుని తమ బతుకు సినిమాను నడిపిస్తుంటారు. రంగుల ప్రపంచంలో అడుగిడిన వారు 24 శాఖల్లో ఏదోఒక దానికి పరిమితమై జీవనం కొనసాగిస్తుంటారు. సృజనాత్మక (టెక్నికల్ స్కిల్స్) ఉన్న వారికి జీతాలు ఒక మాదిరిగా ఉండగా, రోజు వారీ కార్మికులైన ప్రొడక్షన్ వర్కర్స్, డబ్బింగ్, జూనియర్ ఆర్టిస్టులు, ఫైటర్లు, డ్యాన్సర్లు, మేకప్ మెన్లు, లైటింగ్ పనిచేసే ఆర్టిస్టులకు వారి సామర్థ్యం, చేసే పనికి అనుగుణంగా రూ.800 నుంచి రూ.1500 వేతనంగా చెల్లిస్తుంటారు. వీరికి గత కొన్నేళ్లుగా ఫెడరేషన్-నిర్మాతల మండలి మధ్య అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంపు కొనసాగుతోంది. మూడేళ్లక్రితం ఒప్పందం కోసం అప్పట్లో 90 వరకూ సమావేశాలు జరిగాయి. అప్పట్లో నిర్మాత దిల్‌రాజు కీలకంగా వ్యవహరించి వచ్చే అగ్రిమెంట్‌కు ఏమాత్రం ఇబ్బంది ఉండబోదని స్పష్టంచేశారు. తీరా గడువు దాటాక సమస్య మళ్లీ మొదటికి రావటంతో ఫెడరేషన్ ద్వారా కార్మికులు వేతనాల పెంపుకోసం పోరుబాట పట్టారు.

నిర్మాతల మండలి వాదన ఇలా...

సినిమాల నిర్మాణ వ్యయం పెరిగిందనీ, హిట్లు రావటం లేదనీ, ఇలాంటి పరిస్థితుల్లో వేతనాల పెంపు సాధ్యంకాదన్నట్లుగా కొందరు నిర్మాతల వాదన. హైదరాబాద్‌లోని ఫిల్మ్ చాంబర్ కార్యాలయంలో సోమవారంనాడు నిర్మాతల మండలి అత్యవసర సమావేశం జరిగింది. అల్లు అరవింద్, దిల్‌రాజ్, సురేష్‌బాబు, మైత్రీ రవి, సి.కళ్యాణ్, చెరుకూరి సుధాకర్, సుప్రియ వంటి ప్రముఖ నిర్మాతలు ఈ సమావేశంలో పాల్గొని కార్మికుల డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఆదివారం ఫెడరేషన్, నిర్మాతల మండలి సమావేశం జరిగినా ఏకాభిప్రాయం కుదరలేదు. సోమవారం జరిగిన సమావేశంలో నిర్మాతల మండలి ప్రతినిధులు మాత్రం 30 శాతం వేతనాల పెంపు అందరికీ సాధ్యం కాదనీ, ఇది చిన్నా, పెద్ద సినిమాలపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. కొందరు తమ అవసరాలకు అనుగుణంగా పెంచుకుని ముందుకెళ్తే తమకేమీ అభ్యంతరం లేదంటూ కూడా ప్రకటించారు. దీంతో కొందరు నిర్మాతలు ఫెడరేషన్ ప్రతినిధులతో మాట్లాడి కొన్ని సినిమాల షూటింగ్‌లు కొనసాగించారు. నిర్మాత సి.కళ్యాణ్, ఫెడరేషన్ మాజీ కార్యదర్శి జగదీష్‌రెడ్డి, తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ కార్యదర్శి కె.ఎల్.రామోదర్‌ప్రసాద్ షూటింగ్‌లు ఆగిపోతే నిర్మాణంలో ఉన్న చిత్రాలకు భారీ నష్టం వచ్చే ప్రమాద ముందని పేర్కొన్నారు. అన్నపూర్ణ స్టూడియోస్‌లో షూటింగ్‌లో పాల్గొంటున్న పవన్ కల్యాణ్‌తో మాట్లాడేందుకు ఇరు సంఘాల నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు.

పడగొట్టి.. సిరీస్ సమం చేసి

ఐదో టెస్టులో భారత్ అద్భుత విజయం
ఐదు వికెట్లతో చెలరేగిన మహ్మద్ సిరాజ్
'టెండూల్కర్-అండర్సన్' ట్రోఫీ 2-2తో సమం

లండన్ : 25 రోజులు, 5 టెస్టులు.. ప్రతి సెషన్, ప్రతి రోజు, ప్రతి టెస్టులో ఆధిపత్యం కోసం అత్యుత్తమ ప్రదర్శనతో పోటీపడిన 'టెండూల్కర్-అండర్సన్' ట్రోఫీ హైడ్రామా, హైటెన్షన్ నడుమ గొప్పగా ముగిసింది. ఐదో టెస్టులో విజయం ఇరు జట్లను ఊరించగా భారత బౌలర్లు అద్భుతం చేశారు. 374 పరుగుల రికార్డు ఛేదనలో ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 85.1 ఓవర్లలో 367 పరుగులే చేసింది. ఆఖరు రోజు ఆటలో ఇంగ్లాండ్‌కు మరో 35 పరుగులు అవసరం కాగా.. ఆ జట్టు 28 పరుగులు చేసింది. భారత పేసర్లు మహ్మద్ సిరాజ్ (5/104), ప్రసిద్ కృష్ణ (4/126) పదునైన పేస్‌తో ఇంగ్లాండ్ టెయిలెండర్ల కథ ముగించారు. మహ్మద్ సిరాజ్ ఐదు వికెట్ల ప్రదర్శనతో భారత్ ఐదో టెస్టులో 6 పరుగుల తేడాతో గెలుపొందింది. ఐదు మ్యాచుల టెస్టు సిరీస్‌ను 2-2తో సమం చేసింది. ఐదో టెస్టులో ఓవరాల్‌గా 9 వికెట్లు ఖాతాలో వేసుకున్న సిరాజ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. సిరీస్‌లో పరుగుల వరద పారించిన శుభ్‌మన్ గిల్, హ్యారీ బ్రూక్‌లు సంయుక్తంగా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచారు. భారత్, ఇంగ్లాండ్ కెప్టెన్లు శుభ్‌మన్ గిల్, బెన్ స్టోక్స్ సిరీస్ విజేతగా నిలిచే కెప్టెన్‌కు అందించే దిగ్గజ క్రికెటర్ 'పటౌడీ' మెడల్ పంచుకున్నారు.

53 బంతుల్లో ముగించారు : ది ఓవల్‌లో ఐదో రోజు ఆట ముంగిట ఇరు జట్లు కాస్త ఒత్తిడిలోనే పడ్డాయి. ఉదయం నుంచి తుంపర్ల వర్షం పడుతుండగా.. క్యూరేటర్ ఫోర్టీస్ భారీ రోలర్‌తో పిచ్‌ను రోలింగ్ చేశాడు. శీతల పరిస్థితుల్లో గ్రౌండ్‌లోకి వచ్చిన భారత్‌కు ఇంగ్లాండ్ తొలి ఓవర్లోనే బజ్‌బాల్ జోరు చూపించింది. జెమీ ఓవర్టన్ (9, 17 బంతుల్లో 2 సిక్స్‌లు) ప్రమాదకరంగా కనిపించాడు. విధ్వంసక బ్యాటర్ జెమీ స్మిత్ (2) క్రీజులో ఉండటంతో ఇంగ్లాండ్ విజయంపై ధీమాగా కనిపించింది. కానీ ఓవర్‌నైట్ స్కోరుకు ఒక్క పరుగైనా జోడించకుండానే భారత్ అతడిని సాగనంపింది. సిరాజ్ ఓవర్లో స్మిత్ క్యాచౌట్‌గా నిష్క్రమించగా ఇంగ్లాండ్ తీవ్ర ఒత్తిడిలో పడింది. గస్ అట్కిన్సన్ (17, 29 బంతుల్లో 1 సిక్స్) ఆఖరు వికెట్‌కు పది పరుగులు జోడించి ఉత్కంఠను రెట్టింపు చేసినా.. సిరాజ్ సూపర్ యార్కర్‌తో ఇంగ్లాండ్ కథ ముగించాడు. ఉదయం సెషన్లో సిరాజ్, ప్రసిద్ కృష్ణ ద్వయం 53 బంతుల్లోనే 4 వికెట్లు పడగొట్టి గొప్ప విజయాన్ని అందించారు.

ఊహించని దెబ్బ! : తొలి టెస్టులో 375 పరుగుల లక్ష్యాన్ని ఊదేసిన ఇంగ్లాండ్.. ది ఓవల్‌లోనూ అదే ప్రదర్శన పునరావృతం చేసేలా కనిపించింది. టాప్ ఆర్డర్‌లో జాక్ క్రాలీ (14), ఒలీ పోప్ (27) విఫలమైనా.. బెన్ డకెట్ (54, 83 బంతుల్లో 6 ఫోర్లు), జో రూట్ (105, 152 బంతుల్లో 12 ఫోర్లు), హ్యారీ బ్రూక్ (111, 98 బంతుల్లో 14 ఫోర్లు, 2 సిక్స్‌లు) త్రయం మ్యాచ్ గతిని మలుపు తిప్పారు. రూట్, బ్రూక్ నాల్గో వికెట్‌కు 211 బంతుల్లోనే 195 పరుగులు జోడించగా ఇంగ్లాండ్ విజయం లాంఛనమే అనిపించింది. ఆశలు ఆవిరైతున్న తరుణంలో విజృంభించిన పేసర్లు.. వరుస వికెట్లతో భారత్‌ను రేసులోని తీసుకొచ్చారు. నాల్గో రోజును 339/6తో ముగించిన ఇంగ్లాండ్.. ఆఖరు రోజు సిరాజ్, ప్రసిద్ ఫైర్ స్పెల్‌ను ఊహించలేదు.

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్
మహ్మద్ సిరాజ్ (4/86, 5/104)

ప్లేయర్ ఆఫ్ ది సిరీస్
శుభ్‌మన్ గిల్ (754 పరుగులు)
హ్యారీ బ్రూక్ (481 పరుగులు)

క్షణ క్షణం టెన్షన్ టెన్షన్

ఐదో టెస్టులో విజయానికి ఇంగ్లాండ్ 35 పరుగుల దూరంలో, భారత్ 4 వికెట్ల దూరంలో నిలువగా.. ఆఖరు రోజు ఆట మొదలైంది. ఓ వైపు చిరు జల్లులతో కూడిన వాతావరణం, మరోవైపు పిచ్‌పై క్యూరేటర్ ఫోర్టీస్ హెవీ రోలర్ వర్క్‌తో ఫలితం ఎటు తిరుగుతుందనే ఉత్కంఠ కనిపించింది. ఉదయం ప్రసిద్ కృష్ణ తొలి ఓవర్ సంధించగా.. జెమీ ఓవర్టన్ తొలి రెండు బంతులను బౌండరీలుగా మలిచాడు. దీంతో మ్యాచ్ ఇంగ్లాండ్ వైపు మొగ్గుచూపుతుందనే భావన వచ్చేసింది.

కానీ ఆ తర్వాత వరుసగా మూడు వికెట్లు పడగొట్టిన భారత్ రేసులోకి రావటమే కాదు మ్యాచ్‌పై పట్టు బిగించింది. మరో ఎండ్‌లో క్రిస్ వోక్స్ తోడుగా గస్ అట్కిన్సన్ సిరాజ్ ఓవర్లో భారీ సిక్సర్ బాదటంతో మరోసారి హైడ్రామాకు తెరలేచింది. మరో 7 పరుగులే అవసరమైన దశలో అట్కిన్సన్ బౌండరీలే లక్ష్యంగా బ్యాట్ ఝులిపించినా.. సిరాజ్ ఐదు వికెట్ల షోతో ఆ జట్టుకు ఓటమి తప్పలేదు.

ఆ 4 వికెట్లు పడగొట్టారిలా..

1. జెమీ స్మిత్ : 77.3 ఓవర్లో సిరాజ్ వేసిన లెంగ్త్ వైడ్ బాల్ స్మిత్ బ్యాట్‌ను ముద్దాడుతూ వికెట్ కీపర్ జురెల్ చేతుల్లో పడింది. అప్పటికి ఇంగ్లాండ్ స్కోరు 347/7.
2. జెమీ ఓవర్టన్ : 79.5 ఓవర్లో సిరాజ్ సంధించిన బంతిని ఫ్రంట్‌ఫుట్‌తో ఆడేందుకు ప్రయత్నించిన ఓవర్టన్.. వికెట్ల ముందు దొరికిపోయాడు. అంపైర్ ధర్మసేన కాసేపు ఆలోచించినా.. ఎల్బీగా ఔటిచ్చాడు. ఇంగ్లాండ్ రివ్యూ కోరినా ఫలితం మారలేదు. అప్పటికి ఆ జట్టు స్కోరు 354/8.
3. జోశ్ టంగ్ : 82.6 ఓవర్లో ప్రసిద్ కృష్ణ బంతి టంగ్ ప్యాడ్లను ముద్దాడుతూ వికెట్లను గిరాటేసింది. అప్పటికి ఇంగ్లాండ్ స్కోరు 357/9.
4. గస్ అట్కిన్సన్ : 85.1 ఓవర్లో మహ్మద్ సిరాజ్ యార్కర్‌తో అట్కిన్సన్‌ను ఊరించాడు. అట్కిన్సన్ స్వీప్ షాట్‌కు ప్రయత్నించినా.. బ్యాట్ కింద నుంచి దూసుకెళ్లిన ఆఫ్ స్టంప్‌ను గాల్లో ఎగరేసింది. 367 పరుగుల వద్ద ఇంగ్లాండ్ కథ ముగిసింది.

స్కోరు వివరాలు :
భారత్ తొలి ఇన్నింగ్స్ : 224/10
ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ : 247/10
భారత్ రెండో ఇన్నింగ్స్ : 396/10
ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ : జాక్ క్రాలీ (బి) సిరాజ్ 14, బెన్ డకెట్ (సి) రాహుల్ (బి) ప్రసిద్ 54, ఒలీ పోప్ (ఎల్బీ) సిరాజ్ 27, జో రూట్ (సి) జురెల్ (బి) ప్రసిద్ 105, హ్యారీ బ్రూక్ (సి) సిరాజ్ (బి) ఆకాశ్ 111, జాకబ్ బెతెల్ (బి) ప్రసిద్ 5, జెమీ స్మిత్ (సి) జురెల్ (బి) సిరాజ్ 2, జెమీ ఓవర్టన్ (ఎల్బీ) సిరాజ్ 9, గస్ అట్కిన్సన్ (బి) సిరాజ్ 17, జోశ్ టంగ్ (బి) ప్రసిద్ 0, క్రిస్ వోక్స్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 23, మొత్తం : (85.1 ఓవర్లలో ఆలౌట్) 367.
వికెట్ల పతనం : 1-50, 2-82, 3-106, 4-301, 5-332, 6-337, 7-347, 8-354, 9-357, 10-367.
బౌలింగ్ : ఆకాశ్‌దీప్ 20-4-85-1, ప్రసిద్ కృష్ణ 27-3-126-4, మహ్మద్ సిరాజ్ 30.1-6-104-5, వాషింగ్టన్ సుందర్ 4-0-19-0, రవీంద్ర జడేజా 4-0-22-0.

6 : ది ఓవల్ టెస్టులో భారత్ గెలుపు అంతరం 6 పరుగులు. వందేండ్ల టెస్టు క్రికెట్‌లో ఇంత తక్కువ పరుగుల తేడాతో భారత్ గెలుపొందటం ఇదే ప్రథమం. గతంలో ఆసీస్‌పై 13 పరుగులతో నెగ్గిన రికార్డు ఓవల్‌లో మెరుగైంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68